

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kurnool, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-6-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 148 పేజీలు: 8+4 వెల: 8.00



ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ఖలిస్థానీ ఉగ్రదాడుల ముప్పు 2లో

మార్కెట్‌లోకి జొన్నగిరి బంగారం 5లో



# వెలిగొండ ఇక నీటి కుండ

## నాలుగు జిల్లాల తలరాత మార్చే ప్రాజెక్టు

### 2027కు పూర్తి, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు

### హార్టికల్చరల్ హబ్‌గా మార్కాపురం

### నిర్వాసితులతో ముఖాముఖిలో సిఎం చంద్రబాబు



శనివారం గంటవానిపల్లెలో వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు చెక్కును అందజేస్తున్న సిఎం చంద్రబాబు

**మార్కాపురం, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** కరువు కాటకాలతో తల్లడిల్లి పోయే మార్కాపురం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రామారావు ఆలోచన చేశారని, ఆ మహనీయుడి ఆలోచన కార్యరూపం దాల్చి వెలుగొండ జలాలతో దశాబ్దాల కల సహకారం కానుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం గంటవానిపల్లె సమీపం లోని వెలిగొండ ప్రాజెక్టు టన్నల్ వద్ద శనివారం ఉదయం జరిగిన నిర్వాసితుల ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. నాలుగు జిల్లాల తలరాతలు మార్చే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ఓ చరిత్రగా చంద్రబాబు అభివర్ణించారు. గత పాలకుల నిరక్ష్యంల్ల వల్లే ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందని, 2027 నాటికి వెలుగొండ ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేసి నాలుగు జిల్లాల్లోని 4. 47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. పెద్ద ఎత్తున వెలిగొండ పనులు చేపట్టమన్నారు. వైకాపా ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసామంటూ అంకితం చేసి తీవ్ర మోసం చేసిందన్నారు. మోసం చేయడంలో గొడ్డలి పార్టీ దిట్టని. కళ్లార్పకుండా అబద్ధాలాడి తేరుకునేలోపే మోసం చేసేస్తారన్నారు.

మోసాలు ఎలా చేస్తారో.. ప్రజలను ఏ విధంగా ఏమారుస్తారోననే విషయంపై అవగాహన కల్పించేందుకు గొడ్డలిపార్టీ చర్యలను వివరిస్తూ మ్యూజియం పెట్టాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు గత ప్రభుత్వం కేవలం రూ.980కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 6736 కోట్లు ఖర్చు చేయడం జరిగింద >>2



శనివారం సీషెల్స్‌లో తాబేలుకు ఆకులు తినిపిస్తున్న ప్రధాని మోడీ

## అసాధారణ 'వివిపి'ని పరామర్శించిన ప్రధాని మోడీ

### సీషెల్స్‌లో 194 యేళ్ల 'జొనాథన్' అనే తాబేలును సందర్శించిన ప్రధాని

### జాతీయ వేడుకలకు హాజరు

**విక్టోరియా, జూన్ 27:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సెషెల్స్ పర్యటనలో ఒక ప్రత్యేక అతిథిని కలిశారు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద వయసు భూచర జీవిగా గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన జోనాథన్ అనే తాబేలును ఆయన సందర్శించారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మోడీ, ఈ >>2

## మా బలం కులం కాదు.. జనం

### • కుల రాజకీయాలకు జనసేన పూర్తిగా దూరం • పార్టీ కోసం పనిచేసేవారికే ప్రోత్సాహం • పార్టీలో 18 వేల మంది సాధక్‌లు: డి. సిఎం పవన్




**విజయవాడ, జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** కుల రాజకీయం కేవలం ఒక పొలిటికల్ విక్టరీ ఇస్తుందేమో కానీ... అది సమాజానికి మేలు చేసే సామాజిక విజయం ఎప్పటికీ కాలేదని జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు.ఇటు వంటి చెత్త రాజకీయాలకు జనసైనికులు దూరంగా ఉండాలన్నారు.పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు దక్కుతాయని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారి ఎదుగుదలకు సహాయం చేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశానికి హాజరైన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసైనికులకు పలు సూచనలు చేశారు. జనసేవ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుల ఎంపిక గురించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత అని పవన్ అన్నారు. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అది సరికాదని తెలిపారు.

ఎన్నేళ్లుగా కష్టపడుతు న్నారనే దాన్ని బేరీజు వేసుకునే ఎంపిక జరిగిందన్నారు. కమిటీలో ఉన్నవారికి త్వరలోనే విధివిధానాలు అందిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని తన దృష్టికి తేవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తిం చాలని, అటువంటి కార్యకర్తలను నాయకత్వం గుర్తించకపోతే ఎలా? అని పవన్ హితవు పలికారు. కార్యకర్త ఎదిగేందుకు మనమంతా సాయంచేయాలని, నిజమైన కార్యకర్తలపై ప్రేమ, అభిమానం చూపించాలన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే వారికి గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు వస్తాయని స్పష్టం చేశారు. జనసేన పార్టీలో 18 వేలమంది సాధక్‌లు ఉన్నా రన్నారు. ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలని, లేకుంటే ఎదుగుదల ఉండదని పవన్‌తెలిపారు. తానుచెప్పి నట్లు ముందుకెళ్తే జనసేనకు కోటిమంది సభ్యులు ఉండేవారని, పార్టీ మహావృక్షంగా ఎదిగితే ఆ కొమ్మలపై మీరు కూర్చోవచ్చని పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నన్ను అర్థం చేసుకునే వాళ్లు నా చుట్టూ ఒక పది మంది ఉండి ఉంటే, ఈపాటికి జనసేన సభ్యత్వాలు తక్కువలో తక్కువ కోటికి చేరేవి. చిన్నపాటి ఈదురుగాలికి చెదిరిపోయే బలహీనమైన సమూహాలు జనసేన పార్టీకి అవసరం లేదు. జనసేన సిద్ధాంతాలను బలంగా నమ్మిన 18 వేల మంది సాధకులు మనకు ఉన్నారు. వీరిలో ఉన్న అసలైన శక్తిని, నిబద్ధతను పార్టీ కోసం పూర్తిగా వినియోగించుకోవాలి. అందుకే ఈ బాధ్యతను వేరెవరికో వదలకుండా, నేనే స్వయంగా తీసుకున్నాను. గత 12 ఏళ్లుగా మీరంతా పార్టీ కోసం కష్టపడుతున్నా ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదు. అందుకే మీ అందరికీ సరైన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ 700 మందిని కమిటీల్లో స్థానం కల్పించాం. ఇది >>2

## ఎయిర్‌పోర్టుల్లో ఇక బార్‌లు

### ఎక్సైజ్‌శాఖ గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ఎయిర్‌పోర్టుల్లో బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తిరుపతి ఎయిర్‌పోర్టు మినహా అన్ని ఎయిర్‌పోర్టులకు బార్ లైసెన్స్‌లు వర్తించనున్నాయి. ఎయిర్‌పోర్టు ఆపరేటర్ సిఫారసు ఉంటేనే బార్ లైసెన్స్ మంజూరు అవుతుంది. బార్ లైసెన్స్ దరఖాస్తుకు 5 లక్షల రూపాయల నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలకుపైగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 25 లక్షలు రూపాయలు ఉండనుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలలోపు ఉన్న ఎయిర్ పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 15 లక్షలు రూపాయలు ఉంటుంది. ఆ ట్యాక్స్‌ను ఒకేసారి లేదా 6 సమాన వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉండనుంది. ఎయిర్‌పోర్టు బార్లను 24 గంటల పాటు నిర్వహించుకునేందుకు అనుమతి ఉంటుంది. భద్రత, ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ నిబంధనలకులోబడి 24X7 సేవలు ఉండనున్నాయి. బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మిషన్ వాత్సల్య

### నిరాదరణకు గురైన చిన్నారులకు 4 వేల సాయం

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తల్లిదండ్రులు లేని పిల్లలు, ఆదరణ లేని చిన్నారులకు ఉపకరించే మిషన్ వాత్సల్యను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన పిల్లలకు ప్రతి నెలా రూ.4,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ఆరు నెలలకు ఒకసారి జమ చేస్తారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా సంవత్సరానికి రూ.48,000 వరకు అనాథ పిల్లలకు మద్దతు లభిస్తుంది.ఈ సాయం పిల్లలు 18 యేళ్లు వచ్చే వరకు కొనసాగుతుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు ఇద్దరూ లేని అనాథపిల్లలు, ఒక తల్లి లేదా తండ్రి మాత్రమే ఉన్నవారు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడే తల్లిదండ్రుల పిల్లలు, యాసిడ్ అటాక్ బాధితులు, విడాకులు తీసుకున్న దంపతుల పిల్లలు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల్లో తల్లిదండ్రుల్ని కోల్పోయిన చిన్నారులు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని ముఖ్యమైన పత్రాలు అవసరం. పిల్లల బర్త్ సర్టిఫికెట్, ఆదాయ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల >>2

## ప్రముఖ సినీ దర్శకుడు భాగ్యరాజ్ కన్నుమూత

### బహుభాషా నటుడు, రచయితగా గుర్తింపు

### నివాళులర్పించిన తమిళ సిఎం విజయ్, సినీ పరిశ్రమ ప్రముఖులు



**చెన్నై,జూన్ 27:** భారతీయ సినీ పరిశ్రమలో అద్భుతమైన కథా రచయితగా, తమిళ సినీ రంగంలో దిగ్గజ దర్శకుడు, నటుడిగా గుర్తింపు పొందిన కె. భాగ్యరాజ్ శనివారం చెన్నైలో కన్నుమూశారు. 73 ఏళ్ల భాగ్యరాజ్‌కు తెల్లవారుజామున ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. భాగ్యరాజ్‌కు భార్య పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు శాంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య భాగ్యరాజ్ ఉన్నారు. ఆయన ఆకస్మిక మరణవార్తతో తమిళ సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.మరో విషాదకర విషయం ఏమిటంటే భాగ్యరాజ్ గురువు, ప్రముఖ దర్శకుడు భారతీరాజా మరణించి కేవలం 17 రోజులకే ఆయన కూడా కన్నుమూయడం సినీ వర్గాలను మరింత కలచివేసింది. దేశవ్యాప్తంగా పలువురు సినీనటులు, దర్శకులు, నిర్మాతలు, >>2

## వైసిపి కుట్రలు ఇక సాగవు

### విపక్షం ద్వంద్వ వైఖరే అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి విషయంలో రాష్ట్ర ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి, వేలాది మంది రైతుల జీవితాలతో చెలగాటమాడిన వారే ఇప్పుడు అమరావతి రైతు పరిరక్షణ పేరుతో కొత్త నాటకాలు ఆడటం సిగ్గుచేటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అందుకే వైసీపీ నాయకులు ఎక్కడికి వెళ్లినా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల సహనాన్ని పరీక్షిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందనే వస్తుంది. ప్రజలను రెచ్చగొట్టి ఆ తర్వాత బాధితులమని నటించడం వైసీపీకి అలవాటైపోయింది. అమరావతి రైతుల నిరసనలను అణచివేసేందుకు వైసీపీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు జరిగాయో రాష్ట్ర ప్రజలకు ఇంకా గుర్తున్నాయని, ఇప్పుడు అదే రైతుల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం పూర్తిగా అవకాశవాద రాజకీయమని విమర్శించారు. గొడ్డలి పార్టీ నాయకుల పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు విధుల్లో ఉన్న పోలీసులపైనే దాడి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు పోలీసులు గాయపడటం అత్యంత విచారకరమని, ప్రజాస్వామ్యంలో పోలీసులపై దాడులకు ఎలాంటి సమర్థన ఉండదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలి పార్టీ రాజకీయాలుగా మారాయి. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ప్రజలనురెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలిపార్టీ రాజకీయాలుగా మారాయి. అలాంటి చౌకబారు రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇక ఏమాత్రం నమ్మరు. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



శనివారం మర్రిపాడులో రోడ్డుపై ధర్నా చేస్తున్న పొగాకు రైతులను అడ్డుకొంటున్న పోలీసులు

## రోడ్డెక్కిన పొగాకు రైతులు

### గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్

### మర్రిపాడులో ట్రాక్టర్ల ర్యాలీ ఉద్రిక్తం

### రైతులు, పోలీసుల మధ్య తోపులాట

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** ఎట్టకేలకు ప్రస్తుత యేడాది గిట్టుబాటు ధరకోసం పొగాకు రైతులు రోడ్డు ఎక్కడం తప్పలేదు. ఈసందర్భంగా శనివారం మర్రిపాడు మండల కేంద్రంలో నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై పొగాకు రైతులు చేపట్టిన నిరసన ఉద్రిక్తంగా మారింది. గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ట్రాక్టర్ ర్యాలీని పోలీసులు అనుమతి లేదని అడ్డుకోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం మేరకు భారీగా పోలీసు బలగాలను మోహరించిన పోలీసులు ట్రాక్టర్లను ముందుకు వెళ్లకుండా నిలిపివేశారు. దీంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలను పూర్తిగా అడ్డుకున్నారు. పొగాకు రైతు >>2

## కృష్ణ లంకల్లో పర్యాటక కేంద్రాలు

### తొలిదశలో ఉద్దండరాయునిపాలెంలో ఏర్పాటు

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానిలో పర్యాటకులను ఆకర్షించే దిశలో ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.టూరిస్టుల ఆకర్షణకు వీలుగా కృష్ణానది లంకల్లో పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం ప్రకాశం బ్యారేజీ నుండి వైకుంఠపురం వరకూ ఏడు లంకలను గుర్తించారు. వీటిల్లో తొలిదశలో ఉద్దండరాయునిపాలెం వద్ద సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లంకను రివర్ ఫ్రంట్ ఏర్పాటు కోసం ఎంపిక చేశారు. అమరావతికి ఆనుకుని కృష్ణాతీరం వెంబడి 27 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రాజెక్టులో కిలోమీటరు దూరం అమరావతి మెరీనా కూడా పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తారు. ఇదే ప్రాంతంలో జెయింట్ వీల్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులన్నీ కూడా పిపిపి పద్ధతిలోనే చేపట్టనున్నారు. పర్యాటకం కోసం గుర్తించిన లంకలూ 20 చదరపు కిలోమీటర్ల (5000 >>2



శనివారం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి నారాయణ

## వైభవంగా రొట్టెల పండుగ

### తొలిరోజు దర్గాను సందర్శించిన భక్తులు 3 లక్షలపైనే

### నేడు 7 లక్షల మంది వచ్చే అవకాశం

### భక్తుల రద్దీకి తగినట్లు భారీ ఏర్పాట్లు: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త - కలెక్టరేట్:** రొట్టెల పండుగ రెండో రోజు సందర్భంగా బారాషహీద్ దర్గాలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులతో కలిసి భక్తుల భద్రత, నిఘా కోసం ఏర్పాటు చేసిననాలుగు అత్యాధునిక డ్రోన్లను మంత్రిప్రారంభించారు. అనంతరం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రొట్టెల పండుగ తొలిరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించగా, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది వరకు, ప్రధాన ఘట్టం జరిగే ఆదివారం 6 నుంచి 7 లక్షల మంది వరకు భక్తులు వచ్చేఅవకాశం ఉందన్నారు. >>2

## నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28 ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు 49.20 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండవల్లి క్యాంప్ ఆఫీసులో ఈ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. విశాఖలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పోలియో చుక్కలు వేయనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్యశాఖ విజ్ఞప్తి చేసింది.

# వెలిగొండ ఇక నీటి కుండ


నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్న వెలిగొండ ప్రాజెక్టు

>> న్నారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వాల్సిన రూ. 905 కోట్ల గానూ తొలి విడతలు 2,357 మంది నిర్వాసితులకు రూ.300 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, సోమవారం వారి ఖాతాలో నిధులు జమ కానున్నా యన్నారు.ప్రాజెక్టు నిర్మాణ పనులకు మరో రూ. 3 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నామన్నారు. నిర్వాసితులకు గత ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని కనీసం సొరంగాల్లో తవ్విన మట్టిని కూడా తీయకుండా.ఫీడర్ కెనాల్ పనులను పూర్తి చేయకుండా, ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ యంత్రాన్ని తీయకుండానే జాతికి అంకితం అని మోసం చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలోనే సొరంగాల పనులు చాలా వరకు పూర్తి చేశాం. వెలుగొండ ప్రాజెక్టు కోసం పూర్వీకుల మంచి సంక్రమించిన పొలాలను, ఇళ్లను వదిలి వెళ్ళిపోతున్న నిర్వాసితుల త్యాగాలను మరువలేమన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో 7,225 మంది నిర్వాసితులు ఉన్నారని ప్రతి ఒక్కరి వెనుకా ఓ విషాద గాథ ఉంటుందన్నారు. నిర్వాసితుల గోడు వెళ్లబోసుకోవాలని వస్తే కేసులు పెట్టి వైకాప ప్రభుత్వం వేధించిందని నిర్వాసితులు ముఖ్యమంత్రులు దృష్టికి తీసుకువెళ్లారు. మాది ప్రజా ప్రజా ప్రభుత్వమని, ఏ ఒక్కరూ నష్టపోకుండా 2027 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నాలుగు జిల్లాల ప్రజల తలరాతలు మార్చేస్తా మన్నారు. హైదరాబాద్ నగరంలో తెచ్చిన ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులు కోట్లాది రూపాయలు గడించారని, అభివృద్ధి చేస్తేనే ఆదాయం వస్తుందనీ. వెలిగొండ ప్రాజెక్టు వల్ల నాలుగు జిల్లాల పరిధిలో భూముల ధరలు పెరగనున్నాయన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.140 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా చెల్లించామని, కరవు జిల్లా పరిస్థితులను అర్థం చేసుకునే కలెక్టర్ మార్కాపురానికి నియమించామన్నారు. మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టికల్చర్ పంటల ద్వారా రైతుల ఆదాయం మరింత పెరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పూర్వోదయ ప్రాజెక్టులో మార్కాపురం జిల్లాను కూడా చేర్చామని అగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, రామాయపట్నం పోర్టు కూడా మార్కాపురానికి సమీపంలో ఉండడం వల్ల ఎగుమతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా నిధులు జమ చేశాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీపై పరికరాలు పంపిణీ చేస్తూ మరింత ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. హంద్రీనీవా ద్వారా కుప్పం చివరి భూముల వరకు నీళ్లిచ్చామని, పోలవరం ప్రాజెక్టులో డయా ఫ్రం వాల్ పడ గొట్టేలా చేసింది గత ప్రభుత్వమేనన్నారు.

ప్రభుత్వాన్ని నమ్మి అమరావతికి రైతులు భూములిస్తే.దాన్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. అమరావతిని రాజధానిగా కేంద్రం చట్టం చేస్తే..మావిగన్ కొత్త నాటకానికి తెర తీశారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామ నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా భాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,మార్కాపురం కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి,ఉగ్ర నరసింహారెడ్డి,ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, 20 సూత్రాల పథకం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరి డాక్టర్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

28-06-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
చతుర్దశి రా.3.06
జ్యేష్ఠ రా. 1.08
వర్జ్యం : లేదు
దు.సా.4.54-సా.5.46
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సహోదర, సహోదరీ వర్గం వారికి విశేషంగా సహాయ సహకారాలు అందించవలసి వస్తుంది. వస్త్రలాభం.

**వృషభం:** భూముల విషయంలో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**మిథునం:** యోగాసనాలు, మెడిటేషన్ వంటి వాటిపై మక్కువ పెరుగుతుంది. తలనొప్పి ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం:** జాయింట్ ఖాతాలను, ఆర్థిక వినియోగ విషయములో శ్రద్ధ వహించండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య :** భవిష్యత్తును బంగారు బాటగా మలచుకొనే ప్రణాళిక రూపొందించు కుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల:** అప్పులు ఇవ్వడం, అప్పులు తీసుకోవడం రెండూ లభించవు. వృత్తిపురోభివృద్ధిలో స్వల్పమందగమనం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విదేశీ పర్యటన అవకాశాలు ఉంటాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.బంధువుల కలయిక.

**ధనుస్సు:** క్రీడారంగం యందు ఆసక్తి కలిగి ఉంటారు. దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పూర్వం మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసి రావడం, ఆర్థికంగా వెనుకబాటుకు కారణం అవుతాయి.

**కుంభం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సభ్యుల ఉన్నతికి అవిశ్రాంత కృషి చేస్తారు.

**మీనం:** ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేయునప్పుడు బాగా పరిశీలించి సంతకాలు చేయడం చెప్పదగినది. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


శనివారం భాగ్యరాజ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న తమిళ సిఎం విజయ్

# భాగ్యరాజ్ కన్నుమూత

>> అభిమానులు భాగ్యరాజ్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు హీరో వెంకటేష్ స్పందిస్తూ భాగ్యరాజ్ కథలు భాషలకు అతీతంగా కోట్లాది ప్రేక్షకుల హృదయాలను తాకాయని అన్నారు. సుందరకాండ, అబ్బాయిగారు వంటి చిత్రాల్లో నటించే అవకాశం తనకు దక్కడం అదృష్టమని పేర్కొన్నారు. భారతీయ సినిమా గొప్ప దర్శకుడిని కోల్పోయిందని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తమిళ దర్శకుడు ఎం. రాజేష్ కూడా భాగ్యరాజ్‌కు నివాళులర్పించారు. ఆయన కథనం, హాస్యం, స్క్రీన్‌ప్లే తరతరాల రచయితలు, దర్శకులకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు.1953 జనవరి 7న తమిళనాడులో జన్మించిన కె. భాగ్యరాజ్ 75కు పైగా చిత్రాల్లో నటించి, దర్శకత్వం వహించారు. సామాజిక అంశాలను హాస్యంతో మేళవించి ప్రేక్షకులను అలరించడం ఆయన ప్రత్యేకత.అందా 7 నాట్కల్, ముందానై ముడిచ్చు, తూరల్ నిన్ను పోచ్చు, డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్, ఇదు నమ్మ ఆళు, ఇంద్రు పోయ్ నాళై వా, మోన గీతంగళ్, రుద్ర వంటి చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. వీటిలో అనేక సినిమాలు తెలుగు, హిందీ, కన్నడ, ఒరియా భాషల్లో రీమేక్ లేదా డబ్బింగ్ అయ్యాయి. నటుడిగానే కాకుండా ప్రతిభావంతమైన రచయితగాకూడా భాగ్యరాజ్ ప్రత్యేక గుర్తింపుపొందారు. కమల్‌హాసన్ నటించిన ఒరు ఖైదియిన్ డైరీ చిత్రానికి కథఅందించారు. అదేకథఆధారంగా హిందీలో తెరకెక్కిన ఆఖ్రీరాస్తా చిత్రానికి భాగ్యరాజ్ స్వయంగా దర్శకత్వం వహించారు. ఆయన మరణంతో భారతీయ సినీ పరిశ్రమ ఓ విశిష్ట సినీ మేధావిని కోల్పోయింది.

## కార్యకర్తలకు గుర్తింపునిచ్చే పార్టీ తెలుగుదేశం

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, జూన్ 27 ప్రభాతవార:** పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చేది తెలుగు దేశం పార్టీ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవా సాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం విజయనగరం బంగ్లాలో పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ నాయ కుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇతర నాయకులు నివాళులర్పించారు. ఎంపిక కాబడిన 42 మంది సభ్యులతో పార్టీ నియమ, నిబంధనలను ప్రమాణం చేయించారు. ఈ సంద ర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రా యాలు సేకరించటం కోసం వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆలోచనతో బుధవారాలలో బూత్ లెవెల్, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయిలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ విధివిధానాలను విస్తృతపరచడం కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో సర్ ప్రక్రియలో ఎక్కువ ఓట్లు ఉన్న బూత్‌లో ప్రక్రియ వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్‌ను కలవటం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని, ఎక్కువ ఓట్లు కలిగిన బూత్‌లలో రోజుకు 50 ఓట్లు మాత్రమే నమోదు ప్రక్రియ జరుగుతుందని దీనిపై బిఎల్‌ఏ లు దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి సైతం పరుగులు పెట్టిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వా నికి దక్కుతుందన్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం ఆర్భాటం తప్ప అధికారంలో ఉన్నప్పుడు గాని, ఇప్పుడు గాని వైకాపా ప్రజల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఐటీడీపీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ యువకులు సోషల్ మీడియా వేదికగా విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాదులో హైటెక్ సిటీ ప్రారంభించడంతో నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఐటి ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారన్నారు.

# కృష్ణ లంకల్లో పర్యాటక కేంద్రాలు

>> ఎకరాల) విస్తీర్ణంలో ఉన్నట్లు పేర్కొన్నారు. అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎజిఐసిఎల్) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. దీనికోసం డిపిఆర్ తయారు చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసే పైలట్ ప్రాజెక్టును 2028లో జరిగే కృష్ణా పుష్కరాల నాటికి పూర్తి చేసేలా చూడాలని ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటులో భాగంగా కృష్ణానదికి వరదలు వచ్చినా తట్టుకుని నిలబడేలా, పర్యావరణానికి హాని లేని విధంగా మొక్కలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే లంకల మధ్యలో బోటింగు సదుపాయం కల్పించనున్నారు. ఇవన్నీ కూడా పూర్తిగా పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో విలాసవంతమైన పర్యాటక సర్క్యూట్లు, థీమ్ పార్కులు, ఓపెన్ ఎయిర్ థియేటర్లు, సాంస్కృతిక ప్రదర్శన వేదికలు నిర్మించనున్నారు. వీటితోపాటు ఘాట్‌లు, పబ్లిక్ ప్లాజాలు, పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, గుర్రపు స్వారీలను అభివృద్ధి చేయాలని టెండర్లో పేర్కొన్నారు.

# వైభవంగా రొట్టెల పండుగ

>> ఈరోజు అర్ధరాత్రి గంధ మహోత్సవం, రేపు రొట్టెల పండుగ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాలుగు అత్యాధునిక డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చామని, రాత్రి వేళల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందించే ఈ డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా దర్గా పరిసరాలు, ఘాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ సంతృప్తి చెందేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత గతంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రభుత్వం మరో రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు నిధులతో కలిపి రూ.10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని, వచ్చే రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే కసుమూరు దర్గా సహా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న రొట్టెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్, మిస్సింగ్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 12 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్‌ఎఫ్‌ఐడి సమాచార ట్యాగ్‌లు అందజేస్తున్నామని, వాటిలో తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన సుమారు 45 మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. దర్గా పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలుచేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలనికోరారు. ఈ నెల 30వతేదీ వరకు రొట్టెలపండుగ కొనసాగనున్న నేప థ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు.

## ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ఖలిస్థానీ ఉగ్రదాడుల ముప్పు

**న్యూఢిల్లీ,జూన్ 27:** దేశానికి ఇప్పుడు మరో ఉగ్ర ముప్పు తయారైంది. ఖలిస్తాని ఉగ్ర సంస్థలు దేశానికి ప్రమాదకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లలో ఖలిస్తాని ఉగ్రసంస్థలు దాడులు చేసే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరించింది. రాబోయే రోజుల్లో ఢిల్లీ, ఉత్తరాఖండ్ లలోని దేవాలయాలు, ప్రజలు ఎక్కువగా ఉండే రద్దీ ప్రదేశాల్లో దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా విభాగం తెలిపింది. ప్రధానంగా ఇక్కడి దేవాలయాలు, మత పరమైన ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ సంస్థలు, రైల్వే స్టేషన్లు, పోలీస్ స్టేషన్లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ హెచ్చరికలో నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అలర్ట్ కొనసాగిస్తున్నారు. ఒక అనుమానాస్పద ఈ మెయిల్‌ను అధికారులు అందుకున్నారు. అందులో ఈ టార్గెట్ల గురించి ప్రస్తావించారు.

# రోడ్డెక్కిన పొగాకు రైతులు

>> లకు న్యాయం చేయాలి, గిట్టుబాటు ధర వెంటనే ప్రకటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై ధర్నాతో కొంతసేపు వాహనాల రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రైతు నాయకులతో చర్చించి నిరసన విరమించాలని కోరారు. అయితే ట్రాక్టర్ ర్యాలీకి అనుమతి నిరాకరించడంపై రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం రైతు సంఘం నాయకులను పోలీసులు అడ్డుకొని నిరసన విరమించాలని ఒత్తిడి తీసుకురావడంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపైనే పడుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. దీంతో మర్రిపాడు మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ఆందోళనతో కొంతసేపు హైవేపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య , జిల్లా అధ్యక్షుడు పూడిపర్తి జనార్ధన్, రమేష్, వైఎస్‌ఆర్‌సిపి రైతు సంఘం జిల్లా నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, ఉదయగిరి రైతుసంఘం కార్యదర్శి కాకు వెంకటయ్య,చంద్ర నారాయణస్వామి, గంగినేని రవీంద్రబాబు, బొర్రా సుబ్బారెడ్డి, మాగంటి శ్రీనివాసులురెడ్డి, ఓబులురెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, గంఇనేని తిరుపతి, బోయపాటి నాగేశ్వరరావు, సుధాకర్, రంతుల్లా తదితర రైతు నాయకులు , పొగాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'విఐపి'ని పరామర్శించిన ప్రధాని

>> సందర్భంగా అక్కడి జాతీయ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి ఈ అరుదైన జీవిని చూశారు. అంతేకాకుండా ఆ తాబేలుకు పచ్చటి మొక్కను కూడా తినిపించారు. సుమారు 194 ఏళ్ల వయసున్న జోనాథన్, 1832లో జన్మించినట్లు అంచనా. ప్రస్తుతం వయసు రీత్యా కంటిచూపు మందగించడం, వాసన శక్తి తగ్గడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, అది ఆరోగ్యంగానే ఉంది. ఈ అల్డాబ్రా జాతికి చెందిన భారీ తాబేలు సెషెల్స్‌లో పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా బొటానికల్ గార్డెన్స్‌లో ఒక మొక్కను నాటారు. భారత్, సీషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల నిరోధం వంటి కీలక అంశాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. దౌత్యపరమైన పర్యటనలో ఇలాంటి ఆసక్తికరమైన సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తాబేలును మోడీ వీక్షించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మిషన్ వాత్సల్య

>> ఆధార్ కార్డు, రేషన్ కార్డు కాపీలు, బ్యాంక్ పాస్‌బుక్ వంటివి సమ ర్పించాలి. ఈ డాక్యుమెంట్లన్నీ గెజిటెడ్ అధికారి సంతకంతో ధృవీకరించాలి. స్థానిక అంగన్‌వాడీ వర్కర్, సూపర్‌వైజర్, సీడీపీవో లేదా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారం లభిస్తాయి.ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న పిల్లలకు ఎంపికలో ప్రాధాన్యత ఇస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.72,000 మించకూడదు. పట్టణాల్లో రూ.96,000 లోపు ఉండాలి. 2026 మార్చి 31 నాటికి వయసు 18 యేళ్లలోపు ఉండాలి. ఈ పథకంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా వేస్తాయి.

## అమరావతిలో అవినీతి బహిర్గతమవుతుందనే దాడులు

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో :** రాజధాని పేరుతో అమరావతిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని వైఎస్‌ఆర్‌సీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాజధానికి భూములు ఇవ్వనిరైతులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని, చివరకు రైతుల భూముల్లోకి నీళ్ల వదులుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం వెళితే ఉండవల్లిలో టిడిపి మూకలు దాడులకు పాల్పడ్డాయని తెలిపారు. ఇటీవల రాజధాని ప్రాంతంలోని రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ సమస్యలు తెలియజేసి న్యాయసాయం చేయాలని కోరితే రైతు పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రైతుల ఆహ్వానం మేరకు పొలాలను పరిశీలించేందుకు వెళితే టిడిపీ గూండాలు రాళ్ల, కర్రలతో దాడులుచేయడం ఏంటని ప్రశ్నించారు. రైతుల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై పోలీసుల సమక్షంలోనే దాడులు చేయడం దుర్మార్గమని తెలిపారు.రాజధానిపేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయాలన్నారు.

అమరావతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేయడమే లక్ష్యంగా టిడిపిమూకలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదంతా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ డైరెక్షన్‌లోనే జరుగుతోందని విమర్శించారు.

# వెనెజులాకు 63వేల కోట్ల నష్టం

## వరుస భూకంపాలతో కునారిల్లిన ప్రజలు

## మృతులు 900 పైనే.. 50 వేల మంది పైగా గల్లంతు

## అఫ్ఘాన్, పాక్, భారత్‌లోనూ కంపించిన భూమి



**కారకాస్,జూన్ 27:** తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో సతమతమవుతున్న వెనిజులా దేశాన్ని వరుస భూకంపాలు కోలుకోలేని దెబ్బతీశాయి. తాజాగా శుక్రవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 4.9 తీవ్రతతో మరో భూకంపం సంభవించడంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని గజగజ వణికిపోయారు. రాజధాని కారకస్, మరాకే నగరాల సమీపంలో భూమి కంపించడంతో ఇప్పటికే శిథిలాల అంచున ఉన్న భవనాలు మరింత దెబ్బతిన్నాయి. తొలుత వచ్చిన జంట భూకంపాల విధ్వంసం వెనిజులా చరిత్రలోనే అతిపెద్ద విపత్తుగా నిలిచింది. తాజా భూకంపంతో ఆ దేశంలో పరిస్థితులు అత్యంత దయనీయంగా మారాయి. ఐక్యరాజ్యసమితి అంచనాలప్రకారం ఇప్పటికే వెయ్యిమంది మృతిచెందగా, 50 వేలమందికిపైగా గల్లంతయినట్లు బావిస్తున్నారు. దక్షిణ అమెరికా దేశానికి ఈ భూకంపాలకారణంగా సుమారు 63 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. దేశంలోని కారకస్ నగరం, లా గువేరా రాష్ట్రం ఇప్పుడు శిథిలాల దిబ్బలుగా మారాయి. రెస్క్యూ ఆపరేషన్ కు తాజా ప్రకంపనలు అడ్డంకిగా మారాయి. తొలగించిన శిథిలాలపై మళ్లీ పెద్ద పెద్ద గోడలు పడగా పరిస్థితి ఘోరంగా తయారైంది. బుధవారం సాయంత్రం వచ్చిన భూకంపాల వల్ల ఇప్పటివరకు 920 మంది మరణించినట్లు అధికారికంగా ధృవీకరించగా, 3,360 మంది తీవ్రంగా గాయపడ్డారు. అత్యంత భయంకరమైన విషయం ఏమిటంటే, దాదాపు 50 వేల మంది ఆచూకీ గల్లంతైంది. వీరంతా కూలిపోయిన భవనాల శిథిలాల కింద చిక్కుకొని ఉండవచ్చని, సహాయక చర్యలు కష్టతరంగా మారాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి తాజా అంచనాల ప్రకారం, ఈ ప్రకృతి విపత్తు వల్ల వెనిజువెలాకు సుమారు 6.7 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.63,000 కోట్లు ప్రత్యక్ష నష్టం వాటిల్లింది. పరోక్ష ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఈ నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న దేశానికి, ఇప్పుడు తోడైన ఈ భారీ ఆర్థిక భారం కోలుకోవడానికి దశాబ్దాల సమయం పడుతుందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు వెనిజులాలో విషాదం కొనసాగుతుండగా, అటు దక్షిణ ఫిలిప్పీన్స్‌లోనూ భూకంపం కలకలం రేపింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.7గా నమోదైనట్లు అమెరికన్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంప కేంద్రం సముద్ర గర్భంలో ఉండటంతో భారీ విధ్వంసం తప్పినట్లు భావిస్తున్నారు. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో ఉండటం వల్ల ఫిలిప్పీన్స్‌లో భూకంపాలు తరచూ సంభవిస్తుంటాయని, అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వెనిజులాలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అంతర్జాతీయ దేశాల నుంచి సాయం అందుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాల కొరత పెద్ద సవాలుగా మారింది. ప్రపంచదేశాల్లో కొన్నిచోట్ల భూప్రకంపనలు కూడా సంభవించాయి. ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లలో కూడా భూమి కంపించింది. వీటిప్రభావం భారత్‌లోని జమ్ముకాశ్మీర్, ఢిల్లీ రాజధానిప్రాంతంలోకూడా కనిపించింది.ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్‌లోని జర్మ్ ప్రాంతం దక్షిణాన 43 కిలోమీటర్ల దూరంలో ఈ భూమి కంపించింది. కాబూల్, ఖోస్త్, నంగర్‌హర్ ప్రాంతాల్లోను ఈప్రభావం పడింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్, స్వాత్, హందు, ఉత్తర వజీరిస్తాన్, చిత్రాల్, రావల్పిండి ప్రాంతాల్లోకూడా భూప్రకంపనలు సంభవించడంతోప్రజలు భీతిల్లిపోయారు.

# మా బలం కులం కాదు.. జనం

>> కేవలం సమాచార సేకరణ కమిటీ మాత్రమే. క్షేత్రస్థాయి నుండి సరైన సమాచారాన్ని సేకరించడం మాత్రమే మీ బాధ్యత. మీ నియోజకవర్గాలు, పార్లమెంట్ల పరిధిలో ఎవరు నిజాయితీగా పని చేస్తున్నారు, ఎవరు చేయడం లేదనే విషయాన్ని పరిశీలకులకు స్పష్టంగా తెలియజేయాలి. మిమ్మల్ని నేను చాలా నమ్మి ఈ స్థానాల్లో పెట్టాను. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయాలి. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 28 మంది సభ్యులతో కూడిన ఒక బలమైన బృందం పని చేస్తుంది. ఇందులో ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడు, ముగ్గురు సీనియర్ నాయకులు ఉంటారు. వీరందరితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడానికి 21 మంది సాధక్స్ ఉంటారు.కమిటీ సభ్యులైన 28 మందికి పూర్తి సహకారం అందించేందుకు నా ఆఫీస్ తరఫున ఒక ఐదుగురు సభ్యుల సపోర్ట్ టీమ్‌ను పంపుతున్నాను. క్షేత్రస్థాయి నుండి మీరిచ్చే విలువైన సమాచారం ఎక్కడా మిస్ కాకుండా చూడటమే ఈ టీమ్ ముఖ్య బాధ్యత. ఈ కమిటీ ప్రధాన బాధ్యత పార్టీ నాయకులను ఎంపిక చేయడం, పదవులు ఇవ్వడం కాదు. క్షేత్రస్థాయిలో ఎవరున్నారు, ఎలా పని చేస్తున్నారు అనే సమాచారాన్ని సేకరించడం మాత్రమే.కమిటీలో ఉన్నవారు మాకు తెలియదు, మీకు నచ్చిన వారితోనే కమిటీలు వేశారా? అని కొందరు ప్రశ్నించారు. నేనుస్పష్టంగా చెబుతున్నాను... నా సొంత ఇష్టాయిష్టాల ప్రకారమో, నాకు నచ్చిన వారికో ఇక్కడ చోటు ఇవ్వలేదు. ఈ కమిటీ సభ్యుల ఎంపిక కోసం నేను ఒక ప్రత్యేకమైన ఫార్మాట్ తీసుకున్నాను. పార్టీలో ఎన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు? పార్టీ కోసం ఎంత పోరాటం చేశారు? అనే అంశాలను పూర్తిగా బేరీజు వేసుకుని, పరిశీలించిన తర్వాతే వీరిని ఎంపిక చేశాం. సమాచార సేకరణ కోసం నేను మీకు ఒక ప్రత్యేకమైన ప్రొఫార్మా పంపుతాను. సదరు వ్యక్తి ఎన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేశారు? పార్టీ తరఫున జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారా? క్షేత్రస్థాయిలో వారి సమర్థత ఏంటి? వంటి అంశాలు అందులో పొందుపరుస్తాం. ఈ ప్రొఫార్మానే జనసేన పార్టీ నిర్మాణానికి ఒక రూల్ బుక్. దానికి అనుగుణంగానే సమాచారం సేకరించడం మీ బాధ్యత. మీరందించే ఆ స్పష్టమైన సమాచారం ఆధారంగా... పార్టీ ముఖ్యనాయకులతో, మీతో కలిసి కూర్చుని చర్చిస్తాను. ఆ చర్చల తర్వాతే, ఎవరికి ఏ బాధ్యతలు ఇవ్వాలనే దానిపై నేను తుది నిర్ణయం తీసుకుంటానని పవన్ పేర్కొన్నారు.

**బిసిలకు ఒకరు అధికారం ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు**

రాష్ట్ర జనభా 50 శాతం ఉన్న బీసీలకు ఒకరు అధికారం ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు అని పవన్ అన్నారు. కులం అనే భావన ఎప్పుడూ ఇంటిగడప లోపలే ఆగాలని, గడప దాటాక మన సంస్కృతి, భాష, ధర్మం పాటించాలని సూచించారు. కృష్ణలంకలో చనిపోయిన రౌడీకి కులం అంటగట్టడమేంటని ప్రశ్నించారు. సాయికృష్ణ తల్లి బాధను అర్థం చేసుకోగలనన్నారు. తనను తిట్టేవాళ్లలో ఎక్కువమంది కాపు నాయకులే ఉన్నారని, ఎవరి భుజంపై తుపాకీ పెట్టి కాలుస్తున్నారో అందరూ చూస్తున్నారని వివరించారు. ఇష్టం వచ్చినట్లు తిట్టి, నేరాలు చేసి, కులం వెనుక దాక్కోవద్దని హెచ్చరించారు.

**అభివృద్ధి చేయకుండా ఓట్లు రావు**

సంక్షేమంపైనే ఆధారపడితే ఓట్లు రావని అభివృద్ధి కూడా చేయాలని సూచించారు. అందుకే వైఎస్సార్సీ బటన్ నొక్కినా ఓట్లు రాలేదని పవన్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులు సరిగా పనిచేయకే ప్రజలు ప్రైవేటుకు వెళ్తున్నారని, అందుకే ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయాలని పదేపదే చెబుతున్నానన్నారు. కేంద్రం జల్‌జీవన్ మిషన్ నిధులిచ్చినా పనులు చేయాల్సింది రాష్ట్రాలేనని గుర్తు చేశారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000642579, వాసుపిల్లి గుర్రయ్య (రుణగ్రహీత), వాసుపిల్లి సింహాద్రి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,80,526/- రూ. ఐదు లక్షల ఎనభై వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కాకినాడ నగరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కాకినాడ SRO, కాకినాడ అర్బన్ మండలం (గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) లోని దుమ్ములపేట ప్రాంతంలో ఉన్న స్థలం మరియు దానిపై గల RCC పైకప్పు కలిగిన ఇల్లు. దీని వివరాలు: రెవెన్యూ వార్డు నం. 11, బ్లాక్ నం. 16, టౌన్ సర్వే నం. 1980, ఇంటి నం. L6-16-40/2A, అసెస్‌మెంట్ నం. 1060104966. విస్తీర్ణం: 48.65 చదరపు గజాలు లేదా 40.67 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై గల RCC పైకప్పు కలిగిన ఇల్లు సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో సహా. సరిహద్దులు: **తూర్పున 17.7 అడుగుల రోడ్డు; పడమరన 17.7 అడుగులు యెరిపిల్లి సత్యమ్మ ఆస్తి; ఉత్తరాన 24.11 అడుగులు గద్దెపల్లి సత్యవేణి ఆస్తి; దక్షిణాన 24.11 అడుగులు పెద్ద దాసు ఆస్తి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660002119460, కొల్ల వెంకటేశ్వరరావు (రుణగ్రహీత), కొల్ల సత్యనారాయణ (సహ-రుణగ్రహీత), కొల్ల సూర్యవతి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 5,35,851/- ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఒక రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 22-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట SRO పరిధిలోని పనసపాడు గ్రామ పంచాయతీకి చెందిన గొంచల గ్రామంలో, సర్వే నంబర్ 179లో ఉన్న 149.3 చదరపు గజాల లేదా 124.83 చదరపు మీటర్ల) స్థలం మరియు దానిపై ఉన్న RCC మేడ (D.No. 1-199, అసెస్‌మెంట్ నం. 198). దీనికి సంబంధించిన సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభోగ హక్కులు మొదలైనవి ఇందులో అంతర్భాగం. సరిహద్దులు: **తూర్పున - 38.9 అడుగులు నొక్కు చక్రం గారి ఇల్లు, పడమరన - 38.9 అడుగులు పాఠశాల, ఉత్తరాన - 34.8 అడుగులు నొక్కు జీవరత్నం గారి ఇల్లు, దక్షిణాన - 34.8 అడుగులు రాజ వీధి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000644609 & 23660000785801; గాని లోవశేఖర్ (రుణగ్రహీత), గాని సూరిబాబు (సహ-రుణగ్రహీత), గాని కామేశ్వరి (సహ-రుణగ్రహీత), గాని సుబ్బరాజు (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-2026 రూ. 10,45,599/- పది లక్షల నలభై-ఐదు వేల ఐదు వందల తొంభై-తొమ్మిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం గ్రామం, పెద్దాపురం SRO పరిధిలోని వార్డు నం. 6, బొమ్మల గుడి వీధిలో ఉన్న ఆస్తి. ఇది రెండు అంశాలు కలిగిన మొత్తం 146.61 చదరపు గజాల (లేదా 122.58 చదరపు మీటర్ల) స్థలం; ఇందులో డాబా ఇల్లు, డాబా మరుగుదొడ్డి మరియు స్నానపు గది ఉన్నాయి. దీనికి సంబంధించిన వివరాలు: డోర్ నం. 8-2-15/4, అసెస్‌మెంట్ నం. 1062009104, ప్రస్తుత సర్వీస్ నం. 3580, T.S. నం. 2-5-239 & 2-5-240. సరిహద్దులు: **తూర్పున: 1) గాని సత్తిబాబుకు చెందిన 25 అడుగుల ఇల్లు, 2) గాని వెంకన్నకు చెందిన కొంత భాగం ఇల్లు ఉన్న 39 అడుగుల స్థలం ఐటమ్ 1లో; పడమరన: 1) ఐటమ్ 2లోని 24 అడుగుల స్థలం/ఇల్లు, 2) గాని రామకృష్ణకు చెందిన 38 అడుగుల స్థలం; ఉత్తరాన: 1) 13 అడుగుల ఉమ్మడి దారి, 2) 26 అడుగుల ఉమ్మడి దారి; దక్షిణాన: 1) గాని వెంకన్నకు చెందిన 13 అడుగుల స్థలం, 2) 26 అడుగుల రాజవీధి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000062192, సంబత్తుల వీరమణి (రుణగ్రహీత), సంబత్తుల సహదేవుడు (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,23,708/- ఆరు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కైకవోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కాకినాడ SRO, పెదపూడి మండలం (గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) పరిధిలోని సర్వే నంబర్ 68/4లో సమీప ఇంటి నంబర్ 1-212, ఇంటి నంబర్ 1-163 (పన్ను రసీదు ప్రకారం) కలిగిన ఇంటితో పాటు 145.42 చదరపు గజాలు లేదా 121.58 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, సాధారణ దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో కూడిన 145.42 చదరపు గజాలు లేదా 121.58 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. **తూర్పున: 33 అడుగుల రోడ్డు; పడమరన: 33 అడుగుల స్థలం సంబతుల గంగయ్యకు చెందినది; ఉత్తరాన: 39.08 అడుగుల స్థలం కండికట్ల నాగరాజు మరియు ఇతరులకు చెందినది; దక్షిణాన: 39.08 అడుగుల స్థలం సంబతుల చంద్రరావుకు చెందినది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001636834, మురారి చెల్లారావు (రుణగ్రహీత), మురారి సుభాషిని (సహ-రుణగ్రహీత), | 31-అక్టోబర్-25 రూ. 7,68,382/- (ఏడు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నంబం 159 లో ఇంటి నంబర్ 3-116, అసెస్‌మెంట్ నంబర్ 377 కలిగిన RCC మేడ (టెర్రస్ హౌస్)తో పాటు 224 చదరపు గజాల లేదా 187.29 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. పెదరాయవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రంగంపేట మండలం, పెద్దాపురం SRO ప్రస్తుతం కాకినాడ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, 224 చదరపు గజాల (లేదా 187.29 చదరపు మీటర్ల) స్థలంతో పాటు RCC మేడ (టెర్రస్ హౌస్) మరియు సాధారణ దారి, నీటి పారుదల మార్గాలు, అలాగే అన్ని రకాల అనుభోగ హక్కులు మొదలైన వాటితో కూడిన ఆస్తి. సరిహద్దులు - **తూర్పు: 63 అడుగులు బచ్చల ప్రభాకర రావు గారి ఇల్లు, పడమర: 63 అడుగులు CC రోడ్డు, ఉత్తరం: 32 అడుగులు CC రోడ్డు, దక్షిణం: 32 అడుగులు గొర్లి దుర్గా రావు గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000094751, వాసిపల్లి మణి (రుణగ్రహీత), వాసిపల్లి సతీష్ (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 6,68,778/- (రూ. ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 03-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, ఎస్. రాయవరం మండలం, నక్కపల్లి SRO పరిధిలోని కొత్తరేవుపోలవరం గ్రామ పంచాయతీ, గుడివాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 325లో, అసెస్‌మెంట్ నంబర్ 756 కలిగిన RCC మేడ గల ఇల్లు మరియు దానితో పాటు 112.62 చదరపు గజాల (లేదా 94.15 చదరపు మీటర్ల) ఖాళీ స్థలం. సాధారణ దారులు, నీటి ప్రవాహ మార్గాలు మరియు అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - మైలపల్లి నాగమ్మకు చెందిన 36.6 అడుగుల ఇల్లు; పడమరన - 40 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు గల దారి; ఉత్తరాన - చింతకాయల బంగారమ్మకు చెందిన 31 అడుగుల ఇంటి స్థలం; దక్షిణాన - ఈ పత్రం రాసిచ్చిన వారికి చెందిన 22 అడుగుల స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001180922, గెద్దం మరియమ్మ (రుణగ్రహీత), గెద్దం నాగేశ్వరరావు (సహ-రుణగ్రహీత), | 03-అక్టోబర్-25 రూ. 6,27,791/- రూ. ఆరు లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల తొంభై ఒకటి మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
136.66 చదరపు గజాల విస్తీర్ణం... అనకాపల్లి జిల్లా, కోటవురట్ల SRO పరిధిలోని నాతవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయతీ, యరకభూపతి అగ్రహారం గ్రామంలోని సర్వే నంబర్ 15లో ఉన్న, డోర్ నంబర్ 3-95 (అసెస్మెంట్ నంబర్ 495) కలిగిన RCC మేడ (ఇల్లు) మరియు దానికి సంబంధించిన 136.66 చదరపు గజాలు లేదా 114.26 చదరపు మీటర్ల స్థలం. దీనికి సాధారణ దారి, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులు వర్తిస్తాయి. సరిహద్దులు: **తూర్పున - ఉల్లంపర్తి పాపకు చెందిన 41 అడుగుల ఇల్లు; పడమరన - 41 అడుగుల పంచాయతీ CC రోడ్డు; ఉత్తరాన - తొమ్మండ్రి పాములుకు చెందిన 30 అడుగుల స్థలం; దక్షిణాన - 30 అడుగుల పంచాయతీ CC రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001989270, సుంకర రాంబాబు (రుణగ్రహీత), సుంకర నాగ వరలక్ష్మి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 7,39,405/- ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఐదు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
వండ్లమూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ సామర్లకోట SRO, పెద్దాపురం మండలం, గతంలో తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం కాకినాడ జిల్లా) పరిధిలోని సర్వే నంబర్ 22/1లో ఉన్న 161 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు గల ఇల్లు D.No. 4-54/1. సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - 95 అడుగుల స్థలం 2వ వాటాదారు సుంకర శ్రీనివాస రావు అలియాస్ శ్రీనుబాబుకు చెందినది, పడమరన - 95 అడుగుల స్థలం బిక్కిన పెదకాపుకు చెందినది, ఉత్తరాన - 15 అడుగుల రాజవీధి, దక్షిణాన - 15 అడుగుల గోడ, గోలి జానకి రావుకు చెందినది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001458728, రొంపల సత్యనారాయణ (రుణగ్రహీత), రొంపల ఎర్రయ్యమ్మ (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,29,287/- ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కొప్పాక అగ్రహారం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, కోటనందూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని సర్వే నంబర్ 4/3లో ఉన్న ఇల్లు మరియు స్థలం H.No. 2-37. స్థలం విస్తీర్ణం 140.42 చదరపు గజాలు, ఇంటి నిర్మాణ విస్తీర్ణం 442 చదరపు అడుగులు. ఈ ఆస్తి తూర్పు గోదావరి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు తుని రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పరిధిలో ఉంది. సరిహద్దులు: **తూర్పున - ఎస్. మునేలయ్య ఇల్లు, పడమరన - రాజు గారి స్థలం, ఉత్తరాన - సి.సి. రోడ్డు. దక్షిణాన కె. సూరిబాబు గారి ఇల్లు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000003464, బీరోలి మౌలాలి (రుణగ్రహీత), బీరోలి గౌసియా (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 6,22,861/- రూపాయలు ఆరు లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల అరవై ఒకటి మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నంబర్ 215, ఇంటి నంబర్ 2-26, బోయలకుంట్ల గ్రామ పంచాయతీ & గ్రామం, సిర్వెల్ల మండలం, నంద్యాల జిల్లా సిర్వెల్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న భూమి వివరాలు: విస్తీర్ణం 113.4 చదరపు గజాలు సర్వే నంబర్ 215, ఇంటి నంబర్ 2-26; నిర్మాణ విస్తీర్ణం (గ్రౌండ్ ఫ్లోర్: 900 చదరపు అడుగులు; కొలతలు: తూర్పు-పడమర 29 అడుగులు, ఉత్తర-దక్షిణం 35.2 అడుగులు; మొత్తం విస్తీర్ణం 113.4 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున - మొల్లా రఫీ గారి బేస్‌మట్టం, పడమరన - షేక్ నూర్ బాషా గారి బేస్‌మట్టం, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - చక్రరాజువేముల మక్బూల్ గారి స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000206931, కె. గీత (రుణగ్రహీత), కుంపటి రాము (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 8,24,993/- రూ. ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై మూడు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తుమచెర్ల గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి నంబర్ 4-19 గల ఆస్తి కంగనపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. దీని వివరాలు: ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నంబర్ 325, విస్తీర్ణం ఎకరం 0.05.18, H.S 0.008, ఇంటి నంబర్ 4-19, అసెస్మెంట్ నంబర్ 319. కొలతలు: తూర్పు నుండి పడమరకు 49 అడుగులు లేదా 14.94 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 46 అడుగులు లేదా 14.03 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 250.44 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమరకు 21 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణానికి 23 అడుగులు, మొత్తం విస్తీర్ణం 483 చదరపు అడుగులు. మొత్తం భూమి విస్తీర్ణం ఎక. 0.05.18 సెంట్లు లేదా 250.44 చదరపు గజాలు. సరిహద్దులు - **తూర్పు: రాస్తా (దారి), పడమర: వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి గారి ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గంగిరెడ్డి గారి రాంభూపాల్ రెడ్డి గారి ఇల్లు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000047059, బోడపాటి మస్సయ్య (రుణగ్రహీత), బోడపాటి పుష్ప (సహ-రుణగ్రహీత) | 04-డిసెంబర్-25 రూ. 7,59,686/- ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే 02-డిసెంబర్-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అనకాపల్లి జిల్లా, నక్కపల్లి SRO, పాయకరావుపేట మండలం, సత్యవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని LP నం. 2210, సర్వే నం. 56/1లో ఉన్న 96.69 చదరపు గజాల (లేదా 80.84 చదరపు మీటర్ల) ఖాళీ స్థలం మరియు దానిపై ఉన్న RCC స్లాబ్ ఇల్లు ఇ.నం. 3-42-1, అసెస్‌మెంట్ నం. 760. ఉమ్మడి దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అనుబంధ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - 29.06 అడుగులు యెనుగుపల్లి శ్రీరాములు ఇల్లు), పడమరన - 29.06 అడుగులు ముకురుపు పాపారావు ఇల్లు, ఉత్తరాన - 29.06 అడుగులు CC రోడ్డు, దక్షిణాన - 29.06 అడుగులు అల్లు తుక్కియ్య ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001389757, ముదుమేళల సుబ్బారాయుడు (రుణగ్రహీత), ముదుమేకల పద్మావతి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 4,35,059/- నాలుగు లక్షల ముప్పై ఐదు వేల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, రుద్రవరం మండలం, టి. లింగందిన్నె గ్రామ పరిధిలో ఉన్న ఆస్తి ఇంటి నం. 2-98. వివరాలు: సర్వే నం. 151/1 పైకి 243.33 చదరపు గజాల విస్తీర్ణం. కొలతలు: తూర్పు-పడమర 36 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణం 60 అడుగులు. సరిహద్దులు: **తూర్పున - రాస్తా, పడమరన - రాజయ్య గారి స్థలం, ఉత్తరాన - నంద్యాల రామచంద్ర రెడ్డి గారి స్థలం, దక్షిణాన - నా మిగిలిన స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660000471702, ముదుమేళల సుబ్బారాయుడు (రుణగ్రహీత), ముదుమేళల పద్మావతి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,52,369/- ఏడు లక్షల యాభై రెండు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి: ఇంటి నం. 2/98, సర్వే నం. 151/1, టి. లింగందిన్నె గ్రామ పంచాయతీ & గ్రామం, రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. విస్తీర్ణం: 243.33 చదరపు గజాలు. నిర్మిత ప్రాంతం 1000 చదరపు అడుగులు. సరిహద్దులు: **తూర్పు-పడమర వైపు 36 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణం వైపు 60 అడుగులు, మొత్తం విస్తీర్ణం 243.33 చదరపు గజాలు. తూర్పున - రాస్తా, పడమరన - రాజయ్య గారి స్థలం, ఉత్తరాన - నంద్యాల రామచంద్ర రెడ్డి గారి స్థలం, దక్షిణాన - నా మిగిలిన స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000036000, మసపోగు చంద్రన్న (రుణగ్రహీత), మసపోగు లక్ష్మీదేవి (సహ-రుణగ్రహీత), | 15-జూలై-25 రూ. 6,70,838/- ఆరు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూలై-25 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నమోదిత బహుమతి పత్రం - Gift Deed, డాక్యుమెంట్ నం. 15408/2023, తేదీ: 12-12-2023 ప్రకారం) కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా - కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, కర్నూలు జిల్లా, ఇంటి నం. 2-206, వార్డు నం. 2, విస్తీర్ణం 69.44 చదరపు గజాలు. సర్వే నం. 355 పైకి, ఉలిన్‌కొండ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518218. మొత్తం విస్తీర్ణం 69.44 చదరపు గజాలు, నిర్మాణ విస్తీర్ణం 200 చదరపు అడుగులు. సరిహద్దులు మరియు కొలతలు ఇంటి ఆస్తి - గ్రౌండ్ ఫ్లోర్: **తూర్పు వైపు: 12.5 అడుగులు, పడమర వైపు: 12.5 అడుగులు, ఉత్తర వైపు: 50 అడుగులు, దక్షిణ వైపు: 50 అడుగులు. తూర్పున: సందు/దారి, పడమరన: చిన్న నాగరాజు గారి ఇల్లు, ఉత్తరాన: రోడ్డు, దక్షిణాన: సుంకన్న గారి స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001098306, షేక్ అహ్మద్ రసూల్ (రుణగ్రహీత), షేక్ షబానా (సహ-రుణగ్రహీత), | 11-ఫిబ్రవరి-26 రూ. 6,41,912/- ఆరు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల పన్నెండు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్), సర్వే నం. 355, అసెస్‌మెంట్ నం. 1481, పత్రం ప్రకారం ఇల్లు నం. 8-79, ఉలిందకొండ గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా అం.ప్ర-518218, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ పరిధి. మొత్తం విస్తీర్ణం 121.50 చదరపు గజాలు నిర్మాణ విస్తీర్ణం 515 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు వైపు 13.5 అడుగులు, పడమర వైపు 13.5 అడుగులు, ఉత్తర వైపు 40.5 అడుగులు, దక్షిణ వైపు 40.5 అడుగులు. సరిహద్దులు - **తూర్పు: తెలుగు సరస్వతి ప్లాట్, పడమర: తెలుగు అయ్యన్న ప్లాట్, ఉత్తరం: రస్తా, దక్షిణం: యం. లక్ష్మన్న మరియు ఇతరుల భూమి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001098116, శ్రీరామ కృష్ణవేణి (రుణగ్రహీత), శ్రీరామ సంజీవ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,77,677/- ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నం: 3-211, అసెస్‌మెంట్ నం: 996, సర్వే నం: 455, వామసముద్రం గ్రామం, తడకనపల్లి గ్రామ పంచాయతీ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, AP-518218. కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. వివరాలు: మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు మరియు నిర్మాణ విస్తీర్ణం 609 చదరపు అడుగులు. కొలతలు (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 33.00 అడుగులు, పడమర వైపు 33.00 అడుగులు, ఉత్తర వైపు 40.00 అడుగులు, దక్షిణ వైపు 40.00 అడుగులు. సరిహద్దులు - **తూర్పు: బోయ చిన్న నారాయణ స్థలం, పడమర: జగ్గుల రాజ్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జంగం మహేశ్వరయ్య ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 25660000068937, మాదిగ మౌలాలి (రుణగ్రహీత), మాదిగ పద్మావతి (సహ-రుణగ్రహీత) | 08-డిసెంబర్-25 రూ. 7,16,737/- ఏడు లక్షల పదహారు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 06-డిసెంబర్-25 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి డాక్యుమెంట్ వివరాలతో కూడినది నం. 35429/2024, తేదీ 21-12-2024, ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నం. 3-95-3, సర్వే నం. 251 పైకి, అసెస్‌మెంట్ నం. 390, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా - 518001. కొలతలు: తూర్పు-పడమర 36.8 అడుగులు మరియు ఉత్తర-దక్షిణం 22.3 అడుగులు, మొత్తం విస్తీర్ణం 820.64 చదరపు అడుగులు లేదా 91.18 చదరపు గజాలు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున - మదమ్మ ఇల్లు, పడమరన - రోడ్డు, ఉత్తరాన - రంగన్న ఇల్లు, దక్షిణాన - రాజా గోపాల్ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000701682, బట్టల శివశంకర్ (రుణగ్రహీత), బట్టల వరలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 28-ఫిబ్రవరి-25 రూ. 4,76,960/- నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే 24-ఫిబ్రవరి-25 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి స్థలం/ఆస్తి, ఇంటి నం. 3-6 పాత డోర్ నం. 2/67, అసెస్‌మెంట్ నం. 183, 3వ వార్డు, కక్కలపల్లె గ్రామ పంచాయతీ, కక్కలపల్లె గ్రామం, అనంతపురం మండలం & జిల్లా, అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. వివరాలు: ఇంటి నం. 3-6, పాత డోర్ నం. 2/67, అసెస్‌మెంట్ నం. 183, సర్వే నం. 274/1 పైకి, విస్తీర్ణం 32.66 చదరపు గజాలు లేదా 27.30 చదరపు మీటర్లు. కొలతలు: తూర్పు-పడమర వైపున 14 అడుగులు లేదా 4.26 మీటర్లు; ఉత్తర-దక్షిణం వైపున 21 అడుగులు లేదా 6.39 మీటర్లు; మొత్తం వైశాల్యం 32.66 చదరపు గజాలు. 27.30 చదరపు మీటర్లు. **తూర్పున: హరిజన పక్కీరప్ప ఇల్లు, పడమరన: సురుగంటి రాముడు ఇల్లు, ఉత్తరాన: రోడ్డు, దక్షిణాన: ఎర్రం అంజనేయులు ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001231735, దుదేకుల రఫీ (రుణగ్రహీత), దుదేకుల భాను బీ (సహ-రుణగ్రహీత), | 21-జనవరి-26 రూ. 5,74,820/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే 21-జనవరి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, గోవిందంపల్లి గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆస్తి వివరాలు: ఆస్తి స్వభావం - ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నం. 313/1 మరియు 313/2; విస్తీర్ణం 0.01.38 ఎకరాలు (Paiki). ఇంటి స్థలం (H.S) 0.006, ప్లాట్ నం. 88, డోర్ నం. 2-88, అసెస్మెంట్ నం. 389. కొలతలు: తూర్పు-పడమర 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తర-దక్షిణ 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 0.01.38 ఎకరాలు లేదా 66.66 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున - వెంకట స్వామి ఇల్లు, పడమరన - నాగేంద్ర ఇల్లు, ఉత్తరాన - షాదుసా ఇల్లు, దక్షిణాన - రాస్తా.**

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660000982480, గుడ్ల సామ్రాట్ (రుణగ్రహీత), గుడ్ల బాలకుమారి (సహ-రుణగ్రహీత), | 17-అక్టోబర్-25 రూ. 8,97,555/- ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తేదీ 20-03-2023 నాటి నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ (పత్రం సంఖ్య 1294/2023) ప్రకారం, షెడ్యూల్ ఆస్తి అనేది ఖాళీ స్థలం. దీని విస్తీర్ణం 101.06 చదరపు గజాలు లేదా 84.50 చదరపు మీటర్లు. ఇది శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్-డివిజన్, షేర్ మహమ్మద్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలోని షేర్ మహమ్మద్‌పురం రెవెన్యూ గ్రామానికి చెందిన లింగాలపేట గ్రామంలో (లింగాలపేట హ్యామ్లెట్), సర్వే నంబర్ 274 (గ్రామకంఠం)లో భాగమై ఉంది. ఈ ఖాళీ స్థలం కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు-పడమర దిశలో ఉత్తర వైపున 21.9 అడుగులు, తూర్పు-పడమర దిశలో దక్షిణ వైపున 16 అడుగులు (సగటున 18.95 అడుగులు లేదా 5.77 మీటర్లు); ఉత్తర-దక్షిణ దిశలో 48 అడుగులు లేదా 15.18 మీటర్లు. సరిహద్దులు: **తూర్పున పంచాయతీ సి.సి. రోడ్డు, పడమరన షేక్ చాంద్ బీబీ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన పంచాయతీ రోడ్డు, దక్షిణాన కూన గణపతి గారి స్లాబ్ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000092254, శ్రీమతి కర్రి గంగమ్మ - దివంగత శ్రీ కర్రి లక్ష్మణ రావు గారి భార్య మరియు చట్టపరమైన వారసురాలు (రుణగ్రహీత), కర్రి సాయి - దివంగత శ్రీ కర్రి లక్ష్మణ రావు గారి కుమారుడు మరియు చట్టపరమైన వారసుడు (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 9,59,421/- తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయి మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:-** నమోదిత సెటిల్మెంట్ డీడ్ పత్రం నం. 4912/2023, తేదీ 05-10-2023 ప్రకారం, శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, జి.సిగడం మండలం, పాలఖండ్యం గ్రామ పంచాయతీ, జగన్నాథపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం. 171-1లో ఉన్న 64.44 చదరపు గజాలు (లేదా 53.88 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. దీని సరిహద్దులు: **తూర్పున - దొప్ప సింహాద్రి గారి స్లాబ్ ఇల్లు, పడమరన - దొప్ప పైడమ్మ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన - దొప్ప అప్పల నాయుడు గారి ఖాళీ స్థలం, దక్షిణాన - పంచాయతీ సి.సి. రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) (రుణ ఖాతా నం.) 24660001767486, గోక వెంకటరమణ (రుణగ్రహీత), గోక పైడితల్లి (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 నాటికి రూ. 6,91,661/- ఆరు లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయి మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, జి.సిగడం మండలం, చెట్టుపోదిలం గ్రామ పంచాయతీ, చెట్టుపోదిలం రెవెన్యూ గ్రామంలోని గ్రామ కంఠం సర్వే నం. 82లో ఉన్న ఖాళీ స్థలం. దీని కొలతలు: తూర్పు-పడమర దిశలో 20 అడుగులు లేదా 6.1 మీటర్లు, ఉత్తర-దక్షిణ దిశలో 32 అడుగులు లేదా 9.76 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 71.111 చదరపు గజాలు. ...గజాలు లేదా 59.458 చదరపు మీటర్లు. దీని సరిహద్దులు: తూర్పున గోక చిన్న అప్పమ్మ గారి స్లాబ్ ఇల్లు, పడమరన ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరాన సి.సి. రోడ్డు, దక్షిణాన సి.సి. రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000017358, బంకపల్లి పెద్దిరాజు (రుణగ్రహీత), బంకపల్లి సోమేశ్వరరావు (సహ-రుణగ్రహీత), బంకపల్లి ప్రసాద్ (సహ-రుణగ్రహీత), బంకపిల్లి అసిరమ్మ (సహ-రుణగ్రహీత) | 18-ఆగస్టు-25 రూ. 9,83,171/- రూ. తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల నూట డెబ్బై ఒకటి మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తాకట్టుదారు ఈ స్థిరాస్తికి సంపూర్ణ యజమాని మరియు దీనిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. చీపురుపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో 27-01-2023న నమోదైన సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం. 254/2023 ప్రకారం, విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, గొల్లలపాలెం రెవెన్యూ గ్రామం మరియు పంచాయతీ పరిధిలోని సర్వే నం. 77-1లో 221.85 చదరపు గజాల (186.35 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన స్థలం (ఇకపై 'సదరు ఆస్తి'గా పేర్కొనబడుతుంది) తాకట్టు పెట్టబడింది. దీని సరిహద్దులు: తూర్పున బంకాపల్లి సూరప్పడు గారి ఖాళీ స్థలం, పడమరన వండక చిన్నయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరాన దువ్వు రమణ గారి ఖాళీ స్థలం, దక్షిణాన మట్టి రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000039094, చుక్క రాధాకృష్ణ (రుణగ్రహీత), చుక్క లక్ష్మి (సహ-రుణగ్రహీత), చుక్క వెంకటి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 9,92,409/- తొమ్మిది లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1241/2023 ఈ నివాసయోగ్యమైన ఖాళీ స్థలం విజయనగరం జిల్లా, తెర్లాం సబ్ డివిజన్, తెర్లాం మండలం, రంగప్పవలస గ్రామ పంచాయతీ, రంగప్పవలస గ్రామం, ఎస్.సి. వీధిలో ఉన్న గ్రామ కంఠం సర్వే నెం. 38 భాగంలో ఉంది; కొలతలు: తూర్పు-పడమర - 26 అడుగులు లేదా 7.93 మీటర్లు; ఉత్తర-దక్షిణంగా 36 అడుగులు లేదా 10.98 మీటర్ల పొడవున, 104 చదరపు గజాలు లేదా 86.95 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలానికి ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి: తూర్పు: చుక్క సూర్యనారాయణ యొక్క ఖాళీ స్థలం, పడమర: చుక్క నరసింహులు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: నీటి కాలువ మరియు సి.సి. రోడ్డు, దక్షిణం: యజమాని యొక్క ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660001189414, మేక శ్రీను బాబు (రుణగ్రహీత), మేక దుర్గ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 4,81,944/- నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం సబ్-రిజిస్ట్రీ పరిధి, ఉప్పలగుప్తం మండలం, వనపల్లిపాలెం గ్రామ పంచాయతీ, ఉప్పలగుప్తం గ్రామం, R.S. నం. 602/1లో ఉన్న 121 చదరపు గజాల విస్తీర్ణంలో RCC భవనం D.No. 2-117. కొలతలు: తూర్పు-పడమర 47-0 అడుగులు మరియు ఉత్తర-దక్షిణం 23-3 అడుగులు; మొత్తం 409.0 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున - డి. వెంకటేశ్వరరావు భవనం, పడమరన - దోనిపాటి శ్రీనివాసరావు రేకుల షెడ్డు, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - పంచాయతీ చెరువు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000082953, మేక మధుబాబు (రుణగ్రహీత), మేక అనంతలక్ష్మి (సహ-రుణగ్రహీత), మేక సత్యనారాయణ (సహ-రుణగ్రహీత) | 11-ఫిబ్రవరి-26 రూ. 9,90,989/- తొమ్మిది లక్షల తొంభై వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లా, సబ్-రిజిస్ట్రీ, అల్లవరం మండలం, దేవగుప్తం గ్రామ పంచాయతీ ప్రాంతం, దేవగుప్తం రెవెన్యూ గ్రామం, జిరాయితీ మెట్ట భూమి, R.S. నం. 575/1, విస్తీర్ణం 0.05 ఎకరాలు అంటే 242 చదరపు గజాల స్థలం. ప్రస్తుత ఇంటి నం. 5-42, పాత ఇంటి నం. 5-63 (పత్రం మొగల్తూరు SROలో నమోదు చేయబడింది కానీ ఆస్తి అల్లవరం SRO పరిధిలోకి వస్తుంది); అన్ని అనుబంధ హక్కులతో సహా సరిహద్దులు: **తూర్పున - రోడ్డు, పడమరన - ముత్తబత్తుల కృష్ణమూర్తి గారి స్థలం, ఉత్తరాన - క్లైయిమెంట్ (హక్కుదారు) స్థలం, దక్షిణాన - ఉమ్మడి దారి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002394400, బల్ల జగదీష్ కుమార్ (రుణగ్రహీత), బల్ల సతీష్ కుమార్ (సహ-రుణగ్రహీత), బల్ల లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,87,440/- (ఏడు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, అల్లవరం మండలం, దేవగుప్తం గ్రామ పంచాయతీ, దేవగుప్తం గ్రామం, గ్రామకంఠం RS నం. 415-7లో 0.02 1/2 సెంట్ల విస్తీర్ణం (121 చదరపు గజాలకు సమానం) గల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం ఇంటి నం. 3-35; అన్ని అనుబంధ హక్కులతో సహా సరిహద్దులు: **తూర్పున - దారి, పడమరన - కల్వకొలను తారకరామారావు గారి భూమి, ఉత్తరాన - 4 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, దక్షిణాన - బల్ల వీరశేష్ కుమార్ గారి భవనం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) (రుణ ఖాతా నం.) 24660002505734, నంబల వీర వెంకట నాగ పుష్ప రావు (రుణగ్రహీత), నంబల సునీత (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 6,83,018/- ఆరు లక్షల ఎనభై మూడు వేల పద్దెనిమిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి వివరాలు: 0-02 సెంట్ల విస్తీర్ణం అంటే 96.8 చదరపు గజాలు పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు SRO పరిధిలోని మోడి గ్రామ పంచాయతీ, ముత్యాలపల్లి రెవెన్యూ గ్రామం, R.S.No. 160/7లో D.No. 2-44 కలిగి ఉన్న స్థలం మరియు అందులోని RCC భవనం (మొత్తం విస్తీర్ణం 96.8 చదరపు గజాలు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా). సరిహద్దులు: **తూర్పున - కొండేటి సత్యనారాయణ స్థలం 5 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, పడమరన - పులపర్తి తాతాజీ స్థలం, ఉత్తరాన - సిమెంట్ రోడ్డు మరియు నంబల వీర వెంకట నాగ పుష్పారావు స్థలం, దక్షిణాన - పులపర్తి తాతాజీ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 22630000038960; చెట్ల దిలీప్ కుమార్ (రుణగ్రహీత), చెట్ల గ్రాసు (సహ-రుణగ్రహీత), చాట్ల మరియమ్మ (సహ-రుణగ్రహీత). | 11-ఫిబ్రవరి-26 రూ. 7,35,622/- రూ. ఏడు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం SRO పరిధిలోని కొనితివాడ గ్రామ పంచాయతీ, కొంతివాడ గ్రామం, R.S.No. 214లో D.No. 5-11 కలిగి ఉన్న 97 చదరపు గజాల లేదా 42 చదరపు మీటర్ల స్థలం మరియు అందులోని మంగళూరు పెంకుటి ఇల్లు. సరిహద్దులు: **తూర్పున - దారి మరియు కొడమంచిలి పుల్లయ్య స్థలం (29'00"), పడమరన - పంచాయతీ రోడ్డు (25'00"), ఉత్తరాన - కందెల్లి ఆనందరావు స్థలం (33'06"), దక్షిణాన - బాదంపూడి రుత్తమ్మ స్థలం (31'00").**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660000278985, చించిలాపు మోహన్ కుమార్ (రుణగ్రహీత), చించిలాపు సత్యవతి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,24,464/- రూ. ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి వివరాలు: 72.6 చదరపు గజాలు (లేదా 60.70 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని R.C.C. భవనం D.No. 15-3-6/151A మరియు D.No. 15-3-6/B33, R.S.No. 613/2, పాలపర్తి వారి వీధి, నరసాపురం, నరసాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు: **తూర్పున: సజ్జ మారెమ్మ భవనం, పడమరన: మున్సిపల్ సిమెంట్ రోడ్డు, ఉత్తరాన: పొగిరి నారాయణమ్మ భవనం, దక్షిణాన: అల్లాబని సత్యనారాయణ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002118782, కుదుపూడి దుర్గా శ్యామలరావు (రుణగ్రహీత), కుదుపూడి నాగ దుర్గ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 10,36,601/- రూ. పది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల ఒక రూపాయి మాత్రమే) - 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి: D.No. 6-248, R.S.No. 81-21, మొత్తం 241.77 చదరపు గజాల విస్తీర్ణం, అంబాజీపేట సబ్-రిజిస్ట్రీ పరిధి, బందారులంక గ్రామం, అమలాపురం మండలం. సరిహద్దులు: మొత్తం విస్తీర్ణం 241.77 చదరపు గజాలు. అందులో ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో కూడిన స్థలం - **తూర్పున: దొమ్మేటి బుల్లియ్య గారి స్థలం 45-04, పడమరన: పంచాయతీ రోడ్డు 45-04, ఉత్తరాన: దంగేటి సింహాచలం గారి RCC భవనం 48, దక్షిణాన: ముషిని శ్రీరాములు గారి RCC భవనం 48.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000058598, కొల్లాటి కనకరాజు (రుణగ్రహీత), కొల్లాటి కాంచన (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 నాటికి రూ. 10,20,165/- రూ. పది లక్షల ఇరవై వేల నూట అరవై ఐదు రూపాయలు మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అసలు రిజిస్టర్డ్ దాఖలు దస్తావేజు (డాక్యుమెంట్ నం. 4458/2024 - సెటిల్మెంట్ డీడ్) ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామ పంచాయతీ, మొగల్తూరు గ్రామం, మొగల్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని R.S. నం. 381/19లో ఉన్న ఎక.0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం (D.నం. ...). 16-62, దీనిని ఇకపై "సదరు ఆస్తి"గా పేర్కొంటారు మరియు ఇది కింద వ్రాయబడిన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడింది. ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా మొత్తం విస్తీర్ణం 1140 చదరపు అడుగులు. **తూర్పున: రోడ్డు, పడమరన: మోకా పరశురాముడికి చెందిన ఇల్లు మరియు స్థలం, ఉత్తరాన: దస్తావేజుదారుల మిగిలిన స్థలం, దక్షిణాన: రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000057290, ఈడ శ్రీనివాసరావు (రుణగ్రహీత), ఈడ రెబెక్కా (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 నాటికి రూ. 6,74,688/- రూపాయలు ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (అసలు రిజిస్టర్డ్ దాఖలు దస్తావేజు/డాక్యుమెంట్ నం. 4497/2024 ప్రకారం) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం (మలికిపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి), శంకరగుప్తం గ్రామ పంచాయతీ, శంకరగుప్తం గ్రామంలోని R.S. నం. 453/4లో 0-02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని R.C.C భవనం (ఇంటి నం. 4-384 సమీపంలో). (దీనిని ఇకపై "సదరు ఆస్తి"గా పేర్కొంటారు మరియు ఇది కింద వ్రాయబడిన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడింది). అయితే ఈ దస్తావేజు మొగల్తూరులో రిజిస్టర్ చేయబడింది. తూర్పు నుండి పడమరకు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి మొత్తం 510 చదరపు అడుగుల విస్తీర్ణం (అందులోని ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా). **తూర్పున: రోడ్డు, పడమరన: రాపాక శ్రీనుకు చెందిన స్థలం, ఉత్తరాన: తాడి శ్రీనుకు చెందిన ఇల్లు మరియు స్థలం, దక్షిణాన: తాడి రామారావుకు చెందిన ఇల్లు మరియు స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 22660000886212, వీరి హరి (రుణగ్రహీత), వీరి ఆదిలక్ష్మి (సహ-రుణగ్రహీత), వీరి వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 8,08,449/- ఎనిమిది లక్షల ఎనిమిది వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అమలాపురం రూరల్ మండలం, అమలాపురం రెవెన్యూ గ్రామం, కామనగరువు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 907/10లో ఉన్న మొత్తం 0.52 ఎకరాల (తడి మరియు తదుపరి మెట్టగా మార్చబడిన జిరాయితీ భూమిలో, D.No. 4-3 (ఇంటి పన్ను రికార్డుల ప్రకారం D.No. 4-5) కలిగిన RCC మేడ భవనం మరియు 115 చదరపు గజాల స్థలం. దీనికి సంబంధించిన సరిహద్దులు: **తూర్పున దారి పడమరన వీరి సత్యనారాయణ గారి స్థలం మరియు RCC భవనం; ఉత్తరాన సిమెంట్ రోడ్డు; దక్షిణాన వీరి చంద్రరావు గారి కుటుంబానికి చెందిన స్థలం మరియు పెంకుటిల్లు. ఈ ఆస్తి సాధారణ దారి మరియు అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడి ఉంటుంది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660002069654, రాళ్లపల్లి శివ ప్రసాద్ (రుణగ్రహీత), రాళ్లపల్లి గంగరాజు (సహ-రుణగ్రహీత), రాళ్లపల్లి లలితాంబ (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,61,353/- రూ. ఏడు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల యాభై మూడు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా, శ్రీ రాజమహేంద్రవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రెవెన్యూ వార్డు నం. 40లోని సర్వే నం. 363లో 63.77 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులో డోర్ నం. 89-10-11 గల 'పెటల్స్ హౌస్'. కొలతలు మరియు సరిహద్దుల వివరాలు: సరిహద్దుల మధ్య 63.77 చదరపు గజాలు లేదా 53.31 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో డోర్ నం. 89-10-11 గల 'పెటల్స్ హౌస్' అసెస్మెంట్ నం. 1064037856; దీనితో పాటు తలుపులు, ద్వారబంధాలు, సీలింగ్, విద్యుత్ సదుపాయం, సాధారణ దారులు, నీటి వినియోగ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులు కలిగి ఉంటుంది. **తూర్పున: 13.10 అడుగులు - బల్లా రమణయ్యకు చెందిన భవనం, పడమరన: 13.10 అడుగులు - కందివలస అప్పారావుకు చెందిన భవనం, ఉత్తరాన: 41.6 అడుగులు - ఆరే నరసయ్యకు చెందిన భవనం, దక్షిణాన: 41.6 అడుగులు - మున్సిపల్ రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660001736395, వంక వెంకట రమణ (రుణగ్రహీత), వంక కీర్తి ప్రియాంక (సహ-రుణగ్రహీత), | 11-ఫిబ్రవరి-26 రూ. 10,48,214/- రూ. పది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల పద్నాలుగు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డోర్ నం. 6-63 కలిగిన స్థిరాస్తి R.S.No. 41/1, 145.333 చదరపు గజాల విస్తీర్ణం, రావులపాలెం సబ్-రిజిస్ట్రీ పరిధి, దేవరపల్లి గ్రామం, రావులపాలెం మండలం. సరిహద్దులు: మొత్తం 145.333 చదరపు గజాల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు - **తూర్పున: పంచాయతీ రోడ్డు 24.00, పడమరన: దాసరి సత్యనారాయణ గారి స్థలం 24.00, ఉత్తరాన: వంక నాగేశ్వరరావు గారి స్థలం 54.06, దక్షిణాన: వంక వెంకటేశ్వరరావు మరియు రామకృష్ణ గారి స్థలం 54.06.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002672617, నేతల హర్ష కుమార్ (రుణగ్రహీత), సత్యాల అలేఖ్య (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 9,47,094/- రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఏడు వేల తొంభై నాలుగు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి - ఇంటి నం. 1-27, R.S.No. 612-1, 152 చదరపు గజాల విస్తీర్ణం, కొత్తపేట సబ్-రిజిస్ట్రీ పరిధి, అవిడి గ్రామ పంచాయతీ ప్రాంతం, అవిడి గ్రామం, కొత్తపేట మండలం. సరిహద్దులు: మొత్తం 152 చదరపు గజాల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు - **తూర్పున: గిద్ద కుమారి గారి R.C.C భవనం 36, పడమరన: పంచాయతీ రోడ్డు 36, ఉత్తరాన: కొంబత్తుల రామారావు గారి R.C.C భవనం 38, దక్షిణాన: నేతల జ్యోతి గారి R.C.C భవనం 38.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002611554, మహాదేవ శ్రీనివాస రావు (రుణగ్రహీత), మహాదేవ మారమ్మ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,12,615/- ఐదు లక్షల పన్నెండు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గజపతినగరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సర్వే నం. 51/1 భాగం, డోర్ నం. 1-100, అసెస్‌మెంట్ నం. 139, వార్డు నం. 1, బ్లాక్ నం. 1లో ఉన్న ఖాళీ స్థలం మరియు RCC స్లాబ్ భవనం. దీని కొలతలు: తూర్పు-పడమర 13.6 అడుగులు, ఉత్తర-దక్షిణం 41 అడుగులు; మొత్తం విస్తీర్ణం 557.6 చదరపు అడుగులు 61.95 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున కె. గాంధీ ఇల్లు, పడమరన వై. రాము ఇల్లు, ఉత్తరాన 12 అడుగుల CC రోడ్డు, దక్షిణాన ఇతరుల ఖాళీ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 25660000631358, గుంట కిరణ్ (రుణగ్రహీత), గుంట శ్యామలత (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,73,791/- ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గజపతినగరం SRO పరిధిలో నం. 489/2025 గల స్థిరాస్తి; ఇది విజయనగరం జిల్లా, దత్తిరాజేరు మండలం, మారడం గ్రామంలోని సర్వే నం. 64 గ్రామకంఠం, అసెస్‌మెంట్ నం. 23, డోర్ నం. 1-29, SC నం. 000156 వద్ద ఉంది. దీని కొలతలు: తూర్పు-పడమర 13 అడుగులు (3.965 మీటర్లు), ఉత్తర-దక్షిణం 60 అడుగులు (18.30 మీటర్లు); మొత్తం విస్తీర్ణం 86.66 చదరపు గజాలు (72.46 చదరపు మీటర్లు). సరిహద్దులు: **తూర్పున మలవరపు సూర్యనారాయణ ఖాళీ స్థలం, పడమరన ముగడ రామకృష్ణ RCC స్లాబ్ ఇల్లు, ఉత్తరాన గ్రామ పంచాయతీ CC రోడ్డు, దక్షిణాన గ్రామ పంచాయతీ CC రోడ్డు.**

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 26.06.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రపంచ వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేసేసహజ ప్రక్రియల్లో ఎల్‌నినో ఒకటి. ఈ పరిస్థితి వచ్చినప్పుడు ప్రపంచం లోని అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులు సంభవిస్తాయి. రాబోయేకొద్ది వారాల్లో ప్రపంచ వాతావరణాన్ని సమూలంగా మార్చేయగల సూపర్ ఎల్‌నినో ముంచుకొస్తోందని ఐక్యరాజ్య సమితి తీవ్ర స్థాయిలో హెచ్చరించింది. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా వేడెక్కిన భూ మండలం పై ఈ ఎల్‌నినో ప్రభావం మరింత వినాశకరంగా ఉండనుందని వాతావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దశాబ్దాల కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఈసారి సూపర్ ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వాతావరణ మార్పులను తీసుకురావచ్చని ప్రపంచ వాతావరణ సంస్థ స్పష్టంచేసింది. ప్రస్తుతం భారత దేశంలో రుతుపవనాలపైదీని ప్రభావం ఎక్కువగా ఉండేఅవకాశం ఉంది. ఇప్పటికే దేశంలో ఎల్‌నినో పరిస్థితులు ప్రారంభమైనట్లు భారత వాతావరణశాఖ ధృవీకరించింది. ఈ పరిస్థితులు రాబోయే నెలల్లో (నవంబర్, డిసెంబర్) మరింత బలపడే అవకాశం ఉందనిహెచ్చరించింది. పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పుప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటేఎక్కువగా పెరగడం వల్లఏర్పడే వాతావరణ పరిస్థితి వస్తుంది. ఈ ఉష్ణోగ్రతల మార్పు ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ,వర్షపాతం,ఉష్ణోగ్రతలను ప్రభావితం చేస్తుంది. సాధారణంగా ప్రతి 2నుంచి 7ఏ॥కు ఒకసారి ఈ ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడేఅవకాశం ఉంటుందని వాతావరణ నిపుణులు చెప్తున్నారు.ఈఎఫెక్ట్‌వల్ల దేశంలో నైరుతిరుతుపవనాలు సాధారణం కంటే బలహీనంగా ఉంటాయి. దీంతో కొన్నిప్రాంతాల్లో వర్షపాతం తగ్గే సాధారణంకంటే ఎక్కువ వేడి నమోదవుతుంది.వర్షాలు తగ్గితే సాగునీటి కొరతఏర్పడి పంటల దిగుబడిపై ప్రభావం పడవచ్చు.

# ముంచుకొస్తున్న సూపర్ ఎల్‌నినో

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

మధ్య పసిఫిక్ మహాసముద్రంలో కొనసాగుతున్న ఎల్‌నినో ప్రభావం కారణంగా భారతదేశంలో నైరుతి రుతుపవన కాలం ఇప్పటికే తీవ్ర లోటుతో ప్రారంభమైంది. ఈ ప్రభావం ఇప్పట్లో తొలగిపోయేలా కనిపించడం లేదు. ఈ వాతావరణ మార్పులు 2027 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉంది. ఎల్‌నినో ఈ సుదీర్ఘ ప్రభావం మత్స్య పరిశ్రమ, బంగాళాఖాతం, అరేబియా సముద్రాల స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా, తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందనే హెచ్చరికలు జారీ అయ్యాయి. భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కోయిస్) తన తన మొట్ట మొదటి ఎల్‌నినో బులెటిన్‌లో, ఎల్‌నినో 'జూన్ 2026నుండి ఫిబ్రవరి 2027 వరకు' ఆధిపత్యంలో కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఎల్‌నినో సదరన్ ఆసిలేషన్ పరిస్థితులు తటస్థ దశకు తిరిగి రావడానికి 10నుండి 30 శాతం అవకాశం ఉందని ఇన్‌కోయిస్ చెబుతోంది. ఎల్‌నినో వేసవికాలం వరకు కొనసాగడం అనేది, ఆ తర్వాత వచ్చే రుతుపవనాలకు కూడా వర్తిస్తుందని తెలిపింది. సముద్రంలోనూ, వాతావరణ వ్యవస్థలలోనూ పరిస్థితులు అంత త్వరగా మారవని, కచ్చితంగా ఏమీ చెప్పలేనప్పటికీ, 2027 రుతుపవన కాలం కూడా దెబ్బతినే అవకాశాన్ని కొట్టిపారేయలేం అని పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల వల్ల ఇది చాలావరకు సంభవించే అవకాశం ఉందని వెల్లడించింది. జూన్ 2026 నుండి ఫిబ్రవరి 2027 వరకు ఉన్న అంచనా కాలంలో, ఎల్‌నినో ప్రధానమైన తీవ్ర దశగా ఉంటుందని భావిస్తున్నారు. ఎల్‌నినో కొనసాగడంవల్ల ఉత్తర హిందూ మహాసముద్రం అంతటా సముద్ర పరిస్థితులు ప్రభావితం అవుతాయని అంచనా వేసింది. దీని ఫలితంగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం, పైసముద్రపు పొరల్లో ఉష్ణం అధికమవడం, పొరల విభజన బలపడటం, సముద్ర ఉష్ణ తరంగాలు సంభవించే అవకాశం పెరగడం వంటివి జరుగుతాయని స్పష్టం చేసింది. ఈ పరిస్థితులు బంగాళాఖాతం, అరేబియా సముద్రంలోని సముద్ర జీవావరణ వ్యవస్థలు, మత్స్య సంపద, తీరప్రాంత పర్యావరణాలను ప్రభావితం చేయవచ్చని పేర్కొంది. దీని ప్రభావంతో రాబోయే చేపల వేటకాలంలో బంగాళాఖాతంలో అధిక గాలులు, సముద్ర పరిస్థితులు ఏర్పడవచ్చని అంచనా వేస్తోంది. సముద్రం వేడెక్కడం వల్ల కొన్ని తీవ్రమైన వాతావరణ సంఘటనలు సంభవించవచ్చు, అదే సమయంలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో తీరప్రాంతాలు స్థానికకోత, వరదలు, తుఫాను ఉప్పెన ప్రభావాలను



కూడా ఎదుర్కోనే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. అయితే హిందూ మహాసముద్రంలో పాజిటివ్ ఐఓడీ ఏర్పడే అవకాశాలున్నాయి. ఇదే నిజమైతే, పసిఫిక్‌లో ముంచుకొస్తున్న ఈ సూపర్ ఎల్‌నినో సృష్టించబోయే విధ్వంసాన్ని, నష్టాన్ని పాజిటివ్ ఐఓడీ కొంతవరకు అడ్డుకుని, భారతదేశానికి రక్షణ కవచంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంటోంది. పర్యవసానంగా జూలైలో సానుకూల ఐఓడీఏర్పడే అవకాశం ఉందని, ఇది దేశంలోని రుతుపవన వర్షపాతంపై సూపర్ ఎల్‌నినో చూపే ప్రతికూల ప్రభావాలను కొంతవరకు తగ్గించడంలో సహాయపడవచ్చని పేర్కొంది. రాబోయే కాలంలో పసిఫిక్, హిందూ మహాసముద్రాలలో మారబోయే ఈ వాతావరణ పరిస్థితులను నిరంతరం నిశితంగాగమనిస్తూ, ప్రతి నెలా అప్‌డేట్స్ ఇస్తామని భారత వాతావరణ శాఖ దేశ ప్రజలకు, రైతులకు స్పష్టం చేసింది.మరోపక్క దేశవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్న తరుణంలో భారత వ్యవసాయ రంగాన్ని ఎల్‌నినో భయం వణికిస్తోంది. జూన్1నుంచి జూన్26 వరకు దేశవ్యాప్తంగా సాధారణం కంటే 38 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. కేరళలోకి జూన్ 4నప్రవేశించిన నైరుతి రుతు పవనాలు ఆ తర్వాత మందగించి, దేశ మధ్య భాగంలో స్తంభించి పోవడం వల్లే ఈ తీవ్రలోటు ఏర్పడింది. దేశంలో అత్యధికంగా సుమారు 60శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైంది.కొన్ని రాష్ట్రాల్లో, ముఖ్యంగా మహారాష్ట్రలో 76 నుండి 85శాతం వరకూ, గుజరాత్‌లో 84 వరకు తక్కువవర్షపాతం కురిసింది. ఈ విధంగా మారు తున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సుమారు 9నుండి 10రాష్ట్రాలపై ఈ సారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండబోతోందన్న ముందస్తు అంచనాలతో కేంద్రం అప్రమత్తమైంది. వర్షాభావ పరిస్థితులు ఎదురైతే రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు వీలుగా ముందే ప్లాన్ బి (పత్యమ్నాయ ప్రణాళిక)ను సిద్ధం చేస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లోఎల్‌నినో కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్న 9నుండి 10రాష్ట్రాను కేంద్రం గుర్తించింది. వీటిలో తెలంగాణతో పాటు,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, బీహార్ రాష్ట్రాల్లోని దాదాపు 326 జిల్లాల్లో వర్షపాతం తగ్గవచ్చని, పంట నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కేంద్రం ఆయా రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణం అనుకూలించని పక్షంలో రైతులకు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రత్యమ్నాయ మార్గాలను చూసే బాధ్యతను జిల్లా యంత్రాంగాలు, వ్యవసాయ శాఖలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, విస్తరణాధికారులకు అప్పగించింది. ఎల్ నినో సవాల్‌తో కూడిన ఖరీఫ్ సీజన్‌ను విజయవంతంగా అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని భావిస్తోంది. క్షేత్ర స్థాయి నుండి ప్రతీ వారం నివేదికలు, రైతుల నుండి ఫీడ్‌బ్యాక్‌ను సేకరించాలని నిర్ణయించింది. వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లో నీటి పరిరక్షణ, భూమిలో తేమ నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. మల్చింగ్ పద్ధతులు, అంతర పంటల సాగు, స్థానిక వాతావరణ పరిస్థితులకు తట్టుకునే ప్రత్యామ్నాయ పంటల రకాలను ప్రోత్సహించాలని తెలిపింది. ఇదే సమయంలో భారత దేశం పప్పుధాన్యాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు పప్పుధాన్యాల స్వయం సమృద్ధి మిషన్ కింద కేంద్రం కసరత్తు చేస్తోంది. ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో దేశీయంగా పత్తి, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా కంది, మినుము, పెసర పంటల సాగును విస్తరింప చేయాలని, పంటల మార్పిడి పద్ధతులను పెంచడతో పాటు, రైతులకు నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక సహాయం అందించాలని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. ఇక వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ ఎరువుల కొరత రాకుండా కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. అయితే రుతుపవనాల గమనాన్ని బట్టి స్థానికంగా ఎక్కడైనా కొరత ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడికి ముందే ఎరువుల స్టాక్‌ను చేర్చే ఏర్పాట్లు చేస్తోంది. అంతేకాకుండా దేశంలోని జలాశయాల నీటి మట్టాలు, మార్కెట్ ధరలపై కూడా నిరంతర నిఘా ఉంచింది. వాతావరణ ముప్పులను ముందే అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం ద్వారా ఖరీఫ్ పంటను, రైతుల ఆదాయాన్ని కాపాడవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. ●

ఉత్తర ప్రదేశ్

# రామా! ఇంత స్కామా?

**ఎ.వి.వి ప్రసాద్**

రామ రామా! సాక్షాత్తు అయోధ్య రాముడు కొలువైన పవిత్ర ఆలయంలోనే ఇంత పెద్ద కుంభకోణమా? దేశ ప్రజలందరిని నివ్వెరపరుస్తున్న ప్రశ్న ఇది. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్ర పరిధి నుంచి పక్కకు జారుతున్నాయనే అనుమానం అందరిలో పెరుగుతోంది. ఏవోచిన్న ఆలయాల్లో కొందరు ఏవో చిల్లర పనులు చేశారంటేనే ఎంతో ఆగ్రహం కలుగుతుంది. కానీ అనంతపద్మనాభుడు, శబరిమల, ఇంద్రకీలాద్రి, తిరుమల, సింహాచలం వంటి అతిపెద్ద పుణ్య క్షేత్రాలలో సైతం అవినీతి కార్యకలాపాలేనా? అందుకు కారణమైన దోషులను ఏ 'దేవుడు' రక్షిస్తున్నాడు? విచారణలు ఎందుకు తేలడం లేదు? కల్తీ నెయ్యి కుంభకోణం నుంచి తిరుమల ఇంకా బయటపడక ముందే అయోధ్యలోకోట్లాది రూపాయల విరాళాల కుంభకోణం ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. కొన్ని శతాబ్దాల కల రెండు సంవత్సరాల క్రితం సాకారమై బాలరాముడు అయోధ్య లో కొలువుదీరినప్పుడు ప్రపంచంలోని ఆధ్యాత్మిక వాదులందరి హృదయాలు ఎంతోపులకించాయి. అప్పటినుంచి అయోధ్యకు భక్తుల ప్రవాహం పోటెత్తింది. వారి నుంచి ఆలయానికి లభించే విరాళాలు కూడా అదే స్థాయిలో వెల్లువెత్తాయి. వెండి, బంగారు ఇటుకలు, వజ్రాల హారాల వంటి అతి విలువైన కానుకలు అధిక సంఖ్యలో సమకూరాయి.నగదు విరాళాలకు ఇక లెక్కేలేదు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ కార్యకలాపాలన్నీ సాగుతున్నాయి. రూపాయి నుంచి కోట్ల వరకు ఆదాయంవచ్చినా, ఖర్చు జరిగినా ట్రస్టు నిర్వాహకులదే బాధ్యత. అయితే నిధుల దుర్వినియోగంపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా ట్రస్టు నుంచి ఇప్పటిదాకా సరైన వివరణే రాకపోవడం ఆశ్చర్యకరం. ఈనెల మొదటి వారంలో సమాజ్‌వాదీపార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ చేసిన ఆరోపణలతో కదిలిన డొంక ఇప్పుడు పలువురు కీలక వ్యక్తుల మెడకు చుట్టుకొనేట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యవహారాన్ని ఒక సవాలుగా స్వీకరించి దోషులను పట్టుకొనేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. ఆ బృందం రెండు వారాల వ్యవధిలోనే ప్రాథమిక నివేదిక సమర్పించింది. దాని ప్రకారం 17 మంది నిందితులను గుర్తించి వారిలో 8 మందిని ఇప్పటి దాకా అరెస్టు చేశారు. అయితే అరెస్టయినవారందరు చిన్న 'సేవాదార్లు' మాత్రమే. అసలు 'ఇంటి దొంగలు' వేరేఉండవచ్చు. వారు సిట్ నిఘా నేత్రంలోకి వచ్చారో లేదో ఇంకా తెలియవలసి ఉంది. వందల కోట్లు చేతులు మారినట్లుగా ఆరోపణలున్న ఈ కుంభకోణంలో చాలామంది



అయోధ్య ఆలయం

కీలక వ్యక్తులే ఉన్నారని విపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలను కూడా కొట్టివేయడానికి లేదు. ట్రస్టు అధిపతిగా ఉన్న చంపత్ రాయ్‌కి చాలా సన్నిహితుడైన టిన్నూ యాదవ్ ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా చెబుతున్నారు. రామాలయంలోని విరాళాల లెక్కింపు గదిలో మొదలైన చేతివాటం బ్యాంకు అకౌంట్‌లలోని డబ్బు మాయం చేసే దాకా వెళ్లిందంటే దాని వెనుక కేవలం కొందరు చిరు ఉద్యోగులే ఉన్నారనుకోలేం. సిసిటీవీ కెమెరాలకు కూడా చిక్కకుండా కథ నడిపించారంటే అది చిన్న ఉద్యోగులు చేసిన పనికాదనే అనిపిస్తుంది. ఇదంతా ఒకటి రెండు రోజుల్లో జరిగింది కూడా కాదు. 2024లో బాలరాముని దర్శనాలు ఆరంభమైనప్పటి నుంచి ఈ రాకెట్ నడుస్తోందని సిట్ చెబుతోంది. టిన్నూ యాదవ్‌తో పాటు సుభాష్ శ్రీవాస్తవ, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, అవినాశ్ శుక్లా, మనీష్ యాదవ్, కరుణేశ్ పాండేలను వివిధ నేరాల కింద అరెస్టు చేశారు. ఆలయ అంతర్భాగంలోని ఆభరణాల పెట్టెలు చాలావరకు ఇప్పటికే ఖాళీ అయ్యాయిట.కోట్లాది రూపాయల విరాళాలకు రసీదులే లేవు. రోజుకు సగటున పదిలక్షల రూపాయల విరాళాలువస్తుండగా అధికశాతం లెక్కల్లోకే రావడం లేదట. రెండేళ్ల క్రితం నిరుద్యోగులుగా చేరిన కొందరు ఇప్పుడు మిలియనీర్లయ్యారట.ఇవన్నీ సిట్ దర్యాప్తులో తేలిన అంశాలు. ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా దేశవిదేశాల నుంచి వెండి బంగారం కానుకలు వస్తూనే ఉన్నాయనీ, అవి ఎవరి ఇంటిలో గోడలుగా మారుతున్నాయోఇంకా తేలవలసి ఉందనీ సిట్ అధికారులేఅంటున్నారు. తవ్వేకొద్దీ ఎన్నోఅక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎంతో భక్తి విశ్వాసాలతో కొన్ని లక్షల మంది రోజూ సందర్శించే క్షేత్రం వారిలో తగినంత విశ్వసనీయతను కలిగించలేకపోతోందంటే పాలక వర్గాన్ని ఏమనాలి! దాదాపు రూ.200 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలుస్తుండగా, ఇప్పటిదాకా రికవరీ 78 లక్షలే అయిందట. నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చినప్పటి నుంచి ఎక్కువగా విమర్శల పాలైన వ్యక్తి ట్రస్టు చీఫ్ అయిన చంపత్ రాయ్. ఆయనకు చాలా సన్నిహితుడైన ట్రస్టు సభ్యుడు అనిల్ మిశ్రా. సిట్ ఎఫ్ఐఆర్ దాఖలు చేయగానే శుక్ర వారం వారిద్దరూ రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. వారి రాజీనామాలతో సమస్యకు పరిష్కారం దొరికినట్లు కాదు.మాయమైన సొమ్ముకు కొందరు సిబ్బంది బాధ్యులయినట్లుగానే, అసలు లెక్కల్లోకి రాని కొన్ని కోట్ల నగదు, కానుకల వివరాలు ట్రస్టు చీఫ్ నుంచే తెలియవలసిఉంది. యోగి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడంపైనే విచారణ తీరు ఆధారపడి ఉంటుంది. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలకు యుపి సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి అయోధ్య చాలా ప్రతిష్ఠాత్మక విషయం గనుక స్కాం దోషులను ప్రభుత్వం బోను ఎక్కించగలదనే అనుకోవాలి. మరి కొన్ని రోజుల్లో సిట్ సమర్పించే తుది నివేదికలో ఇంకెందరి జాతకాలు బయటపడతాయో, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటుందో చూడాలి. ఆలయాలు భక్తుల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ట్రస్టు బోర్డులు వ్యవహరిస్తేనే వాటి పవిత్రత కలకాలం నిలిచి ఉంటుందని గ్రహించాలి. ●

బ్రిటన్

# బ్రిటన్ గద్దెపైనే 'ఆండీ' ఫోకస్

**గన్ని మోహన్**

ఒకప్పుడు తన ఆధిపత్యంతో అమెరికాకు పోటీగా ప్రపంచ దేశాలను ఏలిన దేశం. రాజరిక వ్యవస్థ ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలు కుప్పకూలిపోతున్నాయి. ఐరోపా కూటమి నుంచి వైదొలిగినప్పటి నుంచి ఆ దేశానికి అన్నీ సమస్యలే. ఆర్థిక సంక్షోభం, ప్రజల్లో పెల్లుబుకుతున్న నిరసన, జీవన వ్యయ సంక్షోభం వంటి సమస్యలు ఆదేశాన్ని పట్టిపీడిస్తున్నాయి.ఒకప్పుడు దేశాలను తమ చెప్పుచేతుల్లో ఉంచుకుని ఆ దేశంపై పూర్తి పెత్తనం సాగించిన బ్రిటన్ ఇప్పుడు రాజకీయ, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఒక్క పదేళ్లకాలంలోనే ఆరుగురు ప్రధానులు రాజీనామాలు చేయాల్సి వచ్చింది. ఎన్నికల్లో గెలిచిన లేబర్ పార్టీ ప్రధాని కీర్ స్టార్మర్‌కు సైతం ఈ గండం తప్పలేదు. ఈయూ నుంచి విడిపోవాలన్న బలమైన కోరిక వెలువడినప్పటి నుంచి బ్రిటన్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తిందనే చెప్పాలి. సంక్షేమ పథకాల్లో సంస్కరణలు, ఆర్థికవిధానాలపై లేబర్ పార్టీలో కూడా అంతర్గత విభేదాలు పొడసూపాయి. అమెరికా రాయబారి నియామకం కూడా విమర్శ లపాలైంది. పీటర్ మండెల్సన్‌ను నియమించడం పై కీర్‌స్టార్మర్‌పై పాలకపక్షఎంపిలే మండిపడ్డారు. దీనికితోడు స్థానిక ఎన్నికల్లో లేబర్‌పార్టీ ఘోరంగా పరాజయం పాలవడం కూడా స్టార్మర్ ప్రతిష్ఠను దెబ్బతీసింది. దేశంలో అంతర్గతంగా నిర్వహించిన సర్వేల్లో కూడా కీర్‌స్టార్మర్‌పై ప్రజల్లో అసంతృప్తి ఎగిసిపడుతున్నట్లు తేలింది.ప్రస్తుత ప్రధానికి 100మంది కిపైగా ఎంపిల మద్దతు లేకపోవడంతో ఆయన పదవి నుంచి తప్పుకున్నారు.నిజానికి 2016లో బ్రెగ్జిట్‌పై రిఫరెండమ్ జరిగిన తర్వాత నుంచి రాజకీయ అస్థిరత ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. ఐరోపాలో కొనసాగాలని పట్టుబట్టిన కన్సర్వేటివ్‌ప్రధాని డేవిడ్ కామెరూన్ నుంచి ఈ రాజీనామాలు ప్రారంభం అయ్యాయి.ఆ తర్వాత థెరిస్సామే ఆమె తర్వాత బోరిస్ జాన్సన్ ప్రధానిగా వచ్చారు.కరోనా లాక్ డౌన్‌లో రూల్స్ అతిక్రమించి పార్టీలు నిర్వహించారన్న వివాదంతో ఆయన దిగిపోవాల్సి వచ్చింది. తదనంతరం లిజ్ ట్రస్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినా పన్నుకోతల ప్రణాళిక కల కలం రేపింది. బాండ్లపై ఒత్తిడిపెరిగి పౌండ్ విలువలు క్షీణించడంతో 50 రోజుల్లోనే రాజీనామా చేసారు. తర్వాత వచ్చిన రిషిసునక్ కూడా అధిక ద్రవ్యోల్బణం, జీవన వ్యయసంక్షోభం,వలసల కట్టడి వంటివి ఆయన్ను సతమతం చేసాయి. దీనికి తోడు ఉక్రెయిన్ యుద్ధభారం కూడా పడింది. 2024 ఎన్నికల్లో ఆయన లేబర్ పార్టీ అధినేత కీర్‌స్టార్మర్‌కు అధికారం అప్పగించాల్సి వచ్చింది.



ఆండీ ముర్రే బర్న్‌హామ్

వీటన్నింటి నేపథ్యంలో బ్రిటన్ కొత్తప్రధానిగా ఆండీ ముర్రే బర్న్‌హామ్ అనే నాయకుడిపేరు ప్రబలంగా ప్రచారంలోకి వచ్చింది. ప్రత్యేక ఎన్నికల్లో విజయం సాధించిన బర్న్‌హామ్ లేబర్‌పార్టీలో బలమైన నేతగా ఎదిగి పార్టీనాయకత్వాన్ని సైతం సవాల్‌చేసే సత్తాఉన్న నేతగా పేరు సాధించారు. రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న ఆండీబర్న్‌హామ్ చాలా కాలంతర్వాత యుకె ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. మేకర్‌ఫీల్డ్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన ఆండీ బ్రిటన్‌ప్రధాని అయ్యేందుకు తన బాటలు వేసుకున్నారు. బ్రిటన్‌లో లేబర్‌పార్టీ నేతగా కీర్ స్టార్మర్‌కు గట్టిపోటీ ఇచ్చే నాయకుడిగా భావిస్తున్నారు. అందుకు తగినట్లుగానే ఇటీవలికాలంలో నాపై ప్రజలు నమ్మకం ఉంచితే రాజకీయాలను మొత్తం మార్చేస్తా అంటూ తన ప్రధాని కాంక్షను కూడా బయటపెట్టే సంకేతాలు ఇస్తూ వ్యాఖ్యలు చేసారు. వాయవ్య ఇంగ్లండ్‌లోని మెర్సీ సైడ్‌లో ఆండి ముర్రే బర్న్‌హామ్ జన్మించారు. 2001 నుంచి 2017వరకూ ఆయన ఎంపీగా కూడా కొనసాగారు. రాజకీయాలపై ఆసక్తితో లేబర్‌పార్టీనే ఎంచుకున్న ఆండీ మాజీ ప్రధాని గార్డన్ బ్రౌన్ కేబినెట్‌లో ఆర్థిక, సాంస్కృతిక, ఆరోగ్య శాఖలు పర్యవేక్షించారు. 2015, 2017లో కూడా పార్టీ పగ్గాలకోసం ఎత్తులు వేసినా చిత్తయ్యారు.అయితే పార్టీ అధినాయకత్వాన్ని సైతం సవాల్ చేసే సామర్థ్యం ఆండీకి ఉందని లేబర్ పార్టీలో అధికశాతం మద్దతును మాత్రం కూడ గట్టుకోగలిగారు. లేబర్‌పార్టీలో సుమారు 300 మందికిపైగా ఎంపిల మద్దతు ఆయనే ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. లాక్‌డౌన్‌లో ఉత్తర ఇంగ్లండ్‌కు ఆర్థికసాయం అందించడంలో కన్సర్వేటివ్‌ప్రభుత్వం విఫలం అయిందంటూ అప్పటి ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడిన ఆండీ బోరిస్ సర్కారును దించేవరకూ పోరాటం చేసారు. దీనికితోడు ఆయనకు సోషల్‌మీడియాలో పెద్దఎత్తున మద్దతు లభించింది.ఆండీ మద్దతు దారులు ఆయన్ను కింగ్ ఆఫ్‌ది నార్త్ అని కూడా పిలుచుకుంటారు. మాంచెస్టర్ మేయర్‌గా ప్రజారవాణాను మెరుగుపరచడం, ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించే విధంగా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికలు అమలు చేసారు.అందుబాటు ధరల్లోనే ఇళ్లనిర్మాణాలు ముఖ్యంగా ఆయనకు పేరుతెచ్చిపెట్టాయి. అదే పాపులారిటీ ఆండీని మళ్లీ పార్లమెంటులోకి అడుగు పెట్టేలా చేసింది. తాను ప్రధానిగా వస్తే ఆదాయపు పన్నును పెంచబోనని, జాతీయ బీమాలేదా వాట్‌ను విధించబోమని ఇప్పటినుంచే చెప్పుకొస్తున్నారు.పబ్‌లకు బిజినెస్ రేట్లను కూడా కొంతమేర కుదించేందుకు ప్రయత్నిస్తామన్నారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులను మేయర్ల పరిధిలోనే ఉండాలని చెపుతూ వచ్చారు. ఎన్నికల సంస్కరణలకోసం తాను ఒక జాతీయ కమిషన్ ఏర్పాటు చేస్తానని కూడా మాటిచ్చారు. అంతేకాకుండా లేబర్ పార్టీ మేనిఫెస్టో అంశాలు అమలుకే కట్టుబడి ఉంటామని ప్రజల్లో మరింతగా ఎదురైన అసంతృప్తిని అధిగమించేవిధంగానే తన పాలన మార్కు రాజకీయం ఉంటుందని చెపుతూ వస్తున్నారు. కేవలం కన్సర్వేటివ్‌లకే పరిమితం కాకుండా లేబర్‌పార్టీలో కూడా ఎదురవుతున్న అంతర్గత సంక్షోభం వల్ల తరచూ మారుతున్న ప్రధానులతో బ్రిటన ప్రతిష్ట ప్రపంచ దేశాల్లో మసకబారుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# డ్రగ్స్‌రహిత సమాజ స్థాపన సాధ్యమేనా?

**నేదునూరి కనకయ్య**

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించింది. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచిన యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తిసామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత వినాశనకరంగ మారింది. ఆశలు ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయం. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది. చిన్నపట్టణాల నుంచి మెట్రోపాలిటన్ నగరాలకు డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు అరవై కాయలుగా కొనసాగుతుంది. స్కూల్ కాలేజీ యూనివర్సిటీలు డ్రగ్స్ విక్రయ కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం మాఫియా యువతను నిర్వీర్యం చేస్తూ లక్షల కోట్ల చీకటి వ్యాపారం చేస్తున్నాయి. యువత మత్తుకు ఆకర్షితులై మత్తు నుండి బయట పడలేక తమ జీవితాలను బలిచేసుకుంటున్నారు. కొంతమంది ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 269 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలకు బానిస అయ్యారని నివేదికలు వెల్లడించాయి. వీరే కాకుండా ఎప్పుడైన ఒకసారి వినియోగించేవారు 5.5 శాతం మంది ఉన్నారు. దేశంలో మద్యం వినియోగించే వారు16 కోట్ల మంది గంజాయి 3.1 కోట్లు హీరోయిన్ 2.8 కోట్లు కొకైన్ ఇతర మత్తుపదార్థాలు 1.18 కోట్ల మంది వాడుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచవ్యాప్తంగా 2004లో 21 శాతం వాడుతుంటే నేడు 29.5 శాతం పెరిగిందని యుఎన్‌ఓడిసి విడుదల చేసిన నివేదిక తెలిపింది. ఈ నివేదిక ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ప్రపంచవ్యాప్తంగా అర మిలియను మంది 2019లో మరణిస్తే ఇండియాలో జరిగిన ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవేనని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ఉపయోగించే వారు 0.71 శాతం ఉంటే ప్రపంచ సగటు కంటే ఎక్కువగా మన దేశంలో 2.65శాతం ఈ ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నారని నివేదిక పేర్కొంది. 1985లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ప్రకారం మాదకద్రవ్యాలు కలిగి ఉండటం సరఫరా ఉత్పత్తి చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈరోజు మనదేశంలో విచ్చల విడిగా డ్రగ్స్ దొరుకుతూనే ఉన్నాయి. వాడకం పెరుగుతుంది. ఇంతటి ప్రమాదకరమైన సమస్య రోజురోజుకు తీవ్రమవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీని కోసం తక్షణ పరిష్కారంకోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం డ్రగ్స్ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలు ఒక రోజు కాకుండా నిరంతరం జరగాలి. వీటివల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి.ఈ సమస్య పరిష్కరించడానికి సమర్థవంతమైన పాలన చట్టబద్ధమైన విధానాలను రూపొందించాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థలు మహిళా సంఘాలు పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు కార్యక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక సమాచారాన్ని పంచుకోవాలి. మాదకద్రవ్యాలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు విద్యావేత్తలు సమిష్టిగా కృషి చేయాలి. ఒక్కరోజు మాత్రమే దీని గురించి ఆలోచించి మర్చిపోకూడదు. అక్రమ రవాణా ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్యన సహకారం అవసరం. వ్యక్తులు కుటుంబాలు సమాజాలపై మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన చైతన్యం కలిగించాలి. నివారణ చికిత్స పునరావాస కార్యక్రమాలను ప్రోత్సహించాలి. మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ సంపూర్ణ భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజం ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి.వర్క్‌షాపులు సదస్సులు చర్చలు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా



ప్రచారం చేసే వ్యక్తులనుసంస్థలను అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాలి. పాఠశాలలు కళాశాలలో డ్రగ్స్ ప్రభావాలుగురించి సదస్సులు నిర్వహించాలి. నైతిక విద్యను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విద్య బోధన పాఠ్య ప్రణాళికలు అమలు చేయాలి. కాశ్మీర్ ప్రాంతంలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిసలుగా మారిపోతున్నారు. జమ్ము కాశ్మీర్లో దాదాపు10లక్షల జనాభా వుంటే 8శాతం ప్రజలు గంజాయి ఓపియాయిడ్లు వంటి మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డారు. ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో వెల్లడించారు. రేహబి లేషన్‌కొరకు వచ్చే రోగులసంఖ్య ఓ10ఏళ్లకుముందు రోజుకు 10,12 డ్రగ్స్ అడ్డిక్షన్ కేసులు వచ్చేవి ఇప్పుడు150 200 కేసులు వస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం అని సైక్రటిస్ట్ డాక్టర్ ప్రొఫెసర్ యాసిర్ రాధార్ ప్రకటించారు. దేశంలో చాలా చోట్ల డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం విస్తరించి వుంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 157 దేశాల్లో గంజాయి సాగు అవుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది. ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ పోర్టులు, ప్రైవేట్ పోర్టులు ద్వారా ఎక్కవ సప్లయ్ అవుతుంది. కృష్ణా పట్నం పోర్టు శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న పేద దేశాలలో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల డాగ్స్ వ్యాపారం విస్తరిస్తుంది. 2030 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం 11 పెరిగిపోతుందని ఐరాస నివేదిక పేర్కొంది. ఆకలి దారిద్రం, పేదరికం, నిరుద్యోగం, వైద్యం అందకపోవడంలాంటి అనేక సమస్యలతో సతమవుతున్న ప్రజలను కార్పొరేట్ సంస్థలు మాదకద్రవ్యాల వ్యాపారంతో దేశాన్ని దోచుకోవడంతో పాటు యువతను నిర్వీర్యం చేస్తున్నారు.మత్తుకు బానిస లైన యువత డాగ్స్‌ను పొందడం కోసం అనేక ఘాతుకాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. యువత హింసకు దోపిడీకి పాలుపడుతున్నారు. హింస పెరిగిపోతుంది. కార్పొరేట్ సంస్థల ప్రభుత్వాలు అండగా నిలవడం కరోన మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలోను కార్పొరేట్ల దందాను ప్రభుత్వాలు అరికట్టలేకపోయాయి. ఉచిత వాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవర్తించి కాసులు దండుకునేందుకు దారులు వేసింది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం యువతను శారీరకంగా మానసికంగా కుంగతీస్తుంది. తీవ్రమైన భావోద్వేగాలకు గురి చేస్తుంది. యువశక్తే దేశ శక్తి అంటున్న ప్రభుత్వాలు యువ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే బలహీన పరిచే మత్తు పదార్థాల మాదక ద్రవ్యాలవైపు పయనిస్తున్న యువతను కట్టడి చేయలేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి ప్రతీక డ్రగ్స్ వినియోగం వల్ల దేశాభివృద్ధికి వెన్నెముకగా వుండ వలసిన యువత నిర్వీర్యం అవుతుంది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగంవల్ల కలిగే భౌతిక మానసిక సామాజిక ఆర్థిక నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి.నషా ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా 272 జిల్లాలో 13000 మంది వాలంటర్లను పెట్టి డ్రగ్స్ అరికట్టాలన్న కార్యాచరణ అమలుకు నోచుకోలేదు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం పబ్బులు, క్లబ్బులు సినీ పరిశ్రమలో పాఠశాల, కళాశాల, స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు కఠిన శిక్షలు అమలు చెయ్యాలి.ఐటి పరిశ్రమలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వ్యాపారాన్ని అరికట్టాలి. డ్రగ్స్ అడిక్ట్‌గా మారిన యువతకు సమగ్ర వైద్య ఆరోగ్య పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కలిగించాలి.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడటానికి విధ్య నివారణ చికిత్స చట్టాల అమలుతో కూడిన ఏకీకృత విధానం అమలు చెయ్యాలి. ●

# ఏనుగుల దాడిలో రైతు దుర్మరణం బాధాకరం: డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా, పాకాల మండలం, పల్ల గుట్టపల్లి గ్రామానికి చెందిన రైతు బి.తిమ్మారెడ్డి (65) ఏనుగుల దాడిలో దుర్మరణం పాలైన విషయం తెలుసుకొని పవన్ కళ్యాణ్ చింతించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అటవీశాఖ అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఏనుగుల సంచారం, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. తిమ్మారెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అటవీశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం ఆ కుటుంబాన్ని పరామర్శించి తక్షణం పరిహారం అందించాలని ఆదేశించారు.

### కె.భాగ్యరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలి

ప్రముఖ దర్శకులు, నటులు, రచయిత కె.భాగ్యరాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. భాగ్యరాజ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని పేర్కొన్నారు.

### జగన్ సంతాపం

ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ మృతి పట్ల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రిజగన్ సంతాపం వ్యక్తం చేశారు. జగన్ తన సంతాప సందేశంలో రచయితగా, సహాయనటుడిగా సినీ జీవితం ప్రారంభించిన భాగ్యరాజ్ తనఅసాధారణ ప్రతిభతో తమిళ సినిమా పరిశ్రమలో దర్శకుడిగా, హీరోగా ప్రత్యేకగుర్తింపు సంపాదించుకున్నారు. భారతీయ సినిమా రంగంపై ఆయన చెరగని ముద్రవేశారు అని పేర్కొన్నారు. భాగ్యరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సినీ పరిశ్రమకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని తన సందేశంలో పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజనం వండుతున్న అక్కచెల్లెమ్మల జీవితాలతో సిఎం చెలగాటం

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి



**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85వేల అక్క చెల్లెమ్మల జీవితాలతో సీఎం చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి ఆరోపించారు. 'ఎక్స్' వేదికగా ఆయన సీఎంపై ఆరోపణలుచేసారు. దాదాపు 20ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో తనపార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రంరోడ్డున పడేసేకుట్ర చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయి పెట్టారన్నారు.గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని రూ.3వేల వరకూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పెంచితే, ఈ ఎన్నికలకు ముందు ఇంకా మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వీరిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారన్నారు. మధ్యాహ్నభోజన కార్మికుల తరఫున పోరాడుతామని పేర్కొన్నారు.

# తెలుగు,సంస్కృత చైర్మన్ విల్సన్‌తో జాతీయ సంస్కృత వర్సిటీ విసి భేటీ


**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు. సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి.విల్సన్ శరత్ చంద్రతో తిరుపతి జాతీయ సంస్కృత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణ మూర్తి వడ్డేశ్వరం లోని అకాడమీ కార్యాలయంలో భేటీ అయ్యారు. పలు అంశాలు చర్చించారు.ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తు లో ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృత అభివృద్ధి కి చేయాల్సిన కృషి గురించి చర్చించారు. ఆగస్టు నెలలో జరిపే సంస్కృత వికాస వారోత్సవాల్లో సభలుజరిపి సంస్కృత వ్యాప్తి కోసం చెయ్యాల్సిన కృషి గురించి మాట్లాడుతూ సంస్కృతం జీవ భాష అని దానిని అన్ని వర్గాలలోకి తీసుకెళ్లాల్సిన అవసరం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా విల్సన్ అలియాస్ శరత్ చంద్ర మాట్లాడుతూ దేశ సమగ్రతకు జాతీయ భావాన్ని పెంపొందించడానికి సంస్కృతం ఉపయోగ పడుతుంది అన్నారు. అన్ని సామాజిక వర్గాల్లోకి సంస్కృత భాషా వ్యాప్తి చెందడానికి తగిన రీతిలో కార్యాచరణ రూపొందిస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో సంస్కృత భాషా వ్యాప్తి కి ఉపకరించేలా పుస్తకాలు ప్రచురిస్తాము అన్నారు. ఇప్పటికే పటిత సంస్కృతం పేరుతో పుస్తకాలు ముద్రించి జన బాహుళ్యం లోకి తీసుకెళ్తున్నాం అన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో సంస్కృత శిక్షణ కార్యక్రమాలు చేపడతాం అన్నారు.ఆర్. ఎస్. ఎస్ ప్రచారక్ సంస్కృతభాషోపాధ్యాయులు నరసింహాచార్ మాట్లాడుతూ అందరికీ సంస్కృతం.. అందరిలోకి సంస్కృతం పేరుతో ప్రచారం నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ లోని సంస్కృత అకాడమీ ఉపకరించేలా కార్యాచరణ చేపట్టాలి అని కోరారు. వీసీ వెంట ప్రొఫెసర్ పి టీజీ రంగాచార్యులు, శతావధాని శ్యామలానంద ప్రసాద్, ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్, డాక్టర్ సంస్కృత అధ్యాపకులు నరసింహాచార్, సంస్కృత పీఠం అధ్యాపకులు డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో అలజడికి వైసిపి కుట్ర: మంత్రి నాదెండ్ల



**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇటీవల తమ పర్యటనలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి ఆ పార్టీ నాయకుడు జగన్ రెడ్డికి అమరావతిపై ఎంత కక్ష ఉందో అర్థమవుతోందని తెలుస్తోందన్నారు. రైతులపై దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతిపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని, జగన్ రెడ్డి పాలన ఈ ప్రాంతంలో విధ్వంసంతో ప్రారం భమైందని విమర్శించారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ రాష్ట్రానికి మూ డు రాజధానులు అంటూ భూములు త్యాగం చేసిన రైతులను రోడ్డు మీదకు తెచ్చింది వైసీపీ ప్రభుత్వం. అమరావతి ప్రాంతంలో రైతులు నిరసనలు తెలుపు తుంటే అప్రజాస్వామికంగా వ్యవహరించింది. మహిళా రైతులను తీవ్రంగా అవమానించారు. జగన్ మొప్పు కోసం కొందరు నాయకులు ఈ ప్రాంతాన్ని శ్మశానంతో పోల్చారు. మూడు రాజధానుల విధానాన్ని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వా మ్యబద్ధంగా తిరస్కరించారు. అయినా జగన్ మావిగాన్ అనే విచిత్రమైన రాజధాని గురించి మాట్లాడుతూ మళ్లీ ప్రజలను నవ్వుకుంటున్నారు. వైసీపీ వెళ్లి పాలనలో అమరావతిలో చిన్నపాటి నిర్మాణం కూడా జరగలేదు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రానికి బలమైన రాజధాని అమరావతి ఉండాలనే ఉద్దేశంతో ఎన్నికల ముందే స్పష్టంగా చెప్పారని అన్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదన్నారు.ప్రజలు కోరుకున్న రాజధాని అమరావతి అన్నారు.కూటమి ప్రభుత్వం ఈ నగరాన్ని అద్భుతంగా నిర్మిస్తుందన్నారు.

## రోడ్డుపై రైలింగ్‌కు ఢీకొన్న కారు: ఒకరు మృతి



**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** నెల్లూరులో జరుగుతున్న రొట్టెల పండుగను దర్శించుకునేందుకు అనంతపురం నుండి పసుపుల కరుణసాయి, పసుపుల హరినాథ్, రఘునాథ్, నిఖిల్‌లు బయలుదేరి మార్గ మధ్యంలో పెంచలకోన వెళ్లి అక్కడ స్వామి వారిని దర్శించుకుని అక్కడి నుండి రొట్టెల పండుగకు వెళ్లాలని శుక్రవారం రాత్రి బయలుదేరారని, శనివారం తెల్లవారు జామున ఒంటిగంట సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించ బోయి రోడ్డుప్రక్కన ఉన్న రైలింగ్ గుద్దుకోగా ముందు సీటులో కూర్చున్న పసుపుల కరుణసాయికి బలమైన గాయం తగిలి మరణం చాడు. హరినాథ్‌కు చేయి ఫ్రాక్చర్ అయిందని , మిగిలిన ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు.

# తిరుమలలో అనూహ్యంగా భక్తుల రద్దీ

## సర్వదర్శనానికి 28గంటలుపైమాటే

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా వేసవిసెలవులు ముగిసి విద్యాసంస్థలు తెరచుకున్నా ఆపదమొక్కులవాడి మొక్కులు తీర్చుకునేందుకు భారీగా భక్తులు తిరుమలకు రావడంతో కొండంత కష్టాలు చవిచూస్తున్నారు. వారాంతం ఆపై వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో శనివారం ఉదయం 5గంటలకే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లు నిండిపోయి నారాయణగిరి షెడ్లులో కిటకిటలాడుతూ ఏకంగా ఐదుకిలోమీటర్లు గోగర్భమ్ డ్యామ్ వరకు వెలుపల భక్తుల లైన్లు ఉన్నాయి. ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేని సామాన్యభక్తులు ఈ లైన్లలోంచి ప్రవేశిస్తే ఆదివారం మధ్యాహ్నానికి నారాయణగిరిషెడ్లకు చేరుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఎక్కడ భక్తులు అక్కడే నిరీక్షించాల్సి వస్తుండటంతో సౌకర్యాలు కూడా అరకొరగానే ఉన్నాయని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 11గంటల ప్రాంతంలో గోగర్భమ్ డ్యామ్, కల్యాణవేదిక ప్రాంతాల్లోని క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తున్న భక్తులను పలకరిస్తే కనీస సౌకర్యాలు అందడంలేదని అసహనం చెందారు. ఇప్పటికే టిటిడి అధికారులు కూడా జులై 10వతేదీ వరకు సిఫార్సు లేఖలు రద్దుచేసిన విషయం విదితమే. శనివారం ఉదయానికే సర్వదర్శనానికి 28గంటలపైమాటే నిరీక్షణ తప్పడం లేదు. పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు తగిన ఏర్పాట్లుచేసినా వెలుపల క్యూలైన్లలో ఉన్న వారికి అందడంలేదనేది శనివారం ఉదయం భక్తుల వాదన. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. పెరిగిన రద్దీతో శనివారం మధ్యాహ్నం 12గంటలకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే టైమ్‌స్లాట్ టోకెన్లను ఉదయం 9గంటలకే మూడు గంటల ముందే ఇచ్చేయడంతో సమయానికి వచ్చిన భక్తులు నిరసన తెలిపారు. సమయానికి గాకుండా ముందే ఎలా జారీచేస్తారని, తామంతా ఆ దేవుని దర్శనమ్ ఎలా చేసుకోవాలని ఆందోళన చేపట్టారు. పోలీసులు ,విజిలెన్స్ సిబ్బంది అక్కడ భక్తులకు సర్దిచెప్పి శాంతింపజేశారు.

నిత్యం 1.20లక్షల మందివరకు భక్తులు వస్తున్నారు. వీరిలో దాదాపు 30నుండి 40వేల మందివరకు సాధా రణ సర్వదర్శనమ్‌లోనే స్వామివారిని దర్శనం చేసుకునేందుకు సామాన్యభక్తులు రెట్టింపవుతోంది. ఈ నేపథ్యంలో రోజువారీగా 80వేల మంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనమ్ చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 20వేల మంది భక్తులు ఆరుబయటే నిరీక్షణ తప్పడంలేదు. రెట్టింపవుతున్న భక్తులకు తక్కువ సమయంలో ఏడుకొండల వాని దర్శనమ్ చేయించాలనేది ఆలోచన ఉన్నా సాధ్యం కావడంలేదు.

# కుర్చీ ఆరాటం మీది..ప్రజాసేవ పవన్‌ది: మంత్రి దుర్గేష్

## వైసీపీ నేతల వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం



**విజయవాడ.జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఐదేళ్ల పాటు అధికార దాహంతో రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ నేతలకు, పదవులు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల పక్షాన నిలబడే జనసేనాని పవన్ కళ్యాణ్ నైతికతను విమర్శించే స్థాయి లేదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ సాధిస్తున్న అద్భుత విజయాలు, ప్రజాదరణను చూసి వైసీపీలోని కాపు నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రాజకీయాల్లో ఇచ్చిన మాటపై నిలబడ్డ ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్. ఆయన వ్యక్తిత్వాన్ని, విజన్‌ను అర్థం చేసుకోవడానికి వైసీపీ నేతలకు ఈ జన్మ సరిపోదు. ఆయన పదవులు చూసి మురిసిపోయే నాయకుడు కాదు.. వచ్చిన పదవికి వంద శాతం న్యాయం చేసే గట్స్ ఉన్న వ్యక్తి.. పల్లె పండుగ ద్వారా దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో, ఏజెన్సీ ఏరియాల్లో రహదారులు నిర్మించి, పంచాయతీరాజ్ శాఖకు అవార్డుల పంట పండించిన ఘనత డిప్యూటీ సీఎందే అన్నారు.సొంత ప్రయోజనాల కోసం కాకుండా, భవిష్యత్తు తరాల కోసం అవసరమైతే తన సర్వస్వం వదులుకునే నాయకుడు పవన్ అని పేర్కొన్నారు. అమరావతిలో వైసీపీ నేతల పర్యటనలు కేవలం ప్రజలను రెచ్చగొట్టేందుకేనని ఆయన మండిపడ్డారు.'రాజధాని విషయంలో ఈ దేశంలోనే అత్యంత అస్పష్టత, చేతకానితనం ఉన్న ఏకైక పార్టీ వైసీపీ. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడి, ఆపై మాట మార్చి రాష్ట్రాన్ని దిక్కులేనిదిగా చేసిన చరిత్ర మీది. నోరు ఉంది కదా అని అమరావతిపై అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. మీ అధినాయకుడిని అసలు రాష్ట్ర రాజధాని ఏదో అడిగే దమ్ముందా?' అని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు. 'ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూసేలా చేసిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు, ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి రోజు రోజుకూ బలపడుతోంది. ఈ భయమే వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో, ప్రెస్ మీట్లలో నోటికొచ్చినట్టు అబద్ధాలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోవడానికి ఇది మీ తుగ్లక్ రాజ్యం కాదు.. ఇది ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం.. ప్రతి అబద్ధాన్ని నిజాలతో తిప్పికొడతామని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా స్పందించారు.

# అమరావతిలో పర్యటించే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదు: హోంమంత్రి అనిత



**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి అనిత అన్నారు.శనివారం టీడీపీ గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై స్పందించారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు. మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90 మంది రైతులు రాజధానికి భూములు ఇచ్చిన వారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లిన వారిలో ఎంత మంది రౌడీ షీటర్లు ఉన్నారో డిపార్ట్మెంట్ దగ్గర మొత్తం సమాచారం ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవేగంగా ముందుకు వెళుతోందని అన్నారు. 2027 నాటికి అమరావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు. ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు. మరలా ఇప్పుడు మావిగాన్ అంటూ ఏ ముఖం పెట్టుకొని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నిం చారు. అమరావతి పూర్తయితే తమకి మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడే అని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమ రావతి రైతులు కడుపు మంటతో ఉన్నారన్నారు. అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని.. కానీ మేము అలాంటి వాటిని ప్రోత్సహించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని.. టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

**అనితను కలిసిన భూమన అనుచరులు దాడిలో గాయపడిన యువకుడు:** టీడీపీ కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో మం త్రి అనిత పాల్గొన్నారు. భూమన అనుచరులు చేసిన దాడుల్లో గాయపడిన రాజంపేట యువ కుడు అనితను కలిశాడు. ఫేస్‌బుక్ కామెంట్‌తో తనను కిడ్నాప్ చేసి హత్యాయత్నం చేశారని బాధితుడు ఆరోపించాడు. కేసును విచారించి న్యాయం చేయాలని అనితకు వినతిపత్రం అం దజేశాడు. అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.

# మార్కెట్‌లోకి జొన్నగిరి బంగారం

## కర్నూలు బంగారం దుకాణాలలో విక్రయాలు

## 99.9 శాతం స్వచ్ఛతతో మేడిన్ ఆంధ్రప్రదేశ్ గోల్డ్ బార్స్ విక్రయం



**కర్నూలు, జూన్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా స్థానికంగా తవ్వి శుద్ధి చేసిన జొన్నగిరి బంగారం మార్కెట్‌లోకి విడుదలైంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో వెలికితీసిన ఈ బంగారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ఆవిష్కరించగా, ప్రస్తుతం కర్నూలులోని ప్రముఖ బులియన్, జ్యువెలరీ దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఇది మరో కీలక మైలురాయిగా నిలిచింది. 2015 నుంచి జొన్నగిరి ప్రాంతంలో జియో మైసూర్ సంస్థ చేపట్టిన బంగారు నిక్షేపాల అన్వేషణ విజయవంతమై, ఇప్పుడు వాణిజ్యపరంగా బంగారం ఉత్పత్తి, విక్రయాల దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ అధికారిక చిహ్నాంతో రూపొందించిన గోల్డ్ బార్స్ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. జొన్నగిరి గోల్డ్ మైన్‌లో తయారైన తొలి బంగారు బిస్కెట్ కర్నూలు మార్కెట్‌కు చేరుకోవడం బంగారు వ్యాపారులు, వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వెంకటాచలపతి షరాఫ్ బజార్‌లో ఈ బంగారు బిస్కెట్లు విక్రయానికి అందుబాటులో ఉందని స్థానిక వ్యాపారులు వెల్లడించారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రైవేట్ రంగంలో ప్రారంభమైన తొలి వాణిజ్య బంగారు గనిగా జొన్నగిరి గోల్డ్ మైన్ గుర్తింపు పొందగా, దేశీయ బంగారం ఉత్పత్తికి ఇది ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు. స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా నుంచి దిగుమతి అయ్యే అంతర్జాతీయ ప్రమాణాల బంగారానికి సమానమైన నాణ్యతతో, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన జొన్నగిరి బంగారం అందుబాటులో ఉందని వ్యాపారులు తెలిపారు. మొదటి విడతలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా కర్నూలుకు చెందిన ముగ్గురు వ్యాపారులతో పాటు కోయంబత్తూర్‌కు చెందిన ఎమ్రాల్డ్ కంపెనీ ప్రతినిధికి గోల్డ్ బార్స్ అందజేశారు. వాసవి బులియన్ కార్పొరేషన్ అధినేత కామిసిటి జగదీష్, ఎమ్రాల్డ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాసన్ చెరో కిలో బంగారం కొనుగోలు చేయగా, కేఎంఎస్ జువెలర్స్ శ్రీహరిమూర్తి, సాయి సంతోష్ జువెలర్స్ చక్ర పాణి చెరో అరకిలో బంగారం తీసు కుని తమ షోరూమ్‌లలో విక్రయాలకు ఉంచారు. స్థానికంగానే బంగారం అందుబాటులోకి రావడం వల్ల రవాణా, బీమా వ్యయాలు తగ్గడంతో పాటు వినియోగదారులకు కూడా మరింత సులభంగా లభించే అవకాశం ఏర్పడిందని వ్యాపారులు పేర్కొన్నారు. ప్రస్తుతం 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాములు, ఒక కిలోబరువుల గోల్డ్‌బార్స్ విక్రయానికి సిద్ధంగాఉన్నాయి. స్థానిక జ్యువెలరీ వ్యాపారులు మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థల కంటే ముందుగా కర్నూలు రిటైల్ దుకాణాలకు తొలి విడత గోల్డ్ బార్స్ రావడం గర్వకారణమని తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణాల జొన్నగిరి బంగారాన్ని వినియోగదారులకు అందించనున్నామని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా బంగారం స్వీకరించడం తమకు చిరస్మరణీయ అనుభూతిగా నిలిచిందని పేర్కొన్నారు. ఒకప్పుడు రతనాల సీమగా పేరొందిన రాయలసీమ, జొన్నగిరి గోల్డ్‌మైనింగ్ ప్రాజెక్టుతో మరోసారిబంగారు నిక్షేపాల కేంద్రంగా గుర్తింపు పొందుతూ కొత్తఆర్థికఅవకాశాలకు నాంది పలుకుతోందనిస్థానికులుఅభిప్రాయ పడుతున్నారు.

# కొత్తకోడూరు బీచ్‌లో విషాదం: అలల ఉధృతికి ఇద్దరు చిన్నారుల బలి

## ఒకరి మృతదేహం లభ్యం

## మరో బాలిక కోసం కొనసాగుతున్న గాలింపు

**తోటపల్లి గూడూరు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయతీ పరిధిలోని కొత్తకోడూరు సముద్ర తీరంలో ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. రొట్టెల పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరుకు వచ్చిన ఇద్దరు చిన్నారులు సముద్ర స్నానానికి వెళ్లి అలల ఉధృతిలో చిక్కుకుని గల్లంతయ్యారు. చిత్తూరు జిల్లా సోమాల మండలం కందూరు గ్రామానికి చెందిన మహమ్మద్ సూఫీయాద్ (11), నఫీసా రూక్సా సా (17) సముద్రంలో దిగిన కొద్దిసేపటికే భారీ అలలు రావడంతో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు, మత్స్యకారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో మహమ్మద్ సూఫీయాద్ మృతదేహాన్ని గుర్తించి వెలికితీయగా, నఫీసా రూక్సా సా కోసం రాత్రి వరకు గాలింపు కొనసాగింది. ఆమె ఆచూకీ ఇంకా లభిం చకపోవడంతో పోలీసులు, మత్స్యకారులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఈ ఘటనతో పండుగకు ఆనందంగా వచ్చిన కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఘటనపై తోటపల్లి గూడూరు ఎస్సై వీరేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొత్తకోడూరు బీచ్ వద్ద జరిగిన ఈ విషాద ఘటన స్థానికులను కలచివేసింది.

# తిరుమల సమాచారం

## రేపు పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం తిరుమలలో గరుడసేవ జరగనుంది.ప్రతినెలాపౌర్ణమి ఘడియల్లో మలయప్పస్వామి విశేషఆభరణాల అలం కృతుడై గరుడవాహనంపై ఊరేగుతాడు.ఆలయ నాలుగు మాఢవీధుల్లో భక్తులను కటాక్షిస్తాడు,28వతేదీ సాయంత్రం 7గంటలకు ఈ వాహనసేవ జరుగుతుంది.



## తెప్పపై విహరించిన పద్మావతిదేవి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మ వార్షిక తెప్పోత్సవాల్లో శనివారం సాయంత్రం పద్మసరోవరంలో సిరులతల్లి పద్మావతిదేవిగా తెప్పపై మూడు చుట్లు విహరించి భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించారు. మధ్యాహ్నంఅమ్మవారి ఉత్సవమూర్తికి పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం జరిపారు. సాయంత్రం ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేసి, తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్,ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎవిఎస్ఒ రాధాకృష్ణ, సూపరింటెండెంట్‌లు సురేష్, రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్ చలపతి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

### తిరుమలలో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు కూడా తమ 0-5ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇందుకోసం టిటిడి తిరుమలలో అన్ని ఏర్పాట్లు చేపట్టింది. తిరుమలలో అన్ని ప్రాంతాల్లో ఈ పోలియో చుక్కలు (నేడు)ఆదివారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు వైద్యఆరోగ్యసిబ్బంది ప్రత్యేక శిబిరాలు వద్ద అందుబాటులో ఉంటారు. యాత్రలో ఉన్న యాత్రికులేగాక స్థానికులు కూడా 0-5పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం తిరుమలలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఎస్వీ హైస్కూల్ నుండి బాలాజీ నగర్ వరకు నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు నేటి నుండి 30వ తేదీ మంగళవారం వరకు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కలు వేస్తారు.టిటిడి అశ్విని ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

## ముత్యపు కవచంలో మురిపించిన మలయప్ప




**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశునికి జరుగుతున్న జ్యేష్ఠాభిషే కంలో రెండోరోజు శనివారం శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ముత్యపుకవచం ధరించి నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను మురి పించారు. ఈ క్రతువులో భాగంగా ఉదయం 6.30 గంటలకు మలయ ప్పస్వామి ఉభయనాంచారులతో కలిసి ఆలయంలోపల సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఉదయం 8గంటలకు ఆలయ అర్చకులు, వేదపారాయణ దారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. అనంతరం ఉదయం 9నుండి 11 గంటల వరకు మలయప్ప స్వామికి, దేవేరులకు అభిదేయక అభిషేకాన్ని కన్నులపండుగగా చేపట్టారు. సాయంత్రం మలయప్పస్వామికి, అమ్మవార్లకు ముత్యపు కవచ సమర్పణ వేడుకగా జరిగింది.సహస్రదీపాలం కార సేవలో స్వామి ముత్యపు కవ చంలో భక్తులను అనుగ్రహించారు. సంవత్సరంలో ఒకమారు మాత్రమే ముత్యపు కవచాన్ని ధరించిన స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డెప్యూటీ ఇఒలోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ఎవిఎస్ఒ రాజశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ తగ్గింది: డిజిపి

**కాణిపాకం, జూన్ 27 ప్రభాతవార్త:** గత రెండేళ్ళలో ఎర్రచందనం స్మగ్లింగ్ గణనీయంగా తగ్గినట్లు రాష్ట్ర డీజీపీ హారీష్‌కుమార్ గుప్తా తెలిపారు.



కాణిపాకం స్వామివారి దర్శనానంతరం ఆయన ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ గత రెండేళ్ళ కాలంలో ఎర్రచందనం గ్యాంగ్‌లను అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎర్రచందనం నేరస్తులకు వందశాతం శిక్షపడుతుండడంతో స్మగ్లింగ్ తగ్గినట్లు తెలిపారు. అతాగే జిల్లా శాంతి భద్రతలు బాగున్నాయని, పోలీసు శాఖ బాగా పనిచేస్తోందని కితాబునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేపరిశోధనలో సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలి? ప్రజలకు ఏవిధంగా మెరుగైన సేవలందించాలనే విషయమై జిల్లా పోలీసు శాఖకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే కాణిపాకం దేవస్థానం ఇటీవల కాలంలో ఎంతో అభి వృద్ధి చెందిందని, ఇక్కడి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా వుందని హారీష్‌కుమార్ గుప్తా తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర అదనపు డీజీపి మధుసూధన్‌రెడ్డి ఎస్పీ తుషార్ డూడి, కాణిపాకం ఆలయ చైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## జానపద కళలను పరిరక్షించడం మనందరి బాధ్యత

### జాతీయ సంగీత నృత్యపోటీల్లో వక్తలు

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి మహతి కళాక్షేత్రం వేదికగా జరుగు తున్న కృష్ణదేవరాయ కళా దర్బార్ - రాయలసీమ రంగస్థలం జాతీయస్థాయి జానపద సంగీత, నృత్య పోటీలు కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన కళా బృందాలు తమ అద్భుతమైన జానపద సంగీత, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రము గ్ధులను చేస్తున్నాయి. బహుమతి ప్రదానోత్సవంలో మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యే మోహన్, తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, టిఎన్‌పీయూసీ నగరఅధ్యక్షుడు కస్పా పద్మనాభం తదితరులు పాల్గొని విజేతలకు ప్రతిభా పురస్కా రాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆధునిక వినోద మాధ్యమాల ప్రభావంతో కనుమరుగవుతున్న జానపద కళలను పరిరక్షించడం, ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, వాటిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి జాతీయస్థాయి పోటీలు ఎంతో దోహద పడతాయని అన్నారు.గత 35 సంవత్సరాలుగా తిరుపతిని వేదికగా చేసుకుని నిరంతరాయంగా జాతీయస్థాయి సంగీత, నృత్య, జానపద పోటీలను నిర్వహిస్తూ కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న రాయలసీమ రంగస్థలం సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి రాజాతోపాటు నిర్వాహక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ఉదయ్ కిరణ్‌కు లండన్‌లో అరుదైన గౌరవం

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం యువ పరిశోధకుడు, సామాజిక అధ్యయనశీలి గొర్తి ఉదయ్ కిరణ్ కు లండన్‌లో అరుదైన గౌరవం దక్కింది. ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఇఒ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. "గ్రామీణ యువతపై సోషల్ మీడియా ప్రభావం- ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ సభా మందిరంలో ఉదయ్ కిరణ్ ను ఘనంగా సత్కరించారు. సామాజికవేత్త డాక్టర్



నల్లాని రాజేశ్వరి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు గొర్తి వెంకటస్వామి కుమారుడు ఉదయ్ కిరణ్‌ను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



తెలంగాణ రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావుకు మెమొంటో అందిస్తున్న ఇఓ వెంకటేశులు

## దోష నివారణ పూజలు జరిపించుకున్న అధికారి

**శ్రీకాళహస్తి,జూన్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. ఆయన కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. కమిషనర్ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవవాలని ఇఓ వెంకటేశును కోరగా ఆయన టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామికి ఆదేశించారు. సహస్రలింగేశ్వరాలయం వద్ద ప్రత్యేక పూజల టిక్కెట్టును కొనుగోలు చేసి వేదపండితుల ద్వారా పూజలు జరించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా ఇఓ వెంకటేశులు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ఆలయ నిర్వహణ చక్కగా ఉందంటూ కమిషనర్ హనుమంతరావు అభినందించారు. పూజా విధానాలు ఆలయంలో శానిటేషన్ చక్కగా ఉందని అభినందించారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణయం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ఎపిఆర్ఓ రవి తదితరులు పర్యవేక్షించారు.

## శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు

**శ్రీకాళహస్తి,జూన్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం త్రయోదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. ఈ శనివారం త్రయోదశికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పండితులు ప్రకటించటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో విగ్రహ రూపంలో వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కైలాసం. ఇక్కడ శనిశ్వరస్వామికి బంగారు తాపడంతో ప్రత్యేకత చోటు చేసుకుంది. శనీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయలో శనీశ్వరస్వామికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రతిశనివారం ఇక్కడ స్వామికి తైలాభిషేకం నిర్వహించటం జరుగుతుంది. ఈ నేపధ్యంలో శనివారం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శనివారం సమీపంలోని అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. సాధారణంగా ఇక్కడ వెలసిన వెంకటేశ్వరస్వామి అభయమిచ్చినట్లు ఉంటుంది. ఈ నేపధ్యంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులు అతిధులకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఆలయ ఇఓ వెంకటేశు, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం శని త్రయోదశి సందర్భంగా కిట కిట లాడింది. శుక్రవారం రాత్రి నుంచే భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోని లాడ్జిలు,అతిధి గృహాల్లో గదుల రేట్లు పెరిగాయి. కాగా శనివారం ఉదయం నుంచి 3,4 గేట్లు వద్ద రద్దీ అధికమైంది.



కాగా సన్నిధివీధి, దిగువ సన్నిధివీధుల్లో పార్కింగ్‌తో సామాన్య ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు.శనివారం ఉదయం నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉన్నా ఆర్‌టిసి నిర్వాహకులు లెక్క చేయక బిక్షాల గాలిగోపురం నుంచి సన్నిధివీధిలోకి రావటంతో ట్రాఫిక్ తిప్పలు తప్పలేదు.ఓ వైపు మాడు పగుల గొట్టె ఎండలతో తల్లడిల్లుతున్న భక్తులకు ఆర్‌టిసి

**నిర్లక్ష్యం శాపంగా మారింది.సమన్వయం లోపం : గందరగోళం: దళారుల ఇష్టారాజ్యం!**

శనివారం త్రయోదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.అయితే ఆలయంలోపలకు వెళ్ళాలంటే ఆన్‌లైన్ టిక్కెట్లు కష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొని క్యూలైన్‌లోకి వెళ్ళితే లైన్లో ఉన్న వారు లైన్లోనే దళారులు రాజమార్గంలో తమ పార్టీలను తీసుకెళుతుంటే భక్తుల సహనం కోల్పోయారు. తోసులాట తొక్కసలాటకు పాల్పడ్డారు. కేకలు వేయటం తో గందరగోళ:గా మారింది.

## సీఆర్డీయే రైతు పరిరక్షణ కమిటీపై అమరావతి రైతుల దాడి

### వాహనాలు ధ్వంసం, పలువురు పోలీసులకు గాయాలు

**విజయవాడ, జూన్ 27 ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో శనివారం ఉదయం వైసీపీ సీఆర్‌డీఏ పరిరక్షణ బృందం పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్ వద్ద వైసీపీ నేతలు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు రాజధాని భూములను పరిశీలించేందుకు వెళుతుండగా కూటమి సానుభూతిపరులు, రాజధాని రైతులు వారిని అడ్డుకున్నారు.గో బ్యాక్ వైసీపీ అంటూ నినాదాలు చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. పెనుమాక పర్యటనకు బయల్దేరి వెళ్లిన వైసీపీ సీఆర్డీఏ పరిరక్షణ కమిటీని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను తాడేపల్లిలోని ఉండవల్లి వద్ద అమరావతి రైతులు, మహిళలు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నేతలకు, అమరావతి రైతులకు మధ్యన వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ వాగ్వాదం, తోపులాట మరింత శ్రుతిమించి వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేసే వరకూ వెళ్లింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడ్డారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు భారీగా పోలీసులు మోహరించారు. రాజధాని పేరుతో రూ.కోట్ల అప్పులు చేస్తోందని వైసిపి వాదిస్తోంది. కానీ అక్కడ ప్రజల, రైతుల సమస్యలు పట్టించు కోవడం లేదని విమర్శిస్తోంది. ఇప్పటికే కొందరు రైతులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో సమా వేశమై



వైసిపి నేతలను అడ్డుకుంటున్న అమరావతి రైతులు

వారి బాధలను చెప్పుకొన్నారు. దీంతో పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి శనివారం అమరావతిలో పర్యటించారు. ఈ క్రమంలోనే కొందరు రైతులు తమ వెంట తెచ్చుకున్న కోడిగుడ్లతో వైసీపీ నేతల కార్లపై దాడి చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన పోలీ సులు వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపేశారు.వైసీపీ నేతలు, రాజధాని రైతుల మధ్య జరిగిన పెనుగులాటలో గుర్తు తెలియని వ్యక్తుల రాళ్ల దాడిలో పోలీసు గాయపడ్డాడు. ఆయన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**వైసీపీని అడ్డుకుంది రైతులు కాదు, టీడీపీ గూండాలు: అంబటి రాంబాబు:** గుంటూరు జిల్లా ఉండవల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నేతలపై దాడికి పాల్పడింది తెలుగుదేశం పార్టీ (టీడీపీ)శ్రేణులు అని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ దాడి వెనుక నారా లోకేష్ హస్తం ఉందంటూ ఆయన సం చలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడిన ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి కుడా మీడియాతో మాట్లాడారు.

## రేపు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జూన్ 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గమ్మవారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఈనెల 29న సోమవారం ఉదయం 5.55 గంటలకు ప్రారంభవుతుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. పౌర్ణమి పర్వదినాన ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్దనుండి గిరి ప్రదక్షిణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార,పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్‌ల మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుందన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన చిన్మయి సాయి రూ.1,00,116/ విరాళము చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు శనివారం అందించారు. అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ చింత ఒకరోజు నిత్యాన్నదానమునకు అయ్యే ఖర్చు రు.6,00,000ల విరాళం ఆలయ ఈవో వికె శీనా నాయక్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేకుండా ప్రత్యేక ప్రణాళిక

### 1.75 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

### రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**కాణిపాకం, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేకుండా చేయడానిని ప్రత్యేక ప్రణాళిక చేపడుతున్నామని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శనివారం ఆయన కుటుంబసమేతంగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానం అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రత వ్యర్థా నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు సూచనలు మేరకు వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 1300 కోట్లుతో వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే 8 ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే వ్యర్థాల నుండి రైతులకు ఉపయోగ పడేలా కంపోస్టు తయారీ కేంద్రాలను రాబోయే రెండేళ్ళలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పట్టాభిరామ్



పట్టాభిరామ్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

తెలిపారు. గత ప్రభుత్వంలో 85 లక్షల టన్నుల చెత్తను తొలగించకపోగా ఆ చెత్తపై పన్ను విధించినట్లు తెలిపారు. చిత్తూరు పట్టణంలో మాత్రం 15 ఎకరాల్లో 1.50 లక్షల టన్నుల చెత్తను విడిచిపెట్టినట్లు పట్టాభిరామ్ తెలిపారు. చిత్తూరు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో 8 కోట్ల వ్యయంతోఏర్పాటు చేస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా భవిష్యత్తులో డంపింగ్ యార్డు అవసరం లేకుండా వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 107 ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌లు, 8 వేస్టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**గణనాధుని సేవలో పట్టాభిరామ్**

రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం కుటుంబసమేతంగా కాణి పాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం నవగ్రహ ఆలయంలలో కూడా వారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదమండపంలో ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, తీర్థ, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో డీపీఓ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ విజయ్‌కుమార్, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, హెల్త్ ఆఫీసర్ లోకేష్ తదితరులు పాల్గొనా న్నరు.

## అనూహ్యరద్దీ: విఐపి బ్రేక్, శ్రీవాణి దర్శన కరెంట్ బుకింగ్ కోటా రద్దు

**తిరుమల, జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం వరుససెలవులతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు టిటిడి ప్రత్యేక చర్యలు తీసుకుంది. సోమవారం విఐపి బ్రేక్, శ్రీవాణి దర్శన కరెంట్ బుకింగ్ టికెట్ల కోటా రద్దు చేసినట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ప్రకటించారు. తిరుమలలో శనివారం అనూహ్యంగా భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్న నేపథ్యంలో సాధారణ భక్తులకు వీలైనంత త్వరగా శ్రీవారి దర్శనం కల్పించడంతో పాటు భద్రత, సౌకర్యాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ టిటిడి యంత్రాంగం నిరంతరం సేవలందిస్తోందని వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం రాత్రి ఆయన పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వద్ద క్యూ లైన్లను పర్యవేక్షి ంచారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో సాధారణ రోజుల్లో సైతం రోజుకు సగటున 85 వేల నుంచి 87 వేల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని, ఇందుకోసం టీటీడీ అధికారులు, ఉద్యోగులు, విజిలెన్స్, పోలీసులు, అన్నప్రసాద విభాగం, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని తెలిపారు.అయితే శనివారం తిరుమల చరిత్రలోనే అరుదుగా కనిపించే స్థాయిలో లక్షన్నర మందికి పైగా భక్తులు దర్శనం కోసం వేచి ఉన్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇంత భారీ సంఖ్యలో భక్తులు ఒకేసారి రావడంతో అన్నివిభాగాలు సమన్వయంతో పని చేస్తూ,భక్తులకుసమాచారం అందిస్తున్నామన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెద్ద ఎత్తున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి దరనానికి వచ్చిన భక్తులతో శనివారం ఆలయ ప్రాంగణం నిండిపోయింది. పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి ప్రత్యేకంగా అభిషేకం,గోపూజ, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వైభవంగా స్వామి వారి కళ్యాణాన్ని ఆలయఅర్చక స్వాములు,వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం, స్వామి వారికి భక్తులు సమర్పించిన 100 గోదుగులతో, గిరిజన వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి సౌకర్యాలతో పాటు,క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించారు. శనివారం స్వామి వారికి భక్తుల ద్వారా రూ. 6,62,829 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళల రూపేణా రూ. 1,59,000 లు, శ్రీవారి అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.30,750లు,నిత్య కళ్యాణం ద్వారా రూ.19,664 లు ప్రత్యేక దర్శనం టిక్కెట్లద్వారా రూ.1,25,900లు,దేవస్థానం వసతి ద్వారా రూ.24,000 లు, తలనీలలు 1747 మంది సమర్పించగా తద్వారా రూ. 69,880లు, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 1,93,605లు, పులిహోరా విక్రయం ద్వారా రూ.29,420లు,వాహనాల పూజల ద్వారా రూ.1,925 లు చొప్పున మొత్తం రూ.6,62,829 రాబడి వచ్చినట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదాన్ని 2135 మంది స్వీకరించారని, రాత్రి 6 గంటల 30 నిమిషాల వరకు మొత్తం 6,355 మంది భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ప్రధానార్చకులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు భారీ బందోబస్తు

### ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి

### సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త:** బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ -2026 సందర్భంగా ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. రొట్టెల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి



పోలీసు సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, గేట్-1, గేట్-2 వైపు నుండి వచ్చే అప్రోచ్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్ కార్ట్స్ లేదా ఇతర రోడ్ అబ్స్ట్రక్షన్స్ వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ప్రధాన ఘట్టమైన గంధ మహోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో బందోబస్తు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దర్గా పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలను 96 సీసీ కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారీ జనసమ్మర్థాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఏఆర్ అదనపు ఎస్పీ అప్పారావు, ఏఎస్‌పి దీక్ష, డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఇతర పోలీస్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఆనం

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్27,ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారం ఏపి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లను దర్శిం చుకున్నారు.ముందుగా అతిధి గృహం వద్ద నుండి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడ శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు ఘనంగాస్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు చెసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకారమండపంలో వేదపండితులు వేధాశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్ధ ప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను బహూకరించారు.తదుపరి భక్తుల సౌకర్యాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారి చేసారు. ముఖ్యంగా మల్లన్న ధర్శనార్ధం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విదంగా దర్శన ఏర్పాట్లు,త్రాగునీరు. పారిశుధ్యం,క్యూలైన్ల



నిర్వహనపై అధికారులతో సమీక్షించారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులను స్వయనా కలసి ముచ్చటించారు. శ్రీశైలదేవస్థానం ఉధ్యోగుల కోరకు నూతనంగా నిర్మించిన వసతి గృహలను సందర్శించారు.అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఉధ్యోగల కోరకు ఏర్పాటు చేసిన వసతి గృహ సముదాయంలోకి శ్రీశైలం నుండి సుండిపెంటకు తరలించే ప్రక్రియ త్వరలోనే చేయడం జరుగుతుందని అన్నారు.మాస్టర్ ప్లాన్ త్వరలోనే క్లియర్ అవుతుందని చెప్పారు.దేవస్థానంకు కావాలసిన భూమి కోరకు అటవీశాఖ నుండి గవర్నమెంటు అఫ్ ఇండియా నుండి కొంత భూమి అవసరము అవుతుందని దేశ ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలం వచ్చినప్పుడు లేఖను అందిస్తూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి వివరించడం జరిగిందని చెప్పారు.శ్రీశైలం అబివృద్ధికి సహాకరించాలని తెలియపరచినట్లు అన్నారు.

# కొండపై భక్తుల ఆకలికేకలు

## తిరుమలలో కాటేజీల వద్ద పూర్తిగా నిండిన జనం
## మంచినీరు, అన్నప్రసాదాల కోసం పడిగాపులు


తిరుమలలో సి,డిటైప్ వద్ద ఖాళీస్థలాల్లో విశ్రాంతి తీసుకుంటున్న భక్తులు

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆకలి అనేది తెలియకుండా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్న టిటిడి అందుకు భిన్నంగా భక్తజనసంద్రంగా మారిన తిరుమలలో భక్తులకు అన్నప్రసాదాలు అందక ఆకలికేకలతో అలమటిస్తున్నారు. కనీసం తాగడానికి మంచినీళ్ళు కూడా సరఫరా చేయడంలేదని వాపోతున్నారు. వెలుపల గోగర్భమ్ వరకు వ్యాపించిన క్యూలైన్లలోనే ఈ పరిస్థితి గాక కొండపై మొత్తం సి టైప్,డి టైప్ క్వార్టర్స్,ఉద్యానవనాలు, ఖాళీస్థలాల్లో వేచివుంటున్న వేలాదిమంది భక్తుల దీనగాథ ఇది.

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, పిఎసి 4,పిఎసి 5లలో నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఇక వెలుపల ఉన్న భక్తుల కోసం రాంభగీచా విశ్రాంతి గృహాల ప్రాంతం, సుదర్శన్ ,గోవర్ధనసత్రాలు, ఎఎన్‌సి కాటేజీలసమీపంలో ఫుడ్‌కౌంటర్లు నడుపుతూ కలిపిన సాంబారు అన్నం శ్రీవారి సేవకుల భక్తులకు అందిస్తున్నారు. ఇక్కడ భక్తులే స్వయంగా వెళ్లి సాంబారు అన్నం అందుకుని తినాల్సి ఉంది. రోజువారీగా 2లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుంటారు. అయితే గత వేసవిసెలవుల అనంతరం వారాంతం వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో దేవదేవుడి దర్శనం కోసం భారీగా భక్తులు కొండకు తరలివస్తున్నారు. వీరిలో తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల భక్తులు అధికశాతమంది ఉన్నారు.

శ్రీవారి దర్శనానం తరం,దర్శనానికి ముందు వెంగమాంబ అన్నప్రసాద భవనంలోకి వెళ్లినా, పిఎసి 4వెళ్లినా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. అయితే శనివారం అనూహ్యంగా నిండిన కొండపై భక్తులు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన వారితోపాటు ఎటువంటి టోకెన్లు లేని భక్తులు కూడా కొండంతా నిండిపోయారు. శనివారం టోకెన్లు పొందిన భక్తులకు ఆదివారం ఉదయం 11గంటల నుండి రాత్రివరకు దర్శనం సమయం కేటాయించారు. కొండపైకి తరలివచ్చిన భక్తులకు వసతి గదులు లభించకపోవడంతో ఎక్కడబడితే అక్కడ కాటేజీల మధ్య, విశ్రాంతి గృహాల వద్ద, ఖాళీస్థలాల్లో, పార్కుల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వీరికి కనీస సౌకర్యాలు మాత్రం అందడం గగనమే. వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులకు కూడా సకాలంలో అన్నప్రసాదాలు అందడంలేదని పలువురు భక్తులు మీడియాతో వెల్లడించారు. అయితే శనివారం అనూహ్యంగా కొండంతా భక్తులు నిండిపోవడంతో వారికి అన్నప్రసాదాలు, తాగునీరు అందించలేని పరిస్థితిలో టిటిడి ఉంది. ఇలా ఎక్కడ బడితే అక్కడ విశ్రాంతి తీసుకుంటే అన్నప్రసాదాలు ఎలా పంపుతామనేది కొందరు వాదన. ఈ నేపథ్యంలో ఫుడ్‌కౌంటర్లు అందుబాటులో లేని ప్రాంతాల్లో శనివారం కొండంతా భక్తులు నిరీక్షిస్తున్నారు. పలు కాటేజీలు, విశ్రాంతి గృహాల ప్రాంతాల్లో ,ఖాళీస్థలాల్లో నిండిపోయారు. అయితే వీరికి తాగునీళ్లు, అన్నప్రసాదాలు అందించడం గగనంగా మారింది. రోజువారీగా 2లక్షలమంది నుండి 2.30లక్షల మంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం విశేషం.తిరుమలలో నిరంతరాయంగా ఉదయం 8.30గంటల నుండి రాత్రి 11గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యమైన అన్నంతోపాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి, తాళింపు(కర్రీ), మసాలావడ రుచికరంగా వడ్డిస్తున్న విషయం తెలిసిందే.

దాతలు కూడా అన్నప్రసాదం ట్రస్టుకు విరివిగా విరాళాలందిస్తున్నారు. ప్రస్తుతం 2,500 కోట్లరూపాయలపైగానే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు నిధులు డిపాజిట్లురూపంలో ఉన్నాయి. దీనిద్వారా వచ్చే వడ్డీతోనే ప్రతిరోజూ భక్తులకు నాణ్యమైన రుచికరంగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

అయితే నిండిన కొండంతా భక్తులకు మాత్రం ఆకలి తీర్చడంలో టిటిడి అన్నప్రసాదం విభాగం ముందుచూపు లేకపోవడం విచారకరం. రోజువారీగా 14 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. ఇప్పుడు వెలుపల ఖాళీస్థలాల్లో, కాటేజీల వద్ద నిరీక్షిస్తున్న భక్తుల వసతులతో దేవుడి దర్శనానికి వేచివుండటం కొసమెరుపు.


శనివారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న టౌన్ ఎస్పీ దీక్ష

# డ్రగ్స్ ముఠా అరెస్ట్

## 12 గ్రాముల ఎండిఎంఏ, 120 గ్రాముల గంజాయి స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త:** యువతను మత్తు బారిన పడేస్తున్న వారిపై ఉక్కుపాదం - జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సిహెచ్ సౌజన్య సూచనలతో టౌన్ ఎస్పీ దీక్ష పర్యవేక్షణలో వేదాయపాలెం పోలీసులు విజయవంతమైన దాడి నిర్వహించి ముగ్గురు డ్రగ్స్ విక్రేతలను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టౌన్ ఎస్పీ దీక్ష వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నెల్లూరు రూరల్ మండలం సత్యనారాయణపురంలోని ఓ అద్దె ఇంటిపై వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రెవెన్యూ అధికారులు, వీఆర్ఓల సమక్షంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ముగ్గురు నిందితులైన ఎర్రలపూడి హర్షవర్ధన్, మహమ్మద్ నసీర్, గన్నవనేని రూబీ రోహిత్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 12 గ్రాముల ఎండిఎంఏ, 120 గ్రాముల గంజాయి, గంజాయి వినియోగానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాంగ్, ఓసీబీ రోలింగ్ పేపర్లు, డిజిటల్ వెయింగ్ మెషిన్, అలాగే నగదు లావాదేవీలకు ఉపయోగించిన మూడు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ సుమారు రూ.25,200గా అంచనా వేశారు. ఈ మేరకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : ఎస్పీ**

జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఎఎస్ఐ మణి, హెడ్ కానిస్టేబుళ్లు సాగర్, ఆనంద్ ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అటవీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట

## ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు




**ఏలూరు, జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవుల సంరక్షణ, అభివృద్ధిలో వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఏలూరులోని జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి రాజమహేంద్రవరం ప్రధాన అటవీ సంరక్షణ అధికారి జ్యోతి, జిల్లా అటవీ శాఖాధికారి, వివిధ వన సంరక్షణ సమితుల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పునరుత్పత్తి పథకం కింద చేపడుతున్న పనులు, వెదురు, నీలగిరి, టేకు తోటల నరికివేత కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. వన సంరక్షణ సమితుల సభ్యులకు అందాల్సిన ఆదాయ వాటా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే నరికివేత ఖర్చులు, పునరుత్పత్తి పనులు, సభ్యులకు చెల్లించాల్సిన వాటాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం విడుదల చేయాలని తీర్మానించారు. పర్యావరణ పర్యాటకం, నగర వనాలు, ప్రధాన అటవీ ప్రాంతాల అభివృద్ధి, అటవీ కార్యాలయాల్లో సమావేశ మందిరాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఎజెండాలో చేర్చారు. ధవళేశ్వరంలో కలప, వెదురు

**అభివృద్ధి కేంద్రానికి ఆమోదం:** ఉప ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న కలప, వెదురు ఆధారిత అభివృద్ధి కేంద్రాన్ని రాజమహేంద్రవరం ధవళేశ్వరంలోని ప్రభుత్వ కలప కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. దీని ద్వారా వెదురు, కలప ఆధారిత ఉత్పత్తుల తయారీతో పాటు స్థానిక గిరిజనులు, గ్రామీణ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

**వెదురు ఆధారిత ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం**

వెదురు నరికివేత పనుల్లో గ్రామస్థులు, వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల సభ్యులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించారు.

**రెండు నెలల్లో నరికివేతలకు అనుమతులు**

న్యాయస్థానాల్లో కేసులు ఉన్నాయనే కారణంతో పనులు నిలిపివేయబోమని అధికారులు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నూజివీడు, చాట్రాయి ప్రాంతాల ప్రతిపాదనలను పరిశీలించి, రాబోయే రెండు నెలల్లో అవసరమైన అనుమతులు పొంది నరికివేత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అడవుల రక్షణలో సమితుల బాధ్యత**

అడవులపై ఆక్రమణలు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా వన సంరక్షణ సమితులదేనని అధికారులు స్పష్టం చేశారు. సమితులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ అటవీ భూముల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

**రూ.40 కోట్ల ఆదాయ లక్ష్యం:** జిల్లాలో ప్రస్తుతం మొత్తం 97 ప్లాంటేషన్లు ఉండగా, వాటి ద్వారా సుమారు రూ.40 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని సమావేశంలో వెల్లడించారు. ఇందులో వన సంరక్షణ సమితుల వాటా సుమారు రూ.20 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ నిధులను గ్రామాభివృద్ధి, సామాజిక అవసరాలు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే శాశ్వత పనుల కోసం వినియోగించాలని జిల్లా అటవీ శాఖాధికారి సూచించారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

## పెద్దారెడ్డి నేర చరిత్రకు లెక్కేలేదు: జెసి ప్రభాకర్ రెడ్డి ఆరోపణ


శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం క్రైమ్ జూన్ 27 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైసిపి నాయకులకు లేదని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం అనంతపురంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియా ముందు మాట్లాడారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి నేరచరిత్రకు లెక్కే లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించమన్నారు. వైసిపి పార్టీ నేతలపై ఆయన విరుచుకుపడ్డారు. నిన్నటి పరిణామాలపై టీడీపీ సీనియర్ నేత, అనంతపురం మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత వైసీపీ పాలనలో తాడిపత్రిలో ప్రతిపక్షాలు అడుగు బయటపెట్టలేని పరిస్థితి ఉండేదని, అప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడని వారు ఇప్పుడు నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి హయాంలో తాడిపత్రి వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ఇప్పుడు వారు చేస్తున్న ధర్నాలు కేవలం రాజకీయ నాటకాలని విమర్శించారు. ఎస్పీ కార్యాలయం ముందు మూడు గంటల పాటు వైసీపీ నేతలు నిరసన చేసినా ప్రభుత్వం అడ్డుకోలేదని, కానీ తమ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం లేదని ఆరోపించడం వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని జేసీ మండిపడ్డారు. తాడిపత్రిలో గంజాయి సంస్కృతికి వైసీపీయే కారణమని జెసి సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని, మంగళవారం కోర్టు ముందు వాటిని సమర్పిస్తానని ఆయన ప్రకటించారు. చంద్రబాబు, లోకేష్ అనుమతితోనే ఈ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.



# పుణ్యక్షేత్రంలో భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. భజన మండలి సభ్యులు శనివారం వేకువజామున నిర్వహించిన నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి శ్రీహరి నామస్మరణల మధ్య మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా ప్రారంభ మైంది."గోవింద.. గోవింద.." అంటూ మారుమోగే నామసంకీర్తనతో తిరుపతి వీధులన్నీ భక్తి భావంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు, ప్రముఖ ప్రవచనకర్త చంద్రమోళి, మునినాథరెడ్డి, భాస్కరాచారి, జ్యోతి, వాసుదేవ రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి,, అన్నూరు మునిరత్నమాచారి, పురుషోత్తమ యాదవ్, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి , అరుణమ్మ, జయమ్మ, విజయ కుమారి, అమరావతి, శ్రావణి, పావని, తదితరులు పాల్గొన్నారు.

# కొలంబియా నూతన అధ్యక్షుడికి ప్రధానమంత్రి మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, జూన్ 26:** కొలంబియా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌కొలంబియా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొలంబియా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లాకు హృదయపూర్వక అభినందనలు అంటూ ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా సందేశం పోస్టు చేశారు. భారత్‌కు కొలంబియాతో సన్నిహిత స్నేహ సంబంధాలు ఉన్నాయని, అవి అన్ని రంగాల్లో మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, రానున్న రోజుల్లో రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తానని తెలిపారు. రెండో విడత జరిగిన అధ్యక్ష ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపులో రైట్‌వింగ్ అభ్యర్థి అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా విజయం సాధించారు. కొలంబియా జాతీయ ఎన్నికల మండలి ఆయనను 2026–2030 కాలానికి అధ్యక్షుడిగా ప్రకటించింది. లెఫ్ట్‌వింగ్ కూటమి హిస్టారిక్ పాక్ట్ అభ్యర్థి ఇవాన్ సెపెడా తన ఓటమిని అంగీకరించారు. ప్రాథమిక ఫలితాల్లో అబెలార్డో సుమారు ఒక శాతం ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించినట్లు వెల్లడైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఎన్నికల ప్రచార సమయంలో అబెలార్డోకు బహిరంగ మద్దతు ప్రకటించారు. దేశ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన, నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ వలసల అరికట్టడంలో ఆయన సమర్థ నాయకత్వం చూపగలరని ట్రంప్ ప్రశంసించారు. ఆయనకు తన పూర్తి మద్దతు ఉంటుందని కూడా వెల్లడించారు.

# ప్రభుత్వపాఠశాలలపై పెరిగిన విశ్వాసం

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు నరహరి వరప్రసాద్



**విజయవాడ జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ విద్యారంగంలో స్పష్టమైన సానుకూల మార్పులు కనిపిస్తున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం గణనీయంగా పెరగడం అత్యంత శుభప రిణామమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో లక్షకు పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠ శాలలను విడిచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఒక సాధారణ గణాంకం కాదని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని ఆయన అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లేందుకు తల్లిదండ్రులు పోటీ పడితే, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం కోసం ఆసక్తి చూపుతున్న పరిస్థితి ఏర్పడడం విద్యారంగంలో వచ్చిన గొప్ప మార్పుగా ఆయన అభివర్ణించారు.

# కరెన్సీనోట్లు చెల్లవని చేస్తున్న ప్రచారం అవాస్తవం

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వివరణ

**ముంబయి,జూన్ 27:** మహాత్మా గాంధీ సిరీస్‌లోని 2005కు ముందు ముద్రించినరూ.10, రూ.20, రూ.50, రూ.100 నోట్లు జూన్ 30 తర్వాత చెల్లవంటూ ప్రచారం జరుగుతోంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వాటిని స్వీకరించదంటూ సోషల్ మీడియాలో ఓ మెసేజ్ వైరలవుతోంది. దీంతో పాత నోట్లు ఉన్నవారిలో ఆందోళన నెలకొంది.

ఈ ప్రచారంపై బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధికారికంగా స్పందించింది. తమ పేరుతో ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా అవాస్తవమని, అలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో వివరణ ఇచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా 2005కు ముందు ముద్రించిన మహాత్మా గాంధీ సిరీస్ నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీయేనని గతంలోనే స్పష్టం చేసింది. 2015లో వాటి చలామణి తగ్గిందని, అవసరమైతే వాటిని కొత్త నోట్లతో మార్చుకోవచ్చని సూచించింది. కానీ ఆ నోట్లను రద్దు చేస్తున్నట్లు ఎప్పుడూ ప్రకటించలేదు. కొత్త నోట్లలో అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడం సులభమవుతుందని మాత్రమే ఆర్‌బీఐ పేర్కొంది. పాత నోట్లు చెల్లవన్న ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరోసారి స్పష్టం చేసింది. ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని సూచించింది. అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని తెలిపింది.

# చిన్నారిని చిదిమేసిన ట్రక్కు పట్టివేత

## సినీఫక్కీలో 60 కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్న పోలీసులు

**రాయ్‌పూర్,జూన్ 27:** ఛత్తీస్‌గఢ్‌లో సినిమాను తలపించే ప్రమాదం సంభవించింది. మద్యం మత్తులో ఉన్న ఓ ట్రక్కు డ్రైవర్ 11 ఏళ్ల బాలికను ఢీకొట్టి చంపేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు దాదాపు 60 కిలోమీటర్ల దూరం వెంటాడి అతడిని అరెస్ట్ చేశారు. ఈ ఛేజింగ్ సుమారు రెండు గంటలపాటు కొనసాగింది. మోహ్లా మాన్‌పూర్‌అంబాగఢ్ చౌకీ జిల్లా అదనపు ఎస్పీ పీతాంబర్ పటేల్ తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాజ్‌నంద్‌గావ్‌మాన్‌పూర్ రహదారిపై ఉన్న గుండర్‌దేహి గ్రామంలో ఈ దారుణం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ ట్రక్కు పూనమ్ (11) అనే బాలికను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అయితే డ్రైవర్ ట్రక్కును ఆపకుండా పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు మోహ్లా వైపు వేగంగా పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. మోహ్లా పోలీస్ స్టేషన్ వెలుపల బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ట్రక్కును ఆపేందుకు ప్రయత్నించారు. డ్రైవర్ అక్కడే ఆగి ఉన్న మరో ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టి, పోలీసు బ్యారికేడ్లను బద్దలు కొట్టుకుని ముందుకు దూసుకెళ్లాడు. దాంతో పోలీసులు మాన్‌పూర్‌లోని సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయం వద్ద మరోసారి బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. డ్రైవర్ వాటిని కూడా ఢీకొట్టి, బ్యారికేడ్లలోని కొన్ని భాగాలను ఈడ్చుకుంటూ పట్టణంలోకి ప్రవేశించాడు. ఈ సమయంలో పోలీసులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దాదాపు 60 కిలోమీటర్ల ఉత్కంఠభరితమైన ఛేజింగ్ తర్వాత మహారాష్ట్ర సరిహద్దుకు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోర్కోట్టి గ్రామ సమీపంలో ట్రక్కు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఆగింది. ఈ ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అతడు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి, చికిత్స కోసం మాన్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉన్న ఆ ట్రక్కును స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదంతో ఆగ్రహానికి గురైన గుండర్‌దేహి గ్రామస్థులు, బాలిక మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి రెండు గంటలపాటు రాకపోకలను అడ్డుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీనియర్ పోలీస్ అధికారులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా, పోలీసుల ఛేజింగ్‌కు సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


పొగాకు వేలం కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

# పొగాకును కొనుగోలు చేయకుంటే కఠిన చర్యలు

## కలెక్టర్ పి.రాజాబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త:** పొగాకు కొనుగోలు చేయకుండా కంపెనీలు ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తే(నోబిడ్) కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు హెచ్చరించారు. కొనుగోలు తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర ప్రత్యేకంగా సమావేశం జరిగిన తర్వాత కూడా కంపెనీల ధోరణిలో మార్పు రాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పొగాకు బేలును కొనుగోలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. శనివారం ఆయన ఒంగోలు–1, ఒంగోలు–2 పొగాకు వేలం కేంద్రాలను తనిఖీ చేశారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ బి.విశ్వశ్రీతో కలిసి వేలం జరుగుతున్న తీరును పరిశీలించారు. రైతులతోనూ, కొనుగోలుదారులతోనూ ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు కంపెనీలు ఇష్టానుసారంగా తిరస్కరిస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇక్కడ 140 మిలియన్ టన్నుల వరకు పండించినట్లు చెప్పారు. అధిక ఉత్పత్తిని సాకుగా చూపి కొనుగోలు చేయకుంటే సహించబోమని కంపెనీలకు తేల్చి చెప్పారు. రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం, బోర్డు ముందుకు వచ్చిందని, కంపెనీలు కూడా తమ వంతు బాధ్యత నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు.

పొగాకు కొనుగోలు కోసం ఇప్పుడు ముందుకు వచ్చే కంపెనీలకే వచ్చే ఏడాది కూడా వేలంలో పాల్గొనే అవకావం కల్పిస్తామన్నారు. వచ్చే ఏడాది కేవలం 80 మిలియన్ టన్నుల ఉత్పత్తి వరకే అనుమతి ఉంటుందని, అంతకు మించి పండించవద్దని రైతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు.




## దాయాది పాకిస్థాన్‌ను 7-1 గోల్స్‌తో
# చిత్తు చేసిన భారత్

**లండన్, జూన్ 27:** భారత హాకీ వీరులు... నాలుగు రోజుల వ్యవధిలో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను మరోసారి చిత్తుచేసింది. లండన్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ పురుషుల ప్రొ హాకీ లీగ్ టోర్నీలో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లోభారత్... 7-1 గోల్స్ తేడాతో పాక్‌పై ఘనవిజయం సాధించింది. ఈ వారం మొదట్లో 4-3తో నెగ్గిన భారత్... ఈసారి కూడా మరీ చిత్తుగా ఓడించింది.

మ్యాచ్ ఆరంభం నుంచి భారత్ హాకీ ప్లేయర్లు దూకుడుగా ఆడితే తొలి క్వార్టర్‌లో పాక్ ఆధిక్యం ప్రదర్శించింది. తొమ్మిదో నిమిషంలోనే భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా, దాన్ని హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలచడంలో విఫలమయ్యాడు. మరో నాలుగు నిమిషాలకే పాక్ షాకిచ్చింది. 13వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను అబూ అహ్మద్ గోల్‌గా మలిచి పాక్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. మ్యాచ్ మొత్తంలో పాక్ సాధించిన ఏకైక గోల్ ఇదే.

తొలి క్వార్టర్ పాక్ ఆధిక్యం చాటగా.. ఆ తర్వాత లీడ్ అంతా భారత్‌దే. 20వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను సుఖ్‌జీత్ సింగ్ గోల్‌గా మలచగా, మరో ఆరు నిమిషాలకు లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేశాడు. మొత్తంమీద తొలి 30 నిమిషాల్లోనే భారత్‌కు ఆరు పెనాల్టీ కార్నర్లు లభించగా, రెండింటిని మాత్రమే గోల్‌గా మలిచింది.

ఇక మూడో క్వార్టర్ నాలుగో నిమిషంలో లభించిన మరో పీసీని వైస్ కెప్టెన్ హార్దిక్ సింగ్ గోల్‌గా మలిచాడు. మరో నిమిషం తర్వాత సుఖ్‌జీత్ అందించిన పాస్‌ను రివర్స్ ఫ్లిక్‌తో అభిషేక్ అద్భుతంగా గోల్ సాధించాడు. ఇక 44, 54 నిమిషాల్ల లభించిన బ్యాక్ టు బ్యాక్ పెనాల్టీ కార్నర్లను రాజ్‌కుమార్ పాల్, దిల్‌ప్రీత్ సింగ్ గోల్ చేశారు. దీంతో భారత్ తిరుగులేని 7-1 గోల్స్‌తో దాయాది పాక్‌పై విజయం అందుకుంది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు 15 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. 17 పాయింట్లతో భారత్ 7వ స్థానంలో ఉండగా... ఆడిన 15 మ్యాచ్‌ల్లోనూ ఓడిన పాక్ అట్టడుగుస్థానంలో కొనసాగుతోంది. భారత్ తమ చివరి మ్యాచ్‌ను నేడు ఇంగ్లండ్‌తో ఆడనుంది.

# జర్మనీకి ఈక్వెడార్ షాక్

న్యూయార్క్, జూన్ 27: ఫిఫా ప్రపంచకప్ 2026లో సంచలనం నమోదైంది. నాలుగు సార్లు ప్రపంచ ఛాంపియన్ జర్మనీకి ఈక్వెడార్ షాకిచ్చింది. గ్రూప్-ఈలో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఈక్వెడార్ జట్టు 2-1 గోల్స్ తేడాతో జర్మనీపై విజయం సాధించింది. ఈ గెలుపుతో ఈక్వెడార్ నాకౌట్‌కు దూసుకెళ్లింది. జర్మనీ ఇప్పటికే నాకౌట్‌కు అర్హత సాధించింది.

మ్యాచ్ ప్రారంభమైన తర్వాత జర్మనీ మెరుపు దాడికి దిగింది. రెండో నిమిషంలోనే జర్మనీ ఆటగాడు ఫ్లోరియన్ విర్జ్ అందించిన అద్భుతమైన పాస్‌ను లెరాయ్ సనే గోల్‌గా మలిచాడు. జర్మనీ ప్రపంచకప్ చరిత్రలోనే ఇది రెండో అత్యంత వేగవంతమైన గోల్. అయితే, ఈక్వెడార్ ఏమాత్రం వెనకడుగు వేయలేదు. 9వ నిమిషంలో మిడ్‌ఫీల్డ్‌లో బంతిని అందుకున్న ఈక్వెడార్ యువ ఆటగాడు నిల్సన్ అంగులో సుదూరం నుంచి ఒక అద్భుతమైన లాంగ్‌రేంజ్ షాట్ కొట్టాడు. అది నేరుగా నెట్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ఫస్టాఫ్ ముగిసే సరికి ఇరు జట్లు 1-1తో సమానంగా నిలిచాయి.

రెండో అర్ధభాగంలో జర్మనీ వేగానికి ఈక్వెడార్ బ్రేకులు వేసింది. 77వ నిమిషంలో లభించిన కార్నర్ కిక్‌ను ఈక్వెడార్ చక్కగా వినియోగించుకుంది. కెవిన్ గాల్లోకి లేచి బంతిని ఫ్లిక్ చేయగా అక్కడ సిద్ధంగా ఉన్న గొంజాల్లో ప్లాటా మెరుపు వేగంతో స్పందించి బంతిని గోల్ పోస్ట్‌లోకి నెట్టాడు. దీంతో ఈక్వెడార్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరి నిమిషాల్లో గోల్స్ సమం చేయడం కోసం జర్మనీ సర్వశక్తులూ ఒడ్డింది. కానీ, ఈక్వెడార్ డిఫెండర్లు చక్కగా ఆడుకున్నారు. జర్మనీ ప్రయత్నాలన్నింటినీ తిప్పికొట్టి 2-1తో చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈక్వెడార్ ప్రపంచకప్ గ్రూప్ స్టేజ్ దాటి నాకౌట్ చేరడం ఇది కేవలం రెండో సారి. 2006 మొదటిసారి నాకౌట్ కు అర్హత సాధించింది.





# చరిత్ర సృష్టించిన కాబో వెర్డే

**హూస్టన్, జూన్ 27:** చిన్న దేశం పెద్ద ఆటతో అదరగొడుతున్న కాబో వెర్డే.. ఫిఫా ప్రపంచకప్ 2026లో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క మ్యాచ్‌కూడా గెలవకుండానే.. ఆడుతున్న తొలి సాకర్ వరల్డ్ కప్‌లోనే నాకౌట్‌లో ప్రవేశించింది. స్పెయిన్, ఉరుగ్వేలతో మ్యాచ్‌లను డ్రా చేసిన కాబో వెర్డే... సౌదీ అరేబియాతో జరిగిన మూడో మ్యాచ్‌ను కూడా డ్రాగా ముగించింది. మూడు పాయింట్లతో స్పెయిన్ తర్వాత రెండో స్థానంతో గ్రూప్-హెచ్ నుంచి నాకౌట్ చేరింది. ఈ క్రమంలో ఫిఫా ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు అర్హత సాధించిన అత్యంత చిన్న దేశంగా కాబో వెర్డే రికార్డు కొట్టింది.

### తొలి ఫిఫాలోనే సంచలనం!

సాకర్ వరల్డ్‌కప్‌లో ఆడుతున్నతొలిసారే కాబో వెర్డే అద్భుత ప్రదర్శన కనబరిచింది. స్పెయిన్, ఉరుగ్వే, సౌదీ అరేబియా వంటి జట్లున్న గ్రూప్-హెచ్‌లో అజేయంగా నిలిచింది. ఇప్పటికే స్పెయిన్, ఉరుగ్వే లాంటి బలమైన జట్లను నిలువరించిన కాబో వెర్డే తాజాగా సౌది అరేబియాతో మ్యాచ్‌ను కూడా డ్రా చేసుకుంది. ఈ మ్యాచ్ గోల్ లెస్ డ్రాగా ముగిసింది. ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించకుండానే నాకౌట్‌కు చేరిన జట్టుగానూ కాబో వెర్డే అరుదైన ఘనత సాధించింది. ఇలాంటి సందర్భాలు ఫిఫా చరిత్రలో చాలా అరుదుగా నమోదు అయ్యాయి. 1958లో వేల్స్, 1990లో ఐర్లాండ్, నెదర్లాండ్స్ అలాగే 1998లో చిలీ జట్లు 3 పాయింట్లతో నాకౌట్ దశకు చేరుకున్నాయి.

### గ్రూప్-హెచ్ నుంచి రెండే

ఈ గ్రూప్‌లో స్పెయిన్ టాప్‌లో నిలిచింది. మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఏడు పాయింట్లు సాధించింది. దీంతో నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఆ తర్వాత స్థానంలో ఉన్న కాబో వెర్డే కూడా రౌండ్ 32కు క్వాలిఫై అయ్యింది. దీంతో ఈగ్రూప్ నుంచి స్పెయిన్, వెర్డే జట్లు నాకౌట్‌కు వెళ్లగా, రెండు సార్లు ఛాంపియన్ ఉరుగ్వే, సౌది అరేబియా ఇంటిబాట పట్టాయి.



# యుఎస్ ఓపెన్‌లో భారత్ షట్లర్ల జోరు

**కాలిఫోర్నియా, జూన్ 27:** యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు జోరు చూపుతున్నారు. యువ షట్లర్ రౌనక్ చౌహాన్ సంచలనం సృష్టించాడు. కిడాంబి శ్రీకాంత్ తో కలిసి పురుషుల సింగిల్స్ విభాగంలో సెమీస్‌కు దూసుకెళ్లాడు. మహిళల సింగిల్స్‌లోనూ దేవికా సిహాగ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 18 ఏళ్ల యువ షట్లర్ రౌనక్ చౌహాన్ సంచలనాల మోత మోగిస్తున్నాడు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్, 6వ ర్యాంకర్ టియెన్ చెన్‌ను వరుస గేమ్‌ల్లో ఓడించిన రౌనక్.. క్వార్టర్స్‌లోనూ అదే దూకుడు చూపాడు. కేవలం 38 నిమిషాల్లోనే ఇజ్రాయెల్ టాప్ ప్లేయర్ మిషా జిల్బెర్‌మన్‌ను చిత్తు చేశాడు. వరుస గేమ్‌ల్లో 23-21, 21-11 తేడాతో విజయం సాధించి తొలిసారి మెగా టోర్నీ సెమీస్‌లో అడుగు పెట్టాడు.

ఇక ఏస్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ మూడు సెట్ల హోరాహోరీ పోరులో చైనీస్ తైపీ ఆటగాడు లియావో జైఫుపై గెలుపొందాడు. తొలి గేమ్‌ను నెగ్గిన శ్రీకాంత్... రెండో గేమ్‌లో తలపడబడ్డాడు. ఇదే అదనుగా లియావో 21-12తో నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఇక ఫలితం తేల్చే మూడో గేమ్‌ను 21-18తో ముగించి... నాలుగో సీడ్ ఒకిమోటో(జపాన్)తో సెమీస్ పోరుకు సిద్ధమయ్యాడు. మహిళల సింగిల్స్‌లో దేవిక మరోసారి నిలకడైన ప్రదర్శనతో జపాన్ క్రీడాకారిణి రికో గుంజిని 22-20, 21-19 తేడాతో ఓడించింది. సెమీఫైనల్లో డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ క్రిస్టోఫర్సన్‌తో తలపడనుంది.

# ఆసియా క్రీడలకు సిద్ధమవుతున్న నీరజ్ చోప్రా

**న్యూఢిల్లీ, జూన్ 27:** భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా... జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల్లో బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు భారత అథ్లెటిక్స్ సమాఖ్య సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అదిల్లే సుమరివాలా ధృవీకరించారు. ఈ ఆసియా క్రీడలు సెప్టెంబర్‌లో జపాన్‌లో జరగనున్నాయి. గత ఏడాది టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు ముందు నీరజ్ చోప్రా గాయపడ్డాడు. అప్పటినుంచి పోటీలకు దూరంగా ఉన్నాడు. గాయం నుంచి కోలుకుని ఇటీవలే దోహ్ డైమండ్ లీగ్ బరిలోకి దిగిన నీరజ్ చోప్రా మెడల్ సాధించడంలో విఫలమయ్యాడు. అతను 85.69 మీటర్లు త్రో విసిరి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నీరజ్ చోప్రా గాయం నుంచి పూర్తి స్థాయిలో కోలుకున్నాడని, ఆసియా క్రీడల్లో మరోసారి పతకంతో మెరుస్తాడని సుమరివాలా ఆశాభావం వ్యక్తం చేశాడు.

# శ్రీలంకపై భారత్-ఏ జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం


**గాలే, జూన్ 27:** గాలేలో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్ట్‌లో భారత బౌలర్లు జోరు చూపారు. శ్రీలంక-ఏ తొలి ఇన్నింగ్స్‌ను 330పరుగులకే కుప్పకూల్చారు. యువ బౌలర్ అకీబ్ నబీ 4 వికెట్లు తీసి శ్రీలంక పతనాన్ని శాసించాడు. దీంతో భారత్-ఏకు 160 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధి.క్యం లభించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్-ఏ మూడో రోజు ఆటముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 48 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్(7) రిటైర్డ్‌హర్ట్ కాగా.... ఆయుష్ పాండే(20 నాటౌట్), దేవ్‌దత్ పడిక్కల్(20 నాటౌట్) క్రీజ్‌లో నిలిచారు.

ఓవర్ నైట్ స్కోర్ రెండు వికెట్లకు 113 పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక-ఏను యశ్ ఠాకూర్(2/51) దెబ్బకొట్టాడు. అర్ధశతకంతో విసిగించిన నువనిందు ఫెర్నాండో(84)ను ఔట్ చేసిన ఠాకూర్ వికెట్ల వేటకు తెరతీశాడు. మరో ఎండ్‌లో అంజల బండార(70)ను వెనక్కి పంపిన అకీబ్ నబీ.. లోయర్ ఆర్డర్ పనిపట్టాడు. నబీ ధాటికి శ్రీలంక-ఏ తొలి ఇన్నింగ్స్‌లో330 పరుగులకే ఆలౌటైంది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఫెర్నాండో 84 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బండారా, అరాచిగే అర్ధసెంచరీతో రాణించడంతో శ్రీలంక-ఏ ఫాలోఆన్ తప్పించుకుంది. భారత బౌలర్లలో నబీ 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. యష్ ఠాకూర్, హర్ష్ దూబే చెరో రెండు వికెట్లు తీశారు.

# ఎఫ్టీయేల జోష్‌తో టెక్స్‌టైల్ రంగం

**న్యూఢిల్లీ,జూన్ 27:** భారత్ వివిధ దేశాలతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఎఫ్‌టీఏలు, పోటీ దేశమైన బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ, సామాజిక అస్థిరతతో దేశీయ టెక్స్‌టైల్ పరిశ్రమకు కొత్త ఊపు లభించింది. విస్తరణ, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఆధునికీకరణ కోసం టెక్స్‌టైల్ కంపెనీలు భారీగా మూలధనం సమీకరించేందుకు స్టాక్ మార్కెట్‌కు వస్తున్నాయి. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ఇప్పటికే ఐదు టెక్స్‌టైల్ కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.500 కోట్లకు పైగా సమీకరించేందుకు దరఖాస్తులు సమర్పించాయి. వీటిలో 3 కంపెనీలు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో, మరో రెండు కంపెనీలు ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నాయి. ఆల్పైన్ టెక్స్‌వర్ల్డ్, ఆస్థా స్పిన్‌టెక్స్, టీసీ టెర్రీ టెక్స్‌ట్ కంపెనీలు ఐపీఓలు తీసుకురానుండగా శ్రీధర్ స్పిన్నర్స్, శ్రీరామ్ ట్విస్టెక్స్ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు, మూలధన సబ్సిడీలు, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తున్నాయి. భారత్ టెక్స్‌టైల్ మార్కెట్ పరిమాణాన్ని 2030 నాటికి 350 బిలియన్ డాలర్లకు పెంచాలని కేంద్రలక్ష్యంగా ఉంది.

ఇందుకు ఎగుమతులు వార్షికంగా 22 శాతం, దేశీయ డిమాండ్ 10 శాతం చొప్పున పెరుగుతాయని




# ఐపిఒలతో 500కోట్ల సమీకరణకు రెడీ

అంచనా వేస్తోంది. ప్రపంచ వస్త్రఎగుమతుల్లో భారత్ వాటా కేవలం 4 నుంచి 5శాతం మాత్రమే ఉండటంతో, చైనాపై ఆధారాన్ని తగ్గించాలనుకుంటున్న అంతర్జాతీయ బ్రాండ్ల నుంచి భారత్‌కు మరింత వ్యాపార అవకాశాలు లభించే అవకాశం ఉందని అంచనా. ఎఫ్‌టీఏలతో కొత్త ఆశలుయూకే, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ప్రతిపాదిత ఎఫ్‌టీఏలుఅమల్లోకి వస్తే భారత టెక్స్‌టైల్ రంగానికి దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు భావిస్తున్నారు.

గత ఐదేళ్లుగా యూరప్, యూకే మార్కెట్లలో 9 నుంచి 12 శాతం దిగుమతి సుంకాల కారణంగా భారత టెక్స్‌టైల్ రంగం ఇబ్బందులు ఎదుర్కొంది. తాజా ఎఫ్‌టీఏలతో పరిస్థితి పూర్తిగా మారింది. స్వతంత్ర మార్కెట్ విశ్లేషకుడు అరుణ్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. గుజరాత్‌కు చెందిన టెక్స్‌టైల్ కంపెనీలు సోలార్ ప్రాజెక్టులు, మూలధన పెట్టుబడులపై పన్ను రాయితీల వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలతో లాభపడుతున్నాయని తెలిపారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న సామాజిక అశాంతి, ఆర్థిక మందగమనం భారత టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రపంచ మార్కెట్లో తమ వాటాను పెంచుకునే అవకాశంగా మారిందన్నారు. చైనాలో తయారీ వ్యయాలు పెరగడం, ఎగుమతులపై ఆంక్షలు ఉండటంతో భారత ఎగుమతిదారులకు అదనపు ప్రయోజనం కలుగుతోందని, దీంతో అనేక కంపెనీలు మరింత వ్యవస్థీకృతంగా ఎదిగి స్టాక్ మార్కెట్ లోకి అడుగుపెడుతున్నాయని పేర్కొన్నారు.

# ఎంఎస్ఎంఇ రంగానికి 25 లక్షల కోట్ల రుణపరపతి లోటు



## డెల్లాయిట్ అధ్యయన నివేదిక

**న్యూఢిల్లీ,జూన్ 27:** భారత ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల లోటు సుమారు రూ.25 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు డెల్లాయిట్ అధ్యయన నివేదిక తెలిపింది. ఈ రంగం దేశ జీడీపీలో చేస్తున్న వాటా, అవసరమైన క్రెడిట్‌టుజీడీపీ నిష్పత్తిని పరిగణనలోకి తీసుకుంటే ఈ లోటు రూ.50 లక్షల కోట్లకు మించి ఉండే అవకాశం ఉందని పేర్కొంది భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక వృద్ధిని సాధించాలంటే ఆర్థిక సేవల విస్తరణతో పాటు చిన్న వ్యాపారాలకు రుణాల కేటాయింపును పెంచడం అత్యంత అవసరమని డెలాయిట్ అభిప్రాయపడింది.

డిజిటల్ చెల్లింపుల్లో భారీ పురోగతిదేశంలో ఆర్థిక సేవల విస్తరణలో గణనీయమైన పురోగతి నమోదైందని నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం దేశంలోని 89 శాతం మంది పెద్దలకు బ్యాంకు ఖాతాలు ఉండగా, యూపీఐ ద్వారా ప్రతి నెల 20 బిలియన్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్‌టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు సగం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని పేర్కొంది. దేశంలో 16 శాతం బ్యాంకు ఖాతాలు క్రియాశీలంగా లేవని, కేవలం 15 శాతం మంది మాత్రమే అధికారిక రుణాలను వినియోగిస్తున్నారని తెలిపింది. ప్రపంచ సగటు 24 శాతం కాగా, భారతదేశంలో ఈ సంఖ్య చాలా తక్కువగా ఉందని పేర్కొంది. బీమా విస్తరణ జీడీపీలో 3.7 శాతంగా ఉండగా, ఇది ప్రపంచ సగటులో సగానికి సమానమని వెల్లడించింది. ఎంఎస్ఎంఈలకు నగదు ప్రవాహం ఆధారిత రుణాలపై దృష్టిఆర్థిక సమ్మిళితతను మరింత బలోపేతం చేయాలంటే విధానపరమైన సంస్కరణలు అవసరమని నివేదిక సూచించింది. అకౌంట్ అగ్రిగేటర్ వ్యవస్థ ద్వారా నగదు ప్రవాహం ఆధారిత ఎంఎస్ఎంఈ రుణాలను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది.

చిన్న వ్యాపారులు, దుకాణదారులు, కాంట్రాక్టర్లు, కళాకారులు తదితరులకు రుణాలు సులభంగా, తక్కువ ఖర్చుతో లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. రుణాల ప్రాప్యతను పెంచడం, బీమా సేవలను విస్తరించడం, ఆర్థిక అవగాహనను పెంపొందించడం, డిజిటల్ సేవల ఉన్న అంతరాలను తగ్గించడం వంటి చర్యలు తీసుకుంటేనే ఆర్థిక సమ్మిళితత నిజమైన ఆర్థిక భాగస్వామ్యం, స్థిరమైన వృద్ధి, ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని డెలాయిట్ నివేదిక స్పష్టం చేసింది. గ్రామీణ, అర్ధపట్టణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆర్థిక సేవలను విస్తరించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త వృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది.

# ఇండియా కమర్షియల్ ప్రాజెక్టులపైనే ఇన్వెస్టర్ల ఫోకస్

## నైట్‌ఫ్రాంక్ ఇండియా సర్వే నివేదిక

**ముంబయి,జూన్ 27:** దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో తగ్గినప్పటికీ రియాల్టీలో బలహీనతకు సంకేతం కాదని, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల ప్రభావమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది తొలి అర్ధభాగంలో రియల్ ఎస్టేట్ రంగంలో మొత్తం 1.13 బిలియన్ డాలర్ల ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 1.47 బిలియన్ డాలర్లతో పోలిస్తే 23 శాతం తగ్గుదల కనిపించింది. ఈ తగ్గుదలకు ప్రపంచవ్యాప్తంగా అధిక వడ్డీ రేట్లు, ద్రవ్య లభ్యత తగ్గడం, అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాల మధ్య రాబడుల వ్యత్యాసం తగ్గడం వంటి అంశాలు కారణమని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజాల్ వెల్లడించారు. పెట్టుబడిదారుల దృష్టి ప్రధానంగా ఆఫీస్ విభాగంపైనే కేంద్రీకృతమైంది. మొత్తం పెట్టుబడుల్లో 89 శాతం వాటా కార్యాలయ భవనాలకే దక్కింది. ఈ విభాగంలో పెట్టుబడులు గత ఏడాదితో పోలిస్తే 33 శాతం పెరిగి దాదాపు 998 మిలియన్ డాలర్లకు చేరాయి.

గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బహుళజాతి సంస్థలు, దేశీయ కంపెనీల నుంచి కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. ఇప్పటికే నిర్మాణం పూర్తయి అద్దె ఆదాయం అందిస్తున్న కార్యాలయ భవనాలపైనే పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపారు. మొత్తం కార్యాలయ పెట్టుబడుల్లో 75 శాతం పూర్తయిన ఆస్తులకే వెళ్లగా, గత ఏడాది ఇదే వాటా 53 శాతంగా ఉంది. స్థిరమైన ఆదాయం, తక్కువ రిస్క్




కలిగిన ఆస్తులపై పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. నివాస గృహాల విభాగంలో మాత్రం పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి. 2025 తొలి అర్ధభాగంలో 297 మిలియన్ డాలర్ల పెట్టుబడులు నమో దవగా, ఈ ఏడాది అదే కాలంలో అవి 128 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గృహాల డిమాండ్ బలంగానే ఉన్నప్పటికీ, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులపై పెట్టుబడిదారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

నగరాల వారీగా చూస్తే ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతం 411 మిలియన్ డాలర్ల పెట్టుబడులతో తొలి స్థానంలో నిలిచింది. తర్వాత పుణె, చెన్నై నగరాలు నిలిచాయి. మొత్తంగా చూస్తే, రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్టర్ల వ్యూహం స్థిరమైన ఆదాయం, నాణ్యమైన ఆస్తులు, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టుల వైపు మళ్లినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక స్పష్టం చేసింది.

# రికార్డు స్థాయికి ఐటిసి వ్యాపారం

**ముంబయి,జూన్ 27:** నాన్‌సిగరెట్ ఎఫ్ఎంసీజీ వ్యాపారంలో ఐటిసి మరో రికార్డు సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈకేటగిరీ కంపెనీ ఉత్పత్తులపై కస్టమర్లు చేసిన మొత్తం ఖర్చు 37వేల కోట్లను దాటింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 9 శాతం పెరుగుదలగా సంస్థ వెల్లడించింది. ఐటిసి నివేదిక ప్రకారం సంస్థకు చెందిన 30కి పైగా స్వదేశీబ్రాండ్లు దేశవ్యాప్తంగా దాదాపు 28 కోట్ల కుటుంబాలకు చేరుతున్నాయి. ఈ బ్రాండ్లపై వినియోగదారుల వార్షిక వ్యయం 37వేల కోట్లకు పైగా నమోదైందని తెలిపింది. ఆశీర్వాద్, బింగో, సన్‌ఫీస్ట్, యిప్పీ, మంగళదీప్ వంటి ప్రముఖ బ్రాండ్లతో కూడిన నాన్‌సిగరెట్ ఎఫ్ఎంసీజీ విభాగం గత ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 100 కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, వ్యక్తిగత సంరక్షణ, సౌకర్యవంతమైన వినియోగం, ప్రీమియం ఉత్పత్తుల విభాగాల్లో ఈ కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టినట్లు ఐటీసీ తెలిపింది. సంస్థ లైఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సెంటర్ పరిశోధనలు, ఉత్పత్తుల అభివృద్ధి బృందాల సహకారంతో ఈ ఆవిష్కరణలు జరిగాయని వెల్లడించింది.

# అనిల్ అంబాని సెటిల్‌మెంట్ దరఖాస్తు తిరస్కరించిన సెబీ

**ముంబయి,జూన్ 27:** పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు మరో షాక్ తగిలింది. రూ.6,526కోట్ల నిధుల మళ్లింపువ్యవహారంలో సెటిల్‌మెంట్ కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తులను సెబీ తిరస్కరించింది. ఇంజినీరింగ్ కాంట్రాక్టర్ సీఎల్ఈ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన రూ.6,526కోట్ల ఆర్థిక ఎక్స్‌పోజర్ కేసులో ఈనిర్ణయం తీసుకుంది. ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఇదే అంశంపై విచారణ జరుపుతున్నందున ప్రస్తుతం సెటిల్‌మెంట్‌కు అవకాశం లేదని సెబీ స్పష్టం చేసినట్లు సమాచారం.

ఈ వ్యవహారంలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిస్టింగ్ నిబంధనలు, మోసపూరిత మరియు అన్యాయ వాణిజ్య పద్ధతుల నిబంధనలు,



సంబంధిత పార్టీ లావాదేవీలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిందని సెబీ ఆరోపిస్తోంది. కంపెనీ నిధులను దుర్వినియోగం చేశారనే అభియోగాలు కూడా ఉన్నాయి. 2025 సెప్టెంబరులో సెబీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. 2018 నుంచి వసూలు కాకుండా ఉన్న రూ.6,526కోట్లను వడ్డీతో సహా కంపెనీకి తిరిగి చెల్లించాలని ఆనోటీసులో పేర్కొంది. వడ్డీతో కలిపితే మొత్తం రికవరీ మొత్తం దాదాపు రెట్టింపయ్యే అవకాశముందని తెలుస్తోంది. దాదాపు పదేళ్ల కాలంలో సీఎల్ఈకు సుమారు 17,670కోట్లు మళ్లించారని, అందులో కనీసం రూ.11,200 కోట్లు రిలయన్స్ ఏడీఏ గ్రూప్‌కు చెందిన సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు సెబీ ఆరోపించింది. సీఎల్ఈ పూర్తిగా స్వతంత్ర సంస్థేనని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గతంలో స్పష్టం చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో బాంబే హైకోర్టు మధ్యవర్తిత్వ కేంద్రంలో సీఎల్ఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు తెలిపింది.

# కోటక్ బ్యాంకు సిఇఒగా తప్పకుంటున్న వాస్వానీ

**ముంబయి,జూన్ 27:** కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఎండీ, సీఈఓ అశోక్ వాస్వానీ తన ప్రస్తుత పదవీకాలం ముగిసిన తర్వాత మరోసారి బాధ్యతలు చేపట్టబోనని బోర్డుకు తెలియజేశారు. ఆయన ప్రస్తుత పదవీ కాలం 2026 డిసెంబర్ 31తో ముగియనుంది. వ్యక్తిగత కారణాల వల్ల తిరిగి నియామకం కోరుకోవడం లేదని వాస్వానీ వెల్లడించినట్లు బ్యాంక్ శనివారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఇచ్చిన నివేదికలో తెలిపింది. ఆయన నిర్ణయాన్ని గౌరవించిన బోర్డు, కొత్త మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంపిక కోసం వారసత్వ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు వెల్లడించింది. నియంత్రణ సంస్థల నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా కొత్త సీఈఓ నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని బ్యాంక్ స్పష్టం చేసింది. వాస్వానీ పదవీకాలం ముగియడానికి ఇంకా ఆరు నెలలకుపైగా సమయం ఉండటంతో, వారసుడి ఎంపికకు బ్యాంక్‌కు తగినంత సమయం లభించనుంది. ఈ ప్రకటన నేపథ్యంలో సోమవారం కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు మార్కెట్లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. గత 52 వారాల్లో ఈ షేరు రూ.345.50 నుంచి రూ.453.20 మధ్య ట్రేడైంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి



**తణుకు, జూన్ 27 ( ప్రభాత వార్త) :** మాదక ద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని తణుకు మండల న్యాయ సేవల కమిటీ అధ్యక్షురాలు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. ఆశీర్వాదం పాల్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తణుకులోని శ్రీ ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాలలో మండల న్యాయ సేవల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళనకరంగా పెరుగుతోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై కఠిన శిక్షలు అమలులో ఉన్నాయని, సిగరెట్లు, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. న్యాయవాది పోణంగి శ్రావణి సమీర మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ వ్యసనం కూడా విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని, తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. డాక్టర్ నల్లమిల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైన వారు చికిత్స కోసం ముందుకు వస్తే మండల న్యాయ సేవల సంస్థ ద్వారా ఉచితంగా వ్యసన విముక్తి కేంద్రాల్లో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పాల మల్లికార్జునరావు మాట్లాడుతూ వైద్యుల సలహా మేరకే మందులు వినియోగించాలని, మత్తు ప్రభావం కలిగించే ఔషధాలను స్వేచ్ఛగా ఉపయోగించరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నార్కెడిమిల్లి తులసి రాధ, న్యాయవాదులు, ఎక్సైజ్, డ్రగ్ శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, పారా లీగల్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# అటవీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట

## ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు

**ఏలూరు, జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవుల సంరక్షణ, అభివృద్ధిలో వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఏలూరులోని జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి రాజమహేంద్రవరం ప్రధాన అటవీ సంరక్షణ అధికారి జ్యోతి, జిల్లా అటవీ శాఖాధికారి, వివిధ వన సంరక్షణ సమితుల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పునరుత్పత్తి పథకం కింద చేపడుతున్న పనులు, వెదురు, నీలగిరి, టేకు తోటల నరికివేత కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. వన సంరక్షణ సమితుల సభ్యులకు అందాల్సిన ఆదాయ వాటా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే నరికివేత ఖర్చులు, పునరుత్పత్తి పనులు, సభ్యులకు చెల్లించాల్సిన వాటాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం విడుదల చేయాలని తీర్మానించారు. పర్యావరణ పర్యాటకం, నగర వనాలు, ప్రధాన అటవీ ప్రాంతాల అభివృద్ధి, అటవీ కార్యాలయాల్లో సమావేశ మందిరాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఎజెండాలో చేర్చారు.

**ధవళేశ్వరంలో కలప, వెదురు అభివృద్ధి కేంద్రానికి ఆమోదం**

ఉప ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న కలప, వెదురు ఆధారిత అభివృద్ధి కేంద్రాన్ని రాజమహేంద్రవరం ధవళేశ్వరంలోని ప్రభుత్వ కలప కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. దీని ద్వారా వెదురు, కలప ఆధారిత ఉత్పత్తుల తయారీతో పాటు స్థానిక గిరిజనులు, గ్రామీణ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

**వెదురు ఆధారిత ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం**

వెదురు నరికివేత పనుల్లో గ్రామస్థులు, వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల సభ్యులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించారు.

**రెండు నెలల్లో నరికివేతలకు అనుమతులు**

న్యాయస్థానాల్లో కేసులు ఉన్నాయనే కారణంతో పనులు నిలిపివేయబోమని అధికారులు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నూజివీడు, చాట్రాయి ప్రాంతాల ప్రతిపాదనలను పరిశీలించి, రాబోయే రెండు నెలల్లో అవసరమైన అనుమతులు పొంది నరికివేత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అడవుల రక్షణలో సమితుల బాధ్యత**

అడవులపై ఆక్రమణలు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా వన సంరక్షణ సమితులదేనని అధికారులు స్పష్టం చేశారు. సమితులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ అటవీ భూముల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.



**రూ.40 కోట్ల ఆదాయ లక్ష్యం**

జిల్లాలో ప్రస్తుతం మొత్తం 97 ప్లాంటేషన్లు ఉండగా, వాటి ద్వారా సుమారు రూ.40 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని సమావేశంలో వెల్లడించారు. ఇందులో వన సంరక్షణ సమితుల వాటా సుమారు రూ.20 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ నిధులను గ్రామాభివృద్ధి, సామాజిక అవసరాలు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే శాశ్వత పనుల కోసం వినియోగించాలని జిల్లా అటవీ శాఖాధికారి సూచించారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

# జిల్లాలో పల్స్ పోలియోకు పటిష్ట ఏర్పాట్లు...

## ఒక్క చిన్నారి కూడా మిస్ కాకూడదు - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** జిల్లాలో నేడు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేసి, 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన సమీక్షించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో పోలియో నిర్మూలన జరిగినప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలో పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తత ఎంతో అవసరమన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి ఏడాది పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. జూన్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని, ఆదివారం బూత్‌లలో పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు సోమ, మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాక్సిన్ అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఏ ఒక్క చిన్నారి మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 1,74,756 మంది 0--5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 1,151 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 5,520 మంది అధికారులు, సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేసి ప్రయాణాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించాలని సూచించారు. వలస కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల కుటుంబాలు, గ్రామాల చివర గుడారాల్లో నివసించే కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే వ్యాక్సిన్ నిల్వ, రవాణా, కోల్డ్ చైన్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లాలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో నూరు శాతం లక్ష్యాన్ని సాధించి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని అన్ని శాఖలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జూమ్ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీతాభాయి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుదాలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పి. సూర్యనారాయణ, డీపీవో కె. అనురాధ, డీఈవో ఇ. నారాయణ, డిఆర్డిఎ పి.డి. ఎమ్మెస్సీస్ వేణుగోపాల్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎన్.వి. అరుణకుమారి, జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు. మంగపతిరావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి. శ్రీలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ముద్రగడను పరామర్శించిన ముదునూరి

**నరసాపురం జూన్ 27 ప్రభాతవార్త** హైదరాబాద్ లో సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి మరియు వైస్సార్సీపీ పిఎసి సభ్యులు మరియు సీనియర్ నాయకులు, గౌరవనీయులు ముద్రగడ పద్మనాభం ని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు మాజీ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణు , ఎమ్మెల్సీ కవురు శ్రీను కలిసి పరామర్శించారు. అనంతరం వారి కుమారులు ప్రత్తిపాడు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి ముద్రగడ గిరి ని కలిసి , ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి వారిని అడిగి తెలుసుకున్నారు ,వారు త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపాలని ఆశిస్తున్నాని ధైర్యం చెప్పారు

# జనసేన నిర్మాణ సారథుల సమావేశం

## పాల్గొన్న నరసాపురం ఎమ్మెల్ఏ బొమ్మిడి నాయకర్



**నరసాపురం: జూన్ 27 ప్రభాత వార్త** మంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్ హాల్ వేదికగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ అధ్యక్షతన 'జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ' అత్యున్నత స్థాయి కార్యాచరణ సమావేశం శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. పార్టీ సంస్థాగత బలోపేతం మరియు క్షేత్రస్థాయిలో నాయకత్వ నిర్మాణం లక్ష్యంగా జరిగిన ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ కమిటీ సభ్యులతో కలిసి పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ దార్శనికతకు అనుగుణంగా, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యతపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఇదే సభా ప్రాంగణంలో, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులుగా అధిష్టానం ద్వారా నియమితులైన బొమ్మిడి నాయకర్ ని నెల్లూరు పార్లమెంట్ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు . జనసేనాని ఆశయ సాధనలో సమిష్టిగా పనిచేసి, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# పెళ్లి కాని నిర్వాసిత కుటుంబ ఆడ పిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలి

## పోలవరం తహసీల్దార్ ఆఫీస్ వద్ద బాధితుల ధర్నా - డీటీ కి వినతిపత్రం అందజేసిన మహిళలు



**పోలవరం, జూన్ 27 ( ప్రభాత వార్త)** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలలోని వివాహం కాని ఆడపిల్లలకు నిబంధనల ప్రకారం పునరావాస ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మహిళా ప్రతినిధులు, బాధితులు పోలవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ముందు బైఠాయించి, 18 ఏళ్ల లోపు అమ్మాయిలందరికీ ప్యాకేజీ వర్తింపజేసి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించిన సమయంలో పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల పరిధిలో వివాహం కాని, 18 ఏళ్ల లోపు వయసున్న అమ్మాయిలు 375 మంది ఉన్నారని, వీరంతా ప్యాకేజీ కోసం ఏళ్ల తరబడి ఆందోళన చేస్తున్నారని ప్రతినిధులు తెలిపారు. అయితే ఇటీవల కేవలం 40 మందికి మాత్రమే నోటీసులు ఇచ్చి తహసీల్దార్ కార్యాలయానికి రావాలని అధికారులు పేర్కొన్నారని మండిపడ్డారు. తీరా కార్యాలయానికి వస్తే బాధ్యతలు ఎవరికి అప్పగించారో తెలియకుండా గందరగోళం సృష్టించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తహసీల్దార్ సెలవులో ఉండటంతో, జంగారెడ్డిగూడెం నుండి వచ్చిన ఇన్‌చార్జ్ తహసీల్దార్ ప్రతినిధికి, పోలవరం డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) కు బాధితులు వినతిపత్రం సమర్పించారు. ప్యాకేజీ రాని 375 మంది బాధితులను ఒకే చోటికి పిలిచి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, ఈ విషయమై ఐటీడీఏ వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత అమ్మాయిలందరికీ ఒకేసారి నోటీసులు జారీ చేసి, ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ ప్రకారం తక్షణమే పరిహారం అందించాలని వినతిపత్రంలో కోరారు.

# నరసాపురం సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి పర్యవేక్షణ



**నరసాపురం జూన్ 27 ప్రభాతవార్త** ఉమ్మడి పశ్చిమ జిల్లా న్యాయమూర్తి మరియు చైర్మన్ ఎస్. శ్రీదేవి ఈ రోజు సాయంత్రం నర్సాపురం ఉప కారాగారాన్ని ఆకస్మికగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు , ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. జైలు ప్రాంగణాన్ని పరిశీలించారు. వంటశాల పరిశుభ్రతను, ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయని జైల్ సిబ్బందిని అభినందించారు. జిల్లా జడ్జి గారితో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీ లక్ష్మీ నరసాపురం పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ . వాసంతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి ,ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు జి. శివాజీ చక్రవర్తి, ఆర్. పుల్లాజీ, పి.ఎల్.వి ప్రభాకరరావు పాల్గొన్నారు



# జూన్ 28 నుంచి మూడు రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి




**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం భీమవరం ప్రకాష్ చౌక్ నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 28 నుంచి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 1.75 లక్షల మంది 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 1,151 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 1,063 స్థిర కేంద్రాలు, 52 మొబైల్ బూత్‌లు, 36 ట్రాన్సిట్ బూత్‌లు ఉండగా, కార్యక్రమ నిర్వహణకు 4,518 మంది వైద్య సిబ్బంది సేవలందించనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వలస కూలీల పిల్లలను గుర్తించి వారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అవగాహన ర్యాలీ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజలకు నేరుగా అవగాహన కల్పిస్తూ, ఆదివారం సమీపంలోని పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి రెండు చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీతాభాయి మాట్లాడుతూ, ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవిబాబు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సుధాలక్ష్మి, వైద్య అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ట్రైనీ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ మస్తానయ్య

## 75 మంది బైండోవర్,731 మద్యం బాటిళ్లు స్వాధీనం

**నూజివీడు, జూన్ 27 ( ప్రభాత వార్త)** నూజివీడు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం అమ్మకాల నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీ.ఐ ఏ.మస్తానయ్య హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం విక్రయాలు, గొలుసు దుకాణాల నిర్వహణ, నిబంధనల ఉల్లంఘనలను అరికట్టడంతో పాటు ప్రజలకు చట్టబద్ధమైన, పారదర్శకమైన మద్యం విక్రయ వ్యవస్థను అందించేందుకు నిరంతరం ప్రత్యేక దాడులు, ఆకస్మిక తనిఖీలు, నిఘా చర్యలు చేపడుతోందని సి .ఐ మస్తానయ్య తెలిపారు. స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 96 గొలుసు దుకాణాలపై కేసులు నమోదు చేసి, 96 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే 731 మద్యం బాటిళ్లను స్వాధీనం (సీజ్) చేసామని, ప్రజాశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 75 మందిని సంబంధిత తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి లైసెన్స్ పొందిన మద్యం దుకాణంలో పర్మిట్ రూమ్ నిర్వహణకు అనుమతి ఉందని, పర్మిట్ రూమ్‌లో మద్యం సేవించడం మాత్రమే చట్టబద్ధమని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 09 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.
అదేవిధంగా, ప్రతి మద్యం బాటిల్ విక్రయాన్ని ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా క్యూ. ఆర్. కోడ్ స్కాన్ చేసిన అనంతరమే వినియోగదారులకు విక్రయిస్తున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రతి విక్రయం డిజిటల్‌గా నమోదు కావడంతో పారదర్శకత పెరగడమే కాకుండా, అక్రమ మద్యం విక్రయాలను సమర్థవంతంగా నియంత్రించడం జరుగుతోందన్నారు.
అక్రమ మద్యం విక్రయాలు, గొలుసు దుకాణాల నిర్వహణ, అధిక ధరలకు విక్రయాలు, నిబంధనల ఉల్లంఘనలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానంతో ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అక్రమ మద్యం విక్రయాలు, అధిక ధరలకు విక్రయాలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో అక్రమ మద్యం నిర్మూలన, చట్టబద్ధమైన మద్యం విక్రయాల పర్యవేక్షణ వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు ఎక్సైజ్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని వివరించారు.



# అక్రమ కోడిగుడ్ల రవాణా కాంట్రాక్టర్ను రద్దు చేయాలి

**నూజివీడు, జూన్ 27 ప్రభాతవార్త:** అంగన్వాడీలలో, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్ లో సరుకులు, కోడిగుడ్లు, విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టకుండా కొంతమంది అధికారులు సహకారంతో సిబ్బంది కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారు. ఈ విషయం ఇటీవల తేటతెల్లమైంది. అక్రమంగా తరలిస్తున్న కోడిగుడ్ల వ్యాన్ ను మంత్రి పార్థసారథి పట్టుకోవడంతో ఈ విషయం వెలుగు లోనికి వచ్చింది. నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం బియ్యం, కోడిగుడ్లు పక్కదారి పడుతున్నాయి. సంబంధిత అధికారులు వీటిని నియంత్రించాల్సి ఉండగా వారు మీనామేషాలు లెక్కిస్తున్నారు. పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు , పాఠశాలలో కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ పలు అక్రమాలకు పాల్పడుతుండటం పై కోడిగుడ్లు సరఫరా అస్తవ్యస్తంగా కొనసాగుతుంది. పలు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు గుడ్లు సరఫరా చేయకుండానే అక్రమంగా బిల్లులు చేసుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత అధికారులు కూడా సదరు కాంట్రాక్టర్కు కొమ్ముకాస్తున్నట్లు తెలుస్తుంది. ఆగిరిపల్లి, నూజివీడు, చాట్రాయి, ముసునూరు మండలాల పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలకు కోడిగుడ్లు సరఫరా చేయవలసి ఉంది. అయితే ఈ కోడిగుడ్లపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్ర తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంది. ఇటీవల నూజివీడు మండలం తుక్కులూరు గ్రామం వద్ద మంత్రి పార్థసారథి పట్టుకున్న అంగన్వాడి కోడిగుడ్ల వ్యాన్ లో ఉన్న కోడిగుడ్లు పై ప్రభుత్వ ముద్ర లేదు. ఈ విధంగా ఎన్ని నెలల నుంచి అక్రమ వ్యాపారం కొనసాగుతుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ ను వెంటనే తొలగించి కాంట్రాక్టు రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు. నాణ్యమైన కోడిగుడ్లు ను విద్యార్థులకు సరఫరా చేయవలసి ఉండగా చిన్న సైజు గుడ్లను సరఫరా చేస్తున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాలలో పాడైపోయిన కోడిగుడ్లు కూడా సరఫరా చేసినట్లుగా కొంతమంది ఆరోపిస్తున్నారు. సాక్షాత్తు మంత్రి ప్రభుత్వము ముద్ర లేని కోడిగుడ్లను పట్టుకుంటేనే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ను కాపాడేందుకు మంత్రికే వారు సర్ది చెబుతున్న సంఘటన తేటతెల్లమైంది. అయితే మంత్రి పార్థసారథి వారు సన్నాయి నొక్కులకు దీటుగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ ముద్ర లేని కోడిగుడ్లను అంగన్వాడీలకు ఎందుకు సరఫరా చేయిస్తున్నారని సంబంధిత స్త్రీ , శిశు సంక్షేమ శాఖ అధికారులను ప్రశ్నించారు. వారు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారి వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా విషయాన్నీ తీసుకెళ్లాలని ఉన్నట్లు ఆయన వారిని నిలదీశారు. దీనిపై కొంతమంది ప్రజలు మాట్లాడుతూ మంత్రి పార్థసారథి స్వయంగా పట్టుకుంటేనే అధికారులు కాంట్రాక్టర్కు కొమ్ముకాస్తున్నారు. సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. అవినీతి కాంట్రాక్టర్ ను రద్దుచేసి విద్యార్థులకు నాణ్యమైన కోడిగుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కే. వెట్రీసెల్వి స్పందించి అవినీతి కాంట్రాక్టర్ ను వెంటనే రద్దు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### వైసీపీ వేలేరుపాడు యువజన మండల అధ్యక్షులుగా
## గేరా చక్రీ నియామకం



**వేలేరుపాడు, జూన్27(ప్రభాత వార్త ):** వేలేరుపాడు వైసీపీ యువజన మండల అధ్యక్షులుగా గేరా చక్రీ నీ నియమించినట్లు మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాస రావు తెలిపారు. పార్టీ యువజన విభాగంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చక్రీ నీ నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చక్రీ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. యువత కార్యక్రమాల ఐక్యత తో మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాల రాజు సీనియర్ నాయకులు కామినేని వెంకటేశ్వర రావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతు బజార్ను తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్ త్రినాధ రాజు



**కైకలూరు జూన్ 27(ప్రభాతవార్త)** కైకలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమత్స త్రినాధరాజు శనివారం స్థానిక రైతు బజార్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రతి దుకాణానికి వెళ్లి వినియోగదారులకు అందుతున్న సదుపాయాలు మరియు కూరగాయల ధరలను స్వయంగా చైర్మన్ త్రినాధరాజు అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్ లోని దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. రైతు బజార్లో ఎలాంటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ అధికారులకు సూచించారు. ఏటువంటి సమస్యలు ఉన్నా షాప్ యజమానులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వినియోగదారులకు కూరగాయలు సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్లను నిర్వహిస్తున్నదన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు మాజేటి కృష్ణారావు, కురెళ్ళ ఇస్సాకు, రైతు బజార్ సిబ్బంది ఉన్నారు. 9:8:52 జూన్.

## ఉచిత హోమియో వైద్య శిబిరం



**అత్తిలి, జూన్ 27 (ప్రభాతవార్త)** పిఠాపురం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నేతృత్వంలో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దర్శిపర్రు వద్ద దత్త పీఠ ఆవరణలో పడమటి పాలెం గ్రామం లో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత హోమియో మందులు, ఉచిత షుగర్ పరీక్ష లు, బి .పి పరీక్ష లు చేసారు.. ఏయస్ఆర్ కళాశాల వైద్యులు మహేష్, ఉచిత షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్, రక్త పరీక్ష లు చేసి ఉచితంగా హోమియో మందులు అందించారు. వైద్య బృందం, పీఠం ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై ర్యాలీ



**గణపవరం, జూన్ 27 (ప్రభాత వార్త)** గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ కే.ఓంకార్ నాథ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పోలీస్ స్టేషన్ వరకు మరియు ఆర్టీసీ బస్టాండ్ వరకు వైద్య సిబ్బంది, స్కూల్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నిండు ప్రాణానికి రెండు చుక్కలు, రేపే పోలియో ఆదివారం, పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని స్లోగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గణపవరం మండలం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దేవదాసు పాల్గొన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జే. విల్సన్ బాబు మాట్లాడుతూ 3207 మంది ఐదు సంవత్సరములోపు పిల్లలు ఉండగా వారందరికీ పోలియో చుక్కలు పిల్లలకి వేస్తారని తెలిపారు. సత్యవతి, పద్మజ, సుహాసిని , యోహను, నల్లయ్య, జయమ్మ, ఎస్తేరు మేరీ, నన్ను పాప ఆశా కార్యకర్తలు టీచర్స్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## బస్టాండ్లో కంట్రోలర్గా విధులు నిర్వహిస్తున్నా: వార్త కు స్పందన



**అత్తిలి, జూన్ 27( ప్రభాత వార్త)** అత్తిలి బస్ స్టేషన్ లో కంట్రోలర్ లేదంటూ వార్త దినపత్రికలో వచ్చిన వార్త కు ఆర్టీసీ వారు స్పందించారు. బస్ స్టేషన్లో తాను కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్నానంటూ జెబాడా వెంకట శివ కృష్ణ అనే వ్యక్తి తెలిపారు. తాను బస్ స్టేషన్ లో కొరియర్ సర్వీస్ తో పాటు జెట్సోర్సింగ్ ఉద్యోగిగా కంట్రోలర్ విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. ఇకపై తాను ఎల్లవేళలా ప్రయాణికులకు అందుబాటులో ఉంటానని అన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**ఇరగవరం, జూన్ 27 (ప్రభాత వార్త )** ఇరగవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము మండల పరిషత్ అధ్యక్షులు కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు అధ్యక్షతన జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ శ్రీనివాస మండలంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలకు సంబంధించి వివరించారు. సభ్యులు అడిగిన సందేహాలకు శాఖలవారీగా సంబంధిత శాఖల అధికారులు, అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు సంబంధించి నివృత్తం చేసారు. ఎంపిటిసి సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మండల స్థాయి అధికారులు,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మండలం నందలి పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ అందరికీ ఉపయోగం- తహసిల్దార్ శ్వేత



**చాట్రాయి, జూన్ 27 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల సవరణ కార్యక్రమం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని తహసిల్దార్ శ్వేత అన్నారు. మండలంలోని వనుబండ గ్రామంలో బి ఎల్ ఓ ల పనితీరును శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని సవరణ జరుగుతోందని చెప్పారు. ఓటర్ల సవరణలో ఎవరి ఓటు తొలగించబడిన, చనిపోయిన వారిని, రెండుసార్లు ఎంట్రీ అయిన వాళ్లనే తొలగించడం జరుగుతుందని ఆమె చెప్పారు. బి ఎల్ వో లో ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించి సమాచారాన్ని అందించాలని ఆమె కోరారు.

## సైబర్ నేరాల గురించి తెలుసుకోండి
### -చాట్రాయి ఎస్సై రామకృష్ణ




**చాట్రాయి, జూన్ 27, ప్రభాతవార్త** ఆన్లైన్ లో యాప్ ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడి ప్రజలను మోసం చేస్తున్నారని దీని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవల్సిన అవసరం ఉందని చాట్రాయి ఎస్సై రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఫేక్ కాల్స్, ఓటిపి పేరుతో సైబర్ నేరాళ్లు ప్రజల నుండి పైకాన్ని స్వాహా చేస్తున్నారని ఆ ఉచ్చులో పడవద్దని అని చెప్పారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో 112 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 1972 కు కాల్ చేయాలని ఆయన చెప్పారు. వర్షాకాలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మ్ లు దగ్గర పని చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా ప్రమాదానికి దారి తీస్తుందని ఆయన చెప్పారు.

## ప్రభుత్వ నీటి వనరులు, చెరువు భూములపై ఆక్రమణలు వెంటనే తొలగించాలి
### - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం జూన్ 27ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వ నీటి వనరులు, చెరువు భూములపై జరిగిన ఆక్రమణలను వేగవంతంగా తొలగించి, భవిష్యత్తులో పునరాక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి శనివారం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జలవనరుల శాఖ అధికారులతో జెల్ వాచ్డాగ్ కమిటీ సమావేశంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 362.21 ఎకరాల విస్తీర్ణంలో 7,458 ఆక్రమణలు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 40 ఎకరాల పరిధిలో 1,257 ఆక్రమణలు తొలగించినట్లు పేర్కొంటూ, మిగిలిన ఆక్రమణలను తొలగించేందుకు ప్రతి నెల 100 ఎకరాల లక్ష్యంతో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయి వాచ్డాగ్ కమిటీలు ప్రభుత్వ నీటి వనరులు, చెరువు భూములపై ఉన్న ఆక్రమణలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. చిన్నపాకలు, తాత్కాలిక నిర్మాణాలతో పాటు వాణిజ్య, ఇతర శాశ్వత నిర్మాణాలపై కూడా నిబంధనల ప్రకారం వెంటనే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో అధికారులు పూర్తి పారదర్శకత, బాధ్యతతో వ్యవహరించాలని, తదుపరి వాచ్డాగ్ కమిటీ సమావేశానికి రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల మిగిలిన ఆక్రమణలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపులో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లాలోని ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, వాచ్డాగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్ట్ పోస్టుల భర్తీ
### - జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి డి.శ్రీలక్ష్మి



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డీసీపీయూ), స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ, చిల్డ్రన్స్ హోమ్, వన్ స్టాప్ సెంటర్లలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పలు పోస్టుల భర్తీకి స్థానిక అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి డి.శ్రీలక్ష్మి తెలిపారు. వీటిలో సోషల్ వర్కర్ (2), ఆయా (1), హౌస్ కీపర్ (1), సెంటర్ అడ్మినిస్ట్రేటర్ (1), పారా లీగల్ పర్సనల్/లాయర్ (1), పారా మెడికల్ పర్సనల్ (1), సైకో సోషల్ కౌన్సిలర్ (1), కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఆఫీస్ అసిస్టెంట్ (1) పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 29, 2026 నుంచి జూలై 8, 2026 వరకు దరఖాస్తు ఫారాలను వెస్ట్గోదావరి .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని, పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాల గెజిటెడ్ అధికారి అటెస్టెడ్ ప్రతులను జతచేసి జూలై 8, 2026 సాయంత్రం 5 గంటలలోపు భీమవరం కలెక్టరేట్ కాంపౌండ్ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ ఉ సాధికారిత అధికారిణి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. పోస్టుల అర్హతలు, వయోపరిమితి, వేతనం, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాలు వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ ఉ సాధికారిత అధికారిణి డి.శ్రీలక్ష్మి కోరారు

### వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారికి
## సేవలు అందేలా చర్యలు
### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కేటగిరీలకు చెందిన లబ్ధిదారుల సౌకర్యార్థం ప్రతి నెల 26వ తేదీ నుంచి నెలాఖరు వరకు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం తాడేరు గ్రామంలో నిర్వహించిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, స్థానిక ఎఫ్పి షాప్ నెం.55ను ఆకస్మికంగా తనిఖీ చేసి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితమైన లబ్ధిదారులకు సంబంధిత రేషన్ డీలర్లు స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి బియ్యం, గోధుమలు, పంచదార తదితర నిత్యావసర సరుకులు అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక సేవలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా తాడేరు గ్రామానికి చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు కె.సీతామహాలక్ష్మికి రేషన్ వస్తువులు బియ్యం, గోధుమలు, పంచదార అందజేసే సమయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం రేషన్ దుకాణంలో సరుకుల పంపిణీ, బయోమెట్రిక్ విధానం, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించి, పారదర్శకంగా పంపిణీ జరిగేలా అధికారులు, డీలర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సరోజ, ఏఎం దుర్గారావు, సీఎస్డీటీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గురించి యువతకు అవగాహన అవసరం



**నరసాపురం జూన్ 27 ప్రభాతవార్త** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అదిత్య జూనియర్ కళాశాల నందు జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమానికి అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ఎస్. రాజు లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని. మాట్లాడుతూ, 'మాదక ద్రవ్యాల వాడకం అనేది మన భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజంలో అశ్లాంతి పాలవడం, తల్లిదండ్రుల పేరు చెడగొట్టడం వంటివి జరుగుతాయి ని అన్నారు. యువత ప్రధానంగా చదువు మీద దృష్టి సారించాలని, మంచి భవిష్యత్తు నిర్మాణానికి కావలసిన స్కిల్స్ నేర్చుకుని జీవితంలో స్థిరపడితే దానివలన వచ్చిన గౌరవం వలన తల్లిదండ్రులకు కూడా సమాజంలో కీర్తిని తెచ్చిన వారని కాబట్టి యువత ప్రధానంగా చెడు స్నేహాలు మానుకోవడం మాదక ద్రవ్యాలకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి, డ్రగ్స్ తీసుకున్నా, ఆ స్థలంలో ఉన్నా, అమ్మిన నేరం, అలాంటి వారికి శిక్షలు కఠినంగా ఉంటాయని, బెయిల్ కూడా త్వరగా రాదని, డ్రగ్స్ ను ప్రేరేపించే వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. నరసాపురం పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ ఆకుల రఘు మాట్లాడుతూ, 'మాదక ద్రవ్యాల వాడకం , అమ్మాయిలను, స్త్రీలను వేధిపించడం చట్ట రీత్యా నేరమని, మత్తు పదార్థాల మత్తులో మీరేమి చేస్తారో తెలియదని, సైకో లా వ్యవహరిస్తారని, మాదక ద్రవ్యాల వాడుతూ దొరికితే చాలా కఠిన చర్యలు తీసుకుంటామని కాబట్టి, యువత అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబరు 14446 కి ఫిర్యాదు చేయవచ్చన్నారు. తదనంతరం "సే నో టు డ్రగ్" సే ఎస్ టు లైఫ్" అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వాసిరెడ్డి సాయి వర ప్రసాద్, హై స్కూల్ ప్రిన్సిపల్ కర్ర రాజేష్, ఆశోక్, బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.డి. ఫణికర్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఆర్. పుల్లాజి , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈడూరులో సుదర్శన హోమం



**అతిలి, జూన్ 27( ప్రభాత వార్త )** అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో వరాల వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాల సందర్భంగా సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన కలిదిండి రంగరాజు పార్వతి దంపతులు సహకారంతో ఈ హోమాన్ని జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల దాస్య సాహిత్య ప్రాజెక్టు వారిచే కోలాట భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ద్రోణోత్సవాన్ని, గరుడ వాహన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరిగాయి.

## జూన్ 28 నుంచి మూడు రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం
### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం భీమవరం ప్రకాష్ చౌక్ నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 28 నుంచి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 1.75 లక్షల మంది 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 1,151 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 1,063 స్థిర కేంద్రాలు, 52 మొబైల్ బూత్లు, 36 ట్రాన్సిట్ బూత్లు ఉండగా, కార్యక్రమ నిర్వహణకు 4,518 మంది వైద్య సిబ్బంది సేవలందించనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వలస కూలీల పిల్లలను గుర్తించి వారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అవగాహన ర్యాలీ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజలకు నేరుగా అవగాహన కల్పిస్తూ, ఆదివారం సమీపంలోని పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువెళ్లి రెండు చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీతాబాయి మాట్లాడుతూ, ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఅండ్హెచ్ఓ డాక్టర్ రవిబాబు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సుధాలక్ష్మి, వైద్య అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ట్రైనీ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉపకారాగారం ఆకస్మికంగా సందర్శించిన న్యాయమూర్తి శ్రీదేవి



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పైర్ పర్సన్ ఎస్ . శ్రీదేవి శనివారం స్థానిక ప్రత్యేక ఉపకారాగారాన్ని ఆకస్మికంగా సందర్శించి జైలు ముద్దాయిలతో మాట్లాడి వారి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వసతుల గురించి ఆరా తీసారు. న్యాయవాది పెట్టుకోలేకపోతే ఉచిత న్యాయసేవా సంస్థ న్యాయవాదిని నియమిస్తామన్నారు. ముద్దాయిలు సత్ప్రవర్తన కలిగివుండాలన్నారు. బెయిలు మంజూరైన ముద్దాయిలు జామీనులు కోర్టులో దాఖలు చేసుకుంటే విడుదలకు ఆదేశాలు జారీ చేస్తారన్నారు. న్యాయమూర్తి వంటగదిని సందర్శించి ముద్దాయిలకు పెడుతున్న భోజనాన్ని రుచి చూసారు. జైలు ఉచిత న్యాయవాది పారా లీగల్ వాలంటీర్ వారానికి రెండుసార్లు జైలులో న్యాయసేవలు అందజేయడానికి వస్తున్నందున వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్ . శ్రీలక్ష్మి, 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్ జ్యోతి, జైలు సూపరింటెండెంట్ డి . వెంకటగిరి, ప్యానెల్ న్యాయవాదులు నాగబాబు, వెంకటరమణ, ఉమారాణి, శ్రీలక్ష్మి, ఉష, సునీత, అమ్ములు, పారా లీగల్ వాలంటీర్లు నాగేంద్ర కుమార్, సత్యనారాయణ రాజు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన శిక్షలు



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** "సామాజిక బాధ్యత, దేశంపై ప్రేమాభిమానాలు లేకపోతే ఎంత చదువుకున్నా, విజ్ఞానమున్న నిరుపయోగమేనని, మన చదువూ, తెలివితేటలూ, జ్ఞానం దేశాభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు వినియోగించినప్పుడే మానవ జన్మ సార్థకమవుతుందని, మాదకద్రవ్యాలు వాడడమే కాదు, కలిగివున్నా, కొనుగోలు చేస్తున్నా, విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా మాదక ద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని, పాదరసం మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై ఆటో డ్రైవర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలతో అవగాహనా కార్యక్రమం జరుపుతున్న ముఖ్య కారణం పై వారందరూ ప్రతిరోజూ సమాజంలో తిరుగుతూ ఉంటారు కాబట్టి, మత్తుపదార్థాల వినియోగంపై ఎక్కడ ఏ నేరం జరిగినా వెంటనే సామాజిక బాధ్యత తో పాటు సంబంధిత పోలీసువారి దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటారని, మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడం ద్వారా భావి భారత పౌరుల భవిష్యత్తును కాపాడిన వారమవుతామని" భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి. బి . లక్ష్మీనారాయణ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం సంస్థ ఆధ్వర్యంలో న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అధ్యక్షతన స్థానిక ఎస్.ఆర్ కె . ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో న్యాయ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షులు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం . సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎస్ . రమ్య, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీమతి పి . హనీషు, 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్ . జ్యోతి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రఘువీర్ విష్ణు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్) మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టపరమైన శిక్షలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈగల్ 1972 టోల్ ఫ్రీ నెంబర్ మరియు సెల్ "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో బ్యానర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అమరుడుస్వామి, 2వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, న్యాయవాదులు విజయ్ కుమార్, సుబ్బారావు, మోకా రాముడు, ప్యానెల్ న్యాయవాదులు అంబేద్కర్, వెంకటరమణ, నాగబాబు, ఉమారాణి, శ్రీలక్ష్మి, సునీత, అమ్ములు, మహిమా జ్యోతి, పారా లీగల్ వాలంటీర్లు సత్యనారాయణరాజు, నాగేంద్ర కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ ఆలయ పునర్నిర్మాణంపై గ్రామస్తుల అభిప్రాయమే నా అభిప్రాయం గడ్డమణుగు



**జీలుగుమిల్లి, జూన్-27, (ప్రభాతవార్త)**మండల కేంద్రం జీలుగుమిల్లి గ్రామంలోని శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తుల అభిప్రాయమే తన అభిప్రాయమని మాజీ జడ్పీటీసీ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్ స్పష్టం చేశారు. శనివారం జీలుగుమిల్లిలోని జీఎస్ఎం గార్డెన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1957లో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన సాధువు కొత్తపెల్లి దుర్గారావు, శ్రీ జగదాంబ అమ్మవారి విగ్రహాన్ని వేలేరుపాడు మండలం శివకాశిపురం గ్రామంలో ప్రతిష్ఠించేందుకు తీసుకెళ్తుండగా, అనివార్య కారణాలతో జీలుగుమిల్లిలో ఆగిపోయిందని తెలిపారు. అనంతరం ఎంత ప్రయత్నించినా విగ్రహం అక్కడి నుంచి కదలకపోవడంతో దానిని దైవ సంకల్పంగా భావించిన గ్రామ పెద్దలు, ముఖ్యంగా గడ్డమణుగు సత్యనారాయణమూర్తి స్థలం, విరాళం అందించి పాల్గుణ మాస శుద్ధ సప్తమి రోజున ఆలయాన్ని ప్రతిష్ఠించారని గుర్తు చేశారు.ఆ తర్వాత సుమారు 25 సంవత్సరాల పాటు గడ్డమణుగు సత్యనారాయణమూర్తి తన సొంత ఖర్చులతో ప్రతి ఏడాది ఐదు రోజులపాటు జగదాంబ అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారని చెప్పారు.అయితే జాతీయ రహదారి 365బీ విస్తరణలో భాగంగా జీలుగుమిల్లి కూడలిలో రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఆలయాన్ని తొలగించాలని అధికారులు నిర్ణయించారని తెలిపారు. ఈ అంశంపై ఎండోమెంట్స్ అధికారులు, పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజుతో చర్చించినట్లు చెప్పారు. ఆలయ పునర్నిర్మాణం కోసం తాను 11 సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చానని, ఆ విషయాన్ని ఎమ్మెల్యే కూడా ప్రకటించారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఆలయాన్ని ఎక్కడ నిర్మించాలనే విషయంలో గ్రామంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, శుక్రవారం గ్రామస్తులు ఆలయాన్ని ప్రస్తుత ప్రదేశంలోనే కొనసాగించాలని ఆందోళన చేపట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయాలు, కులాలకు అతీతంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సామరస్యపూర్వకంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.గ్రామస్తులు ఏకాభిప్రాయంతో ఎక్కడ ఆలయ నిర్మాణం చేపట్టినా తన పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్న గడ్డమణుగు రవికుమార్, ప్రస్తుతం తాను విరాళంగా ప్రకటించిన 11 సెంట్ల స్థలాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు పత్రికాముఖంగా ప్రకటించారు.


## ప్రైవేట్ స్కూల్లో బుక్స్ అమ్మకాలను నిలిపివేయాలి

### -భీమవరం బుక్స్ సెల్లర్స్ అసోసియేషన్ హెచ్చరిక



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** ప్రైవేట్ స్కూల్లోనే టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, స్టేషనరీ అమ్మకాలతో పుస్తక వ్యాపారస్తులందరూ నష్టపోతున్నారని, ఈ దోపిడిని అరికట్టి పుస్తక వ్యాపారస్తులను ఆదుకోవాలని భీమవరం బుక్స్ సెల్లర్స్ అసోసియేషన్ సభ్యులు వబిలిశెట్టి ప్రసాదరావు, వబిలిశెట్టి రాజా డిమాండ్ చేశారు. శనివారం భీమవరంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. స్కూల్స్ తెరిచి రెండువారాలు గడుస్తున్నా కనీస స్థాయిలో పుస్తక విక్రయాలు జరగడం లేదని, జిల్లావ్యాప్తంగా సుమారు 150 బుక్ స్టేషనరీలు, 1500 మంది పని చేస్తున్నారన్నారు. పలు ప్రైవేట్ స్కూల్లోనే టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, స్టేషనరీ అమ్మకాలను ఆయా స్కూల్ యాజమాన్యాలు నిర్వహిస్తుండటంతో పుస్తకాలు అమ్మే షాపులు మూతపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫారాలు విక్రయించకూడదనే విద్యా హక్కు చట్టం, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్పష్టమైన ఆంక్షలు ఉన్నాయని, నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలల్లోనే పుస్తకాలు అమ్ముతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే పద్ధతి కొనసాగితే నిరాహార దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. పాఠశాలలను కేవలం విద్యా కేంద్రాలుగా మాత్రమే ఉంచాలి తప్ప, వ్యాపార కేంద్రాలుగా మార్చకూడదనే నిబంధనలు ఉన్నాయని, అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నారని, తల్లిదండ్రులు తమ వద్దకు వచ్చి వారి గోడును చెబుతున్నారని అన్నారు. ప్రైవేట్ స్కూళ్ల నేరుగా పుస్తకాలను విక్రయించడం వల్ల ఎన్నో ఏళ్ల తరబడి ఈ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న బుక్ సెల్లర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ సభ్యులు వబిలిశెట్టి రాధాకృష్ణ, వబిలిశెట్టి నాగ రామ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన విద్యార్థికి రూ10 వేలు సహకారం



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ మరింత రాణిస్తారని రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ చెరుకుపల్లి సంతోష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పేద విద్యార్థికి శనివారం ఇంటర్ ఫీజు నిమిత్తం రూ 10 వేలు సహకారం అందించే కార్యక్రమాన్ని డిఎన్నార్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులకు సహకారం అందించేందుకు ఎంతోమంది దాతలున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణానికి చెందిన దూలం మౌనిక ఉన్నత చదువులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలను సంతోష్ ను సమీకరించి రూ 10 వేలు సహకారాన్ని వారి తండ్రి చెరుకుపల్లి మురళీకృష్ణ పేరిట అందించామని, డిఎన్నార్ జూనియర్ కళాశాలలో సీఈసీ గ్రూపులో చేయించామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శివాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెంలో పోలీసుల వాహన తనిఖీ



**కొయ్యలగూడెం జూన్ 27 ప్రభాతవార్త** కొయ్యలగూడెం కన్నాపురం రోడ్డులో శనివారం సాయంత్రం కొయ్యలగూడెం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్సై చంద్రశేఖర్ ఆదేశాలతో నిర్వహించిన ఈ తనిఖీలలో హెల్మెట్ లేని వారు, త్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని మరియు సరైన పత్రాలు లేని వాహనదారులను గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రత కోసమే తనిఖీలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిఓ ఎంఎస్ నెం 82 తక్షణమే రద్దు చేయాలి

**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** జిఓ ఎంఎస్ నెం 82 తక్షణమే రద్దు చేయాలని, అక్రమ పదోన్నతులలో ప్రమేయం ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉద్యోగులు, సభ్యులు పొనుగంటి వెంకట సుబ్బారావు, ఇడుపుగల్లు ప్రసాద్, మానుకొండ వెంకట రమణ డిమాండ్ చేశారు. శనివారం భీమవరంలో వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పదోన్నతికి సంబంధించిన జిఓ ఎంఎస్ 82ను తక్షణమే సమీక్షించి రద్దు చేయాలని, ఏ పరిస్థితుల్లో పదోన్నతి కల్పించారో పారదర్శకంగా విచారణ జరపాలని, నిబంధనలను ఉల్లంఘించిన బాధ్యులైన అధికారులపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. స్వచ్ఛమైన సర్వీసు రికార్డులు కలిగి ఎలాంటి క్రమశిక్షణ విచారణలు పెండింగ్ లో లేని అధికారులకు మాత్రమే పరిపాలనా పోస్టులు అప్పగించేలా చూడాలని, పారదర్శకత, జవాబు దారీతనం, సుపరిపాలన సూత్రాలను కాపాడాలని అన్నారు. ఈ విషయాలపై ఆరోగ్య శాఖ మంత్రి, సెక్రటరీని, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ వారిని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## 7 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**భీమవరం, జూన్ 27 ప్రభాతవార్త** పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం భీమవరంలో 11 మందికి సుమారు 7 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలు, ఇతర ఇబ్బందులతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నిధులు మంజూరయ్యాయి. ?ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. వైద్య చికిత్సల భారాన్ని భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా మారింది అని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య అవసరాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం , సంక్షేమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన స్పష్టం చేశారు. తమకు ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకున్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కి బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్



**వేలేరుపాడు,జూన్ 27(ప్రభాత వార్త ):** సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ సమావేశం శనివారం వేలేరుపాడు మండలం రామవరం గ్రామంలో గడ్డాల ముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్.కే. గౌస్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నా పేద ప్రజలకు కనీస అవసరాలు అందడం లేదని విమర్శించారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు భారీ రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు మాత్రం పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు.అడవులను సంరక్షిస్తున్న ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని, పోడు భూముల విషయంలో జరుగుతున్న బెదిరింపులు, అక్రమ వసూళ్లు, దళారుల జోక్యాన్ని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు సిరికొండ రామారావు, బి. సత్యనారాయణ, కట్టం వీరస్వామి, కట్టం ముత్యాలరావు, ఎస్.కే. మున్ని తదితరులు పాల్గొన్నారు.


## పల్స్ పోలియో విజయవంతం చేయాలని అవగాహన ర్యాలీ



**మొగల్తూరు, జూన్ 27 (ప్రభాతవార్త):** ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మొగల్తూరు పెను మత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల పాటి లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ఎదుట ప్రారంభమైన ర్యాలీలో సిబ్బంది ప్రజలకు పల్స్ పోలియో కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి నుంచి చిన్నారులను రక్షించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటరు జాబితా సర్వే ముమ్మరం

### -జూలై 14 వరకు ఇంటింటి సర్వే: బీఎల్ఓల విజ్ఞప్తి



**మొగల్తూరు, జూన్ 27 (ప్రభాత వార్త):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సర్వే చేపట్టారు. గ్రామంలోని 3,142 మంది ఓటర్ల వివరాలను ఇంటింటికీ వెళ్లి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) అద్దంకి వంశీ, కె. శామ్యూల్ సేకరించారు.సర్వే సందర్భంగా ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన పౌరులు కొత్తగా నమోదు చేసుకోవాలని, అలాగే చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర వివరాల సవరణకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలు మాట్లాడుతూ, ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడంలో ఈ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జూలై 14వ తేదీ వరకు మాత్రమే సర్వే కొనసాగనున్నందున గ్రామ ప్రజలందరూ నిర్ణీత గడువులోగా అవసరమైన సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అన్నసమారాధన



**మొగల్తూరు, జూన్ 27 (ప్రభాతవార్త):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామంలోని శ్రీ బాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.ఉదయం తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అన్నసమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి భక్తులకు సేవలు అందించారు.

## నేటి నుండి సాయి సప్తాహాలు ప్రారంభం



**ఆగిరిపల్లి జూన్ 27 ప్రభాతవార్త** స్థానిక సింగన్నగూడెం బస్‌స్టాప్ వద్దగల శ్రీ సర్వకార్యసిద్ధి షిరిడి సాయిబాబా మందిరం 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నుంచి జూలై 5 వరకు సాయినామ సప్తాహం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు దేవులపల్లి మూర్తి తెలిపారు. గత వారం రోజులు గా స్వామివారి గ్రామోత్సవాలు నిర్వహించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జూలై 5న వార్షికోత్సవాన్ని పురస్కరించుకొనిఉదయం విశేష ఫలామృతాభిషేకం, స్నపన, విశేష అలంకరణ, అర్చన, అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పుణ్యకార్యక్రమాలకు భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

## 200 కోట్లు మాయం ఘటనలో అసలు దోషులను అరెస్ట్ చేయాలి



**భీమవరం టౌన్, జూన్ 27 : ప్రభాతవార్త** అయోధ్య రామ మందిరంలో జరిగిన రెండు వందల కోట్లు మాయం చేసిన ఘటనలో అసలు దోషులను అరెస్టు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శనివారం భీమవరంలో సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఈశ్వరయ్య మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.కె.అద్వాని దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుకు స్పందించి ఎందరో భక్తులు రామ మందిరం ట్రస్ట్ కు 1400 కోట్లు సమర్పించారని గుర్తు చేశారు. మాయం అయిన 200 కోట్లపై యోగీ సరి అయిన సమాధానం చెప్పడం లేదని, హిందువుల మనోభావాలను దెబ్బతీస్తు న్నారని ఆయన ధ్వజమెత్తారు. చోరీ ఎలా జరిగింది బిజెపి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్, విహెచ్పీ పాత్ర ఏమిటని ప్రకటించాలని, దీనిపై ప్రశ్నించిన ఎందరో అనుమానస్పద స్థితిలో మృతి చెందారని ఆయన పేర్కొన్నా రు. విశ్వగురువుగా ప్రకటించుకున్న మోడీ మణిపూర్ లో జరుగుతున్న హింసాకాండ పైనా,దళితులు మైనారిటీ లపై జరుగుతు న్న దాడులపైనా, పదేపదే లీకవుతున్న నీట్ ప్రశ్నా పత్రాలపైన స్పందించడంలేదని ఆయన ఎద్దేవా చేశారు. డి.కె.శివకుమార్, చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఐక్యంగా తుంగభ ద్ర డ్యాం గేట్లు బిగించారని, ఇదే సఖ్యత కావేరి, గోదావరి, కృష్ణా జలాలపైనా చూపించాలని ఈశ్వరయ్య హితవు పలికారు. అమరావతికి 54 వేల ఎకరాలు ఎందుకని, తమ భూములు ఇవ్వమని వారి గోడు వెళ్ళబోసుకుంటున్న పెనుమాక రైతుల తరపున మాట్లాడటానికి వెళ్తున్న వైకాపా పై ఉండవల్లిలో దాడులు జరగడం దారుణమని పోలీసులు కూడా గాయపడ్డా రని, ప్రజల వాయిస్ వినిపించకూడదంటే ఎలా అని తాడిపత్రి గొడవలు, కృష్ణలంక, దళిత యువకుడి ఘటన రాష్ట్రం ఎటు వెళ్తుందని ఈశ్వరయ్య ప్రశ్నించారు. సర్ పేరుతో లక్షలాది ఓట్లు తొలగించేస్తున్నారని, రాష్ట్రంలో కూటమి పార్టీయేతర ముస్లిం, క్రిష్టియన్,దళిత బడుగు జీవుల ఓట్లు తొలగించ డానికి పథక రచన జరుగుతుం దనన్నారు.పాస్ పోర్ట్, ఆధార్, ప్రామాణికం కావంటున్నారని, నిరక్షరాస్యులకు పుట్టిన తేదీలు, తాత ముత్తాత పేర్లు ఎలా తెలు స్తుందని రేపు వీళ్లందరూ కాందీశీకులవు తారని, కలెక్టర్లు నిబద్దతతో పని చేయాలని గ్రామసభలు పెట్టి సర్ పై ప్రజల్లో అవగా హన కలిగించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగం సమస్యలపై జూన్ 30 తలపెట్టిన ఛలో అమరావతిని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులపై రెండు లక్షల అప్పు రద్దు చేయాలని, రైతు భరోసాను 50 వేలకు పెంచాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పెన్మెత్స దుర్గాభవాని, సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమరావు, నాయకులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, సికిలే పుష్పకుమారి తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ ప్లాంటేషన్‌లో కొబ్బరి చెట్లు



**కాళ్ళ జూన్ 27 (ప్రభాతవార్త)** హార్టికల్చర్ ప్లాంటేషన్ లో సన్నకారు, చిన్న కారు రైతులను ప్రోత్సహించ జరుగుతుందని ఏపీవో కే శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఏలూరుపాడులో హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమములో భాగంగా ఎంపీటీసీ సభ్యులు చిన్నాపురం రాంబాబు కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖాళీ సైట్స్ చేపల చెరువు గట్లుపై ఎకరానికి 75 మొక్కలకు సుమారుగా వేతన రూపములో రూ .1,20,000లు మెటీరియల్ రూపములో రూ .40,000/- మొత్తం 1,60,000/లు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ . 3 సంవత్సరాల పాటు ప్రభుత్వము ఖర్చు పెడుతుందన్నారు. . ఈ హార్టికల్చర్ ప్లాంటేషన్ లో అన్ని రకాల పండ్ల మొక్కలను (మామిడి, కొబ్బరి, నిమ్మ, సపోటా, నారింజ, సీతాఫలం మొదలగు ) సరఫరా చేయడం తో పాటు 3 సంవత్సరాలు పాటు ప్లాంట్ కాస్ట్, ట్రాన్స్పర్ట్ , వాటరింగ్ , కంపోస్ట్ ఎరువులు, వాచ్ , వార్డ్ వాటికి అయ్యే ఖర్చు ను ఈ పథకం ద్వారా ప్రభుత్వం వారు రైతులకు ఇస్తామన్నారు. ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు మాట్లాడుతూ.మండలములో ఉన్న సన్నకారు, చిన్న కారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఇజ్రాయిల్, మెట్లు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## కాళ్ళకూరు వెంకటేశ్వర స్వామి మాడవీధులు విస్తరణకు1,01,116/-లు విరాళం



**కాళ్ళ జూన్ 26(ప్రభాతవార్త)** ,స్వయంభూః శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఆలయ ధర్మకర్తల మండల అధ్యక్షులు అడ్డాల శివరామరాజు అన్నారు. మండలంలోని కాళ్ళకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చుట్టూ మాడవీధులు విస్తరణలో భాగంగా స్థలం కొనుగోలు నిమిత్తం పెద అమిరంకు చెందిన కీ.శే. డొక్కు సత్యనారాయణ-అనసూయ గార్ల జ్ఞాపకార్థము కుమారుడు డొక్కు సోమేశ్వర రావు (మాజీ సర్పంచ్)-వెంకట లక్ష్మి రూ. 1,00,116/- కాళ్ళకూరుకు చెందిన పెన్మత్స కృష్ణం రాజు-వెంకట సుబ్బమ్మ , కుమారులు పెన్మత్స లచ్చిరాజు (శృంగవృక్షం రాజా)-వరలక్ష్మి, కీ.శే. పెన్మత్స శ్రీనివాస రాజు - ఉమ కుమారుడు రేవంత్ సాయి శివ వర్మ రూ. 1,01,116/- దేవస్థానం కార్యనిర్వహణాధికారి మట్టకా అరుణ కుమార్ పాలకమండలి అధ్యక్షులు అడ్డాల శివరామరాజు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను అభినందించి వారికి స్వామి వారి శేష వస్త్రం ప్రసాదములు, వేద ఆశీర్వచనం అందజేశారు.

## "సర్" విజయవంతం కోసం ప్రజలు సహకరించాలి,



**జీలుగుమిల్లి, జూన్-27, (ప్రభాతవార్త)** ప్రజలు "సర్" విజయవంతం కోసం సహకరించాలని మండల తహసీల్దార్ జి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం "సర్" ప్రక్రియను ఆయన కార్యాలయంలో పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు మండల ప్రజలు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు)కు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ఇంటింటికి వెళ్లి బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్న ఫారాలను ప్రజలు జాగ్రత్తగా పరిశీలించి, పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ ఐడీ కార్డు, పదో తరగతి మార్కుల మెమో, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వంటి అవసరమైన పత్రాలను సర్వే కోసం వచ్చే బీఎల్‌వోలకు సకాలంలో అందించాలని సూచించారు. బీఎల్‌వోలు కూడా ఎటువంటి పొరపాట్లు లేకుండా ఫారాలను పూర్తి చేసి, "సర్" కార్యక్రమాన్ని వేగవంతంగా మరియు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు.

## కక్ష సాధింపు రాజకీయాలు ప్రజాస్వామ్యానికి తగవు

### - వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి



**నరసాపురం జూన్ 27 ప్రభాత వార్త** మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్ కుమార్ పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని కారుమూరి నాగేశ్వరరావు నివాసానికి పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల్లో ఆదరణ పొందుతున్న యువ నాయకుడిని లక్ష్యంగా చేసుకుని అరెస్టు చేసి కారుమూరి కుటుంబాన్ని రాజకీయంగా అణచివేయాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ, కక్ష సాధింపు రాజకీయాలు ప్రజలకు మంచివి కావని జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు, శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ గూడూరి ఉమాబాల, శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, భీమవరం నియోజకవర్గ సమన్వయకర్త చినిమిల్లి వెంకట్రాయుడు, పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపాలరావు, పశ్చిమ గోదావరి జిల్లా డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, వైసీపీ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు బుడితి సుమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## పొగాకు రైతులకు కేజీకి రూ. 550 గిట్టుబాటు ధర ఇవ్వాలి

### - అఖిల భారత రైతు కూలీ సంఘం



**జంగారెడ్డిగూడెం జూన్ 27 ప్రభాత వార్త** పొగాకు రైతులకు కేజీకి 550 రూపాయలకు తగ్గకుండా ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతాంగానికి గతంలో వచ్చిన ధరలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది చాలా మంది రైతులు భూములను కౌలుకు తీసుకుని సాగు చేశారని తెలిపారు. పంట చేతికి వచ్చి పొగాకు బోర్డుకు తీసుకెళ్తే నాణ్యమైన పొగాకుకు కేజీకి కేవలం 210 నుండి 220 రూపాయలు మాత్రమే ధర నిర్ణయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కేజీ పొగాకు పండించడానికి రైతుకు సుమారు 350 నుండి 360 రూపాయల వరకు ఖర్చు అవుతోందని, సాగుకు పెట్టిన ఖర్చుకు, బోర్డు నిర్ణయిస్తున్న ధరకు ఏమాత్రం పొంతన లేదని విమర్శించారు. బోర్డులోని బ్రోకర్లు ఏకపక్షంగా రేట్లను నిర్ణయించడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. టొబాకో బోర్డులో జరుగుతున్న ఈ అవకతవకలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే అరికట్టి ప్రభుత్వాలే స్వయంగా బాధ్యత తీసుకుని రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో పొగాకు రైతులు పాల్గొన్నారు.

## సాహిత్య చరిత్రలో అగ్రగణ్యులు బంకించంద్ర ఛటర్జీ



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో అగ్రగణ్యులు బంకించంద్ర ఛటర్జీ అని, నాటక కర్త, సంఘ సంస్కర్త, ప్రథమాంధ్ర ప్రచురణ కర్త, జాతీయవాది, ఛాయా గ్రహణ వాద్యాదురంధరుడు కాళ్ళకూరి నారాయణరావు అని పలువురు వక్తలు అన్నారు. భీమవరం వెంకట్రామ థియేటర్ ప్రాంగణంలో శనివారం వందేమాతరం గేయ రచయిత దేశభక్తులు బంకించంద్ర ఛటర్జీ జయంతి, సాహితీవేత్త కవి కాళ్లకూరి నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాహితీవేత్త కలిగొట్ల గోపాలశర్మ, శ్రీమావుళ్ళమ్మ దేవస్థానం ట్రస్ట్ సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం నినాదం ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని, వందేమాతరం గీతం ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్యక్షులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, గంటా సుందర్ కుమార్ మాట్లాడుతూ ప్రజల హృదయాలను సంఘ సంస్కరణ దృక్పథంతో నాటకాలను రచించిన సాహితీవేత్త కాళ్లకూరి అని, చింతామణి, వరవిక్రయం - అనంతర కాలంలో చలన చిత్రాలుగా ప్రేక్షకుల్ని అలరించాయని, చింతామణి నాటకం నేటికీ రంగస్థలంపై ఆదరణ పొందుతూనే ఉందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భక్తిని ప్రేరేపించే వందేమాతరం గీతం రచించిన చటర్జీ చరిత్ర యుగాంతం వరకు నిలిచి ఉంటుందని, దేశభక్తి జాతీయ సమైక్యత మేళవించి ఒక జాతీయ స్ఫూర్తినిచ్చాయని, వందేమాతరం గీతం భారతదేశ ఔన్నత్యానికే ప్రతీక అని అన్నారు. అనంతరం దేశభక్తి ప్రతిజ్ఞ నిర్వహించి ముక్త కంఠంతో వందేమాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీతాన్ని ఆలపించారు.